

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



మంగళవారం | 13-1-2026 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 308 | శ్రీ విశ్వావసు నామసంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, పుష్యమాసం, బహుళపక్షం, తిథి: దశమి మ.3.18 తదుపరి ఏకాదశి, నక్షత్రం: విశాఖ రా.12.07 తదుపరి అనూరాధ, వర్జ్యం: తె.4.36-6.24, దుర్ముహూర్తం: ఉ.9.04-9.49, రా.10.10-11.00, అమృతఘడియలు: మ.2.12-4.00, రాహుకాలం: మ.3.00-4.30, సూర్యోదయం: 6.52, సూర్యాస్తమయం: 5.55 | గుంటూరు సిటీ

Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

బిజినెస్

టీసీఎస్ లాభం రూ.10,657 కోట్లు



వార్షిక ప్రాతిపదికన 14% క్షీణత

- కొత్త కార్మిక చట్టాల అమలు ప్రభావమే కారణం
- అయినా...ఒక్కో షేరుపై రూ.57 డివిడెండ్

ముంబై/న్యూఢిల్లీ: ఐటీ సర్వీసుల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రూ.10,657 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.12,380 కోట్లతో పోల్చితే లాభం 13.91% క్షీణించింది. సెప్టెంబరు త్రైమాసికంలో ఆర్జించిన రూ.12,075 కోట్ల కన్నా కూడా ఇది తక్కువే. కొత్త కార్మిక చట్టాల అమలు ప్రభావంతోనే లాభం క్షీణించినట్టు కంపెనీ వెల్లడించింది. కార్మిక చట్టాల అమలు కారణంగా తమపై రూ.2,128 కోట్ల భారం పడినట్టు తెలిపింది. ఒకే ఒక్కసారి ఏర్పడిన ఆ ప్రభావం లేకపోయి ఉంటే కంపెనీ లాభం 8.5% పెరిగి రూ.13,438 కోట్లుగా నమోదై ఉండేదని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంతర్జాతీయ కార్యకలాపాల నుంచి ఆదాయం వృద్ధిపై తాము దృష్టి కేంద్రీకరించినట్టు టీసీఎస్ సీఈఓ, ఎండీ కే కృతివాసన్ తెలిపారు. కృత్రిమ మేధ, అనుబంధ డేటా ఆదాయాలు స్థూల ఆదాయ వృద్ధికి దోహదపడ్డాయని ఆయన వెల్లడించారు. క్లయింట్లతో తాము జరుపుతున్న సంప్రదింపులను బట్టి 2026 "మంచి సంవత్సరం" కానుందనే నమ్మకం ఏర్పడిందని ఆయన చెప్పారు. కంపెనీ వరుసగా రెండో త్రైమాసికంలో కూడా పత్రికా సమావేశం లేకుండానే ఫలితాల ప్రకటనతో సరిపుచ్చింది.

ఇతర ముఖ్యాంశాలు...

- క్యూ3లో కంపెనీ ఆదాయం 4.86% వృద్ధితో రూ.67,087 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆదాయం రూ.63,973 కోట్లుగా ఉంది.
- సెప్టెంబరు త్రైమాసికంతో పోల్చితే నిర్వహణాపరమైన లాభాల మార్జిన్ 25.2% వద్ద స్థిరంగా ఉంది. అయితే గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన 24.5 శాతం కన్నా అధికంగా ఉంది.
- కృత్రిమ మేధ (ఏఐ) విభాగం ద్వారా సమకూరిన ఆదాయం 17 శాతం పెరిగి 180 కోట్ల డాలర్లకు చేరింది.
- మొత్తం కాంట్రాక్టు విలువలో భాగంగా కంపెనీ సాధించిన కొత్త డీల్స్ విలువ 930 కోట్ల డాలర్లుగా ఉంది.
- మొత్తం భౌగోళిక వ్యాపారంలో భారతదేశం వాటా వార్షికంగా 34శాతం క్షీణించింది. దేశీయంగా చూస్తే మాత్రం వాటా 9.8 శాతం నుంచి 6.1 శాతానికి తగ్గింది.
- భౌగోళిక, రాజకీయ పరిణామాల కారణంగా ఉత్తర అమెరికా ఆదాయాల్లో వృద్ధి 1.3 శాతానికే పరిమితం కాగా బ్రిటన్ నుంచి మాత్రం ఆదాయం 3.2 శాతం క్షీణించింది.
- కొత్త కార్మిక చట్టాల అమలు కోసం ప్రస్తుత త్రైమాసికంలో రూ.2,100 కోట్లు ప్రత్యేకంగా ఉంచారు. అందులో రూ.1,800 కోట్లు గ్రాట్యుటీకి, రూ.300 కోట్లు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కు కేటాయించారు.

భారీ డివిడెండ్

కార్మిక చట్టాల ఏకకాల ప్రభావంతో లాభం భారీగా క్షీణించినా కంపెనీ ఒక్కో షేరుపై రూ.46 ప్రత్యేక డివిడెండ్ సహా మొత్తం రూ.57 డివిడెండ్‌కు కంపెనీ బోర్డు సిఫారసు చేసింది. సోమవారం టీసీఎస్ షేరు బీఎస్ఈలో 0.86% లాభంతో రూ.3,235.70 వద్ద ముగిసింది.

క్యూ3లో 11,151 మంది ఔట్

దేశంలో అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న కంపెనీల్లో ఒకటైన టీసీఎస్ ఉద్యోగుల సంఖ్య మూడో త్రైమాసికంలో నికరంగా 11,151 తగ్గింది. సెప్టెంబరు చివరి నాటికి టీసీఎస్ మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,93,314 ఉండగా డిసెంబరు 31 నాటికి అది 5,82,163కి తగ్గింది. కంపెనీలో జరుగుతున్న పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా 12,000 మందికి ఉద్వాసన చెప్పనున్నట్టు టీసీఎస్ ఈ ఆర్థిక సంవత్సర ప్రారంభంలో ప్రకటించింది. ఉద్యోగుల సంఖ్యపై కంపెనీ విడుదల చేసిన త్రైమాసిక ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించింది. కంపెనీ 2004లో లిస్టింగ్ అయిన తర్వాత తొలిసారిగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల సంఖ్యలో తగ్గుదలను ప్రకటించింది. అంతకుముందు అన్ని సంవత్సరాల్లోనూ ఏటేటా కంపెనీ ఉద్యోగుల సంఖ్య పెరుగుతూనే వచ్చింది. ఉద్యోగుల సంఖ్య తగ్గడమే కాదు... డిసెంబరు త్రైమాసికంలో స్వచ్ఛందంగా ఉద్యోగాలు వదులుకుని వలసపోయిన వారి సంఖ్య కూడా అత్యధికంగా 13.5% ఉంది. అయితే కంపెనీ పునర్నిర్మాణ వ్యయాలు క్యూ3లో 77% తగ్గి రూ.253 కోట్లకు పరిమితం అయ్యాయి. సెప్టెంబరు త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్య తగ్గింపు 19,755గా ఉండగా వారిలో ఆరు వేల మందిని మాత్రమే తాము పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా వెలుపలికి పంపినట్టు కంపెనీ మానవ వనరుల ప్రధానాధికారి సుదీప్ కున్నుమల్ చెప్పారు. ఆగస్టులో 1,800 మంది వైదొలగారన్నారు.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,42,150 ▲	1,30,300 ▲	2,85,000 ▲
విజయవాడ	1,44,800 ▲	1,35,000 ▲	2,64,000 ▲
విశాఖపట్నం	1,40,460 ▼	1,28,750 ▲	2,75,000 ▲
రాజమండ్రి	1,42,150 ▲	1,30,300 ▲	2,58,000 ▲
ప్రొద్దుటూరు	1,42,900 ▲	1,31,470 ▲	2,62,000 ▲
ముంబై	1,40,449 ▲	1,28,651 ▲	2,56,776 ▲

తగ్గిన హెచ్‌సీఎల్ టెక్ లాభం

న్యూఢిల్లీ: హెచ్‌సీఎల్ టెక్‌పై కూడా కొత్త కార్మిక చట్టాల ప్రభావం పడింది. ఫలితంగా అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ లాభం 11.2% క్షీణించి రూ.4,076 కోట్లకు పడిపోయింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన లాభం రూ.4,591 కోట్లు. కొత్త చట్టాల కారణంగా పడిన బాధ్యతల కోసం కంపెనీ రూ.719 కోట్లు ఏకకాల కేటాయింపు చేసింది. కంపెనీ ఆదాయం మాత్రం 13.3% వృద్ధితో రూ.29,890 కోట్ల నుంచి రూ.33,872 కోట్లకు పెరిగింది. సెప్టెంబరు త్రైమాసికంతో పోల్చినా కంపెనీ ఆదాయం 6% పెరిగినప్పటికీ లాభం మాత్రం 3.7% తగ్గింది. త్రైమాసికాదాయాలు బలంగా ఉండడంతో వార్షికాదాయం 1,500 కోట్ల డాలర్ల స్థాయిని దాటిందని కంపెనీ సీఈఓ, ఎండీ విజయ్ కుమార్ చెప్పారు. కొత్త బుకింగ్స్ కూడా అసాధారణంగా 300 కోట్ల డాలర్లున్నట్టు కంపెనీ తెలిపింది. డిసెంబరు చివరి నాటికి కంపెనీ మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,26,379గా ఉంది.

రూ.12 డివిడెండ్: 2025-26 ఆర్థిక సంవత్సరానికి హెచ్‌సీఎల్ టెక్ వాటాదారులందరికీ రూ.2 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.12 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. డివిడెండ్‌కు అర్హత సాధించేందుకు రికార్డు తేదీని జనవరి 16గా కంపెనీ నిర్ణయించింది. అర్హులైన వాటాదారులందరికీ ఈ నెల 27వ తేదీన డివిడెండ్‌ను చెల్లించనుంది.

పడి 'లేచిన' మార్కెట్లు

- ఆరంభంలో సెన్సెక్స్ 715 పాయింట్లు డౌన్
- చివరకు 302 పాయింట్ల లాభంతో ముగింపు

ముంబై: ఐదు రోజుల వరుస నష్టాల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం కొద్దిగా కోలుకున్నాయి. ఆరంభంలో ఒక దశలో సెన్సెక్స్ 715.17 పాయింట్లు, నిఫ్టీ 209.9 పాయింట్ల వరకు నష్టపోయాయి. అయితే భారత-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలపై భారత్‌లో అమెరికా కొత్త రాయబారి సెర్గియో గోర్ చేసిన వ్యాఖ్యలతో సూచీలు రేసు గుర్రాల్లా పరిగెత్తాయి. దీంతో సెన్సెక్స్ 301.93 పాయింట్ల లాభంతో 83,878.17 వద్ద క్లోజవగా నిఫ్టీ 106.95 పాయింట్లు లాభపడి 25,790.25 వద్ద ముగిసింది. ఇంట్రాడే 82,861.07 పాయింట్ల కనిష్ఠ స్థాయితో పోలిస్తే సెన్సెక్స్ సోమవారం 1,000 పాయింట్లకు పైగా కోలుకుంది.

15న మార్కెట్లకు సెలవు

మహారాష్ట్ర పురపాలిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 15వ తేదీన (గురువారం) బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు సెలవు ప్రకటించారు. ఫారెక్స్ కమోడిటీ మార్కెట్లు కూడా పని చేయవు.

డీప్‌ఫేక్ వీడియోపై జర జాగ్రత్త: బీఎస్ఈ

బీఎస్ఈ సీఈఓ, ఎండీ సుందర రామమూర్తి కొన్ని కంపెనీల షేర్లను సిఫారసు చేస్తున్నట్టు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న వీడియో డీప్‌ఫేక్ వీడియో అని బీఎస్ఈ తేల్చింది. ఇలాంటి మోసపూరిత, అనధికారిక వీడియోల విషయంలో జాగ్రత్తగా ఉండాలని మదుపరులను హెచ్చరించింది. తమ అధికారులు ఎవరికీ స్టాక్ మార్కెట్ టిప్స్ అందించే అధికారం లేదని స్పష్టం చేసింది. ఒక వాట్సాప్ చానల్‌లో చేరడం ద్వారా ఈ పెట్టుబడుల టిప్స్ అందుకుని బ్రహ్మాండమైన లాభాలు పొందవచ్చని తమ సీఈఓ చెబుతున్నట్టు వచ్చిన ఈ వీడియో ముమ్మాటికీ డీప్‌ఫేక్ అని తేల్చిపారేసింది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



13వ తేదీ			
హైదరాబాద్	540	విజయవాడ	575
వరంగల్	542	గోదావరి	550
చిత్తూరు	583	విశాఖపట్నం	550
		డజను గుడ్లు రూ. 84	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	156	విజయవాడ	152
వరంగల్	156	గుంటూరు	159
కరీంనగర్	156	ఒంగోలు	159
మహబూబ్‌నగర్	156	చిత్తూరు	160
కర్నూలు	156	నెల్లూరు	165
విశాఖపట్నం	143	అనంతపురం	165
గోదావరి	152		

మళ్లీ ధరల సెగ షురూ



డిసెంబరు ద్రవ్యోల్బణం 1.33 శాతం

న్యూఢిల్లీ: దేశంలో మళ్లీ ధరల సెగ ప్రారంభమైంది. గత నెల (డిసెంబరు 2025) రిటైల్ ద్రవ్యోల్బణం మూడు నెలల గరిష్ఠ స్థాయి 1.33 శాతానికి చేరింది. గత ఏడాది నవంబరులో నమోదైన 0.71 శాతంతో పోలిస్తే ఇది 0.62 శాతం ఎక్కువ. అయితే 2024 డిసెంబరులో నమోదైన 5.22 శాతంతో పోలిస్తే మాత్రం 3.89 శాతం తక్కువ. పర్సనల్ కేర్, కూరగాయలు, మాంసం, చేపలు, గుడ్లు, మసాలా దినుసులు, పప్పుల ధరలు పెరగడంతో డిసెంబరు రిటైల్ ద్రవ్యోల్బణం మూడు నెలల గరిష్ఠ స్థాయికి చేరిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) ప్రకటించింది. డిసెంబరు నెల రిటైల్ ద్రవ్యోల్బణం మూడు నెలల గరిష్ఠ స్థాయి 1.33 శాతానికి చేరినా, ఇది ప్రభుత్వం ఆర్‌బీఐకి నిర్దేశించిన రెండు శాతం కనిష్ఠ స్థాయి కంటే దిగువనే ఉంది. రిటైల్ ద్రవ్యోల్బణం 2 శాతం దిగువన నమోదవడం వరుసగా ఇది నాలుగో నెల.

ఐదు రాష్ట్రాల్లో ధరల సెగ ఎక్కువే: దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే డిసెంబరులో ఐదు రాష్ట్రాల్లో ధరల సెగ ఎక్కువగా ఉందని ఎన్ఎస్ఓ తెలిపింది. గత నెల రిటైల్ ద్రవ్యోల్బణం కేరళలో అత్యధికంగా 9.49 శాతం శాతం ఉండగా కర్ణాటకలో 2.99 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 2.71 శాతం, తమిళనాడులో 2.67 శాతం, జమ్మూకశ్మీర్‌లో 2.26 శాతం చొప్పున నమోదైంది. అసోం, బిహార్, హరియాణా, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం ఎలాంటి ధరల సెగ లేదు. ఈ రాష్ట్రాల్లో గత నెల ప్రతి ద్రవ్యోల్బణం (మైనస్) నమోదైంది.

తిరుపతి జిల్లాలో నావా ఫుడ్ పార్క్‌కు గ్రీన్‌సిగ్నల్

అమరావతి (ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా భాస్కరపేట మండలం ఎర్రావారపాలెంలో నావా ఫుడ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తుది ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ (2015-20) కింద అప్పటి టీడీపీ ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం తెలపడంతో వెంటనే ఆ కంపెనీ భారీ ఖర్చుతో ఫుడ్ పార్క్ ఏర్పాటు కోసం భూమి అభివృద్ధితో పాటు అవసరమైన కోర్, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టింది. ఆ తర్వాత పరిపాలనాపరమైన కారణాలతో ప్రభుత్వం తుది ఆమోదం తెలపలేదు. దాంతో అప్పటి నుంచి ఆ ఫుడ్ పార్క్ పెండింగ్‌లోనే ఉండిపోయింది. తాజాగా ఫుడ్‌పార్క్‌కు అనుమతులివ్వాలని కంపెనీ ప్రభుత్వాన్ని కోరింది. దీంతో ప్రభుత్వం ప్రత్యేక కేసుగా పరిగణించి ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ కింద పార్క్ ఏర్పాటుకు రూ.20 కోట్లు మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సంగం కంపెనీకి ప్రోత్సాహకాలు: తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలోని పాల్చూరు గ్రామంలోని సెజ్‌లో రూ.200 కోట్ల పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్‌ను స్థాపించి అందులో 245 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చిన సంగం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీకి ప్రభుత్వం టైలర్ మేడ్ ప్రోత్సాహకాలను మంజూరు చేసింది. ఏపీఐఐసీ ద్వారా తిరుపతిలో కేటాయించిన 25.74 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఈ ప్రాజెక్టు పెట్టుబడిలో 25 శాతం అంటే రూ. 23.08 కోట్ల వరకు రాయితీ లభిస్తుంది.

రూ.11,000 కోట్లతో విస్తరణ

ఏపీలో సెల్ తయారీ ప్లాంట్

ప్రీమియర్ ఎనర్జీస్

న్యూఢిల్లీ: హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ప్రీమియర్ ఎనర్జీస్ పెద్దఎత్తున విస్తరణ చేపడుతోంది. ఇందుకోసం రూ.11,000 కోట్లు ఖర్చు చేయనున్నట్టు కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సీబీఓ) వినయ్ రుస్తగీ వెల్లడించారు. ఇందులో ఇప్పటికే రూ.1,300 కోట్లను కంపెనీ గత ఏడాది ఐపీఓ ద్వారా సమీకరించింది. మరో రూ.2,200 కోట్లు ఇరెడా నుంచి రుణాల రూపంలో, మిగతా మొత్తాన్ని అంతర్గత వనరుల ద్వారా సమకూర్చుకోనుంది. దీంతో తమ సెల్స్, మాడ్యూల్స్ ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపవుతాయన్నారు. ప్రీమియర్ ఎనర్జీ హైదరాబాద్ సమీపంలో ఏటా 3.2 గిగావాట్ల సామర్థ్యం ఉన్న సెల్స్, 5.1 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న మాడ్యూల్స్ తయారు చేస్తోంది. ఈ విస్తరణతో తమ వార్షిక సెల్స్ ఉత్పత్తి సామర్థ్యం 3.2 గిగావాట్ల నుంచి 10.6 గిగావాట్లకు, మాడ్యూల్స్ ఉత్పత్తి సామర్థ్యం 5.1 గిగావాట్ల నుంచి 11.1 గిగావాట్లకు చేరుతుందని పెరుగుతుందన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 7.4 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో సెల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయబోతున్నట్టు రుస్తగీ చెప్పారు. ప్రీమియర్ ఎనర్జీకి ఇప్పటికే వివిధ దేశీయ కంపెనీల నుంచి రూ.13,000 కోట్ల విలువైన ఆర్డర్లు ఉన్నాయి.

స్పోర్ట్స్

'బంగ్లా' డిమాండ్‌కు ఐసీసీ నో!



- భారత్‌లో బంగ్లాదేశ్ జట్టుకు ముప్పు లేదు
- తేల్చిన భద్రతా నిపుణులు

న్యూఢిల్లీ/ఢాకా: బంగ్లాదేశ్ జట్టు ఆడే మ్యాచ్‌లను భారత్ నుంచి తరలించాలనే బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ) డిమాండ్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అంగీకరించే అవకాశాలు లేవు. ఇదే విషయాన్ని ఐసీసీ సూచనప్రాయంగా వెల్లడించింది. 'అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన భద్రతా నిపుణులతో ఐసీసీ రిస్క్ అంచనా విభాగం సర్వే చేయించింది. భారత్‌లో బంగ్లా మ్యాచ్‌లకు ముప్పు వాటిల్లే పరిస్థితి లేదని ఆ నిపుణులు తేల్చారు' అని ఐసీసీ సోమవారం ప్రకటించింది. 'మొత్తంగా టీ20 వరల్డ్ కప్‌నకు భారత్‌లో రిస్క్ తక్కువగా, పరిమితంగా ఉందని నిపుణులు తేల్చారు. ప్రపంచ స్థాయి టోర్నీల భద్రత ప్రొఫైల్ ఇలాగే ఉంటుంది' అని ఐసీసీ వర్గాలు తెలిపాయి. భారత్‌లోని ఏ వేదిక వద్దా బంగ్లాదేశ్ అధికారులకు సైతం ఎలాంటి ముప్పు లేదని నిపుణులు నిర్ధారించినట్టు సమాచారం.

ఆ వార్తలు శుద్ధ అబద్ధం: ఐసీసీ

బంగ్లాదేశ్ జట్టు భద్రతకు భారత్‌లో ముప్పు ఉందని తాము అంగీకరించినట్టు వచ్చిన వార్తలను ఐసీసీ కొట్టిపారేసింది. ఈ మేరకు బీసీబీకి తమ భద్రతా విభాగం ఎలాంటి లేఖ రాయలేదని స్పష్టంజేసింది. భారత్‌లో తమ జట్టు భద్రతకు సంబంధించి వ్యక్తంజేసిన ఆందోళనను ఐసీసీ పరిగణనలోకి తీసుకున్నట్టు బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారు అజీఫ్ నజ్రుల్ సోమవారం ఉదయం వెల్లడించారు. అయితే ఈ వార్తలు శుద్ధ అబద్ధమని ఐసీసీ పేర్కొంది. కాగా.. బంగ్లా మ్యాచ్‌లపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామని ఐసీసీ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు.. కోల్‌కతా, ముంబైలో బంగ్లా జట్టు ఆడాల్సిన మ్యాచ్‌లకు ప్రత్యామ్నాయంగా చెన్నై, తిరువనంతపురం వేదికలను ఐసీసీ సూచించినట్టు అంతకుముందు వార్తలు వచ్చాయి. ఈ వార్తలను బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా తోసిపుచ్చాడు. ఐసీసీ నుంచి అలాంటి సమాచారమేదీ లేదన్నాడు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచ కప్ వచ్చేనెల 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్న సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం.. వెస్టిండీస్ (ఫిబ్రవరి 7), ఇటలీ (ఫిబ్రవరి 9), ఇంగ్లండ్ (ఫిబ్రవరి 14)లతో కోల్‌కతాలో బంగ్లాదేశ్ తలపడాల్సి ఉంది. అనంతరం ముంబై (ఫిబ్రవరి 17)లో నేపాల్‌ను బంగ్లాదేశ్ ఢీకొనాలి.

సోఫీతో నిశ్చితార్థం అయ్యింది

ధవన్ వెల్లడి



న్యూఢిల్లీ: గాళ్‌ఫ్రెండ్ సోఫీ షైన్‌తో తనకు నిశ్చితార్థం అయినట్టు టీమిండియా ఆటగాడు శిఖర్ ధవన్ సోమవారం ఇన్‌స్టాలో వెల్లడించాడు. ఈమేరకు అతడు సోఫీతో ఉన్న ఫొటోను పంచుకున్నాడు. శిఖర్, సోఫీ చాలా కాలంగా డేటింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని వారు గత ఏడాది మే ఒకటిన వెల్లడించారు.

సుందర్ అవుట్



జట్టులోకి బదోని



వడోదర: న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ నుంచి ఇప్పటికే రిషభ్ పంత్ దూరం కాగా తాజాగా మరో భారత క్రికెటర్ అదే బాట పట్టాడు. ఆదివారం జరిగిన తొలి వన్డేలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు. దీంతో మైదానం వీడిన అతను తిరిగి క్రీజులో అడుగుపెట్టలేదు. భారత్ ఛేదనలో ఎనిమిదో నెంబర్ బ్యాటర్‌గా సుందర్ బరిలోకి దిగినా పరుగులు తీసే క్రమంలో నొప్పితో బాధపడ్డాడు. ఈనేపథ్యంలో బీసీసీఐ మెడికల్ సిబ్బంది సూచన మేరకు అతడిని మిగిలిన రెండు వన్డేల నుంచి తప్పించారు. ఇక సుందర్ స్థానంలో అనూహ్యంగా ఆయుష్ బదోనిని సెలెక్టర్లు ఎంపిక చేశారు. 26 ఏళ్ల బదోని జాతీయ జట్టుకు ఎంపికవడం ఇదే తొలిసారి. ఐపీఎల్‌లో బదోని లఖ్‌నవూ జట్టుకు ఆడుతుండగా, అదే జట్టుకు కోచ్ గంభీర్ గతంలో మెంటార్‌గా వ్యవహరించాడు. అయితే టీ20 ఫార్మాట్‌లో 96 మ్యాచ్‌లు ఆడిన బదోని సగటు 29.80 మాత్రమే ఉంది. ఇక ఆఫ్ స్పిన్నర్‌గా రాణించేందుకు బదోని నెట్స్‌లో బ్యాటింగ్ చేశాక.. కనీసం 30 బంతుల పాటు బౌలింగ్ చేస్తాడని ఢిల్లీ ప్రధాన కోచ్ శరణ్‌దీప్ సింగ్ తెలిపాడు.

హ్యారిస్ ధనాధన్



గ్రేస్ హ్యారిస్ (85)

- యూపీపై ఆర్‌సీబీ అలవోక విజయం

నవీ ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జోరు కొనసాగుతోంది. సోమవారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఈ జట్టు 9 వికెట్లతో ఘనవిజయం సాధించింది. ముందుగా యూపీ 20 ఓవర్లలో 5 వికెట్లకు 143 పరుగులు చేసింది. దీప్తి శర్మ (35 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 45 నాటౌట్), డియాండ్రా డాటిన్ (37 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 40 నాటౌట్) ఆదుకున్నారు. శ్రేయాంక, డి క్లెర్క్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో బెంగళూరు 12.1 ఓవర్లలోనే 145/1 స్కోరు చేసి నెగ్గింది. ఓపెనర్ గ్రేస్ హ్యారిస్ (40 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 85) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగింది. కెప్టెన్ స్మృతి మంధాన (32 బంతుల్లో 9 ఫోర్లతో 47 నాటౌట్) రాణించింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హ్యారిస్ నిలిచింది.

హ్యారిస్ బాదుడు: స్వల్ప ఛేదనలో ఆర్‌సీబీ ఇన్నింగ్స్ రాకెట్ వేగంతో సాగింది. ఓపెనర్లు హ్యారిస్, మంధాన ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా హ్యారిస్ ఆరో ఓవర్‌లో 4,6,4,6,6,4తో ఏకంగా 32 పరుగులు రాబట్టింది. దీంతో డాటిన్ ఒకే ఓవర్‌లో ఎక్కువ పరుగులిచ్చుకున్న బౌలర్‌గా స్నేహ్ రాణా సరసన నిలిచింది. అలాగే ఇదే ఓవర్‌లో హ్యారిస్ 22 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేయగా.. పవర్‌ప్లేలో ఆర్‌సీబీ 78 పరుగులతో నిలిచింది. దీనికి తోడు 7.5 ఓవర్లలోనే స్కోరు వందకు చేరడంతో యూపీ ఘోర ఓటమి స్పష్టమైంది. విజయానికి ఏడు పరుగుల దూరంలో ఉన్నప్పుడు, 12వ ఓవర్‌లో హ్యారిస్ వెనుదిరిగింది. అయితే మరో 3 బంతుల్లోనే మంధాన మ్యాచ్‌ను ముగించింది.

ఆదుకున్న దీప్తి, డాటిన్: మొదట ఆర్‌సీబీ బౌలర్లు కట్టడి చేయడంతో యూపీ పరుగుల కోసం చెమటోడ్చింది. ఓపెనర్లుగా ఈసారి లానింగ్ (14), హర్లీన్ (11) బరిలోకి దిగినా ఫలితం లేకపోయింది. శ్రేయాంక ఒకే ఓవర్‌లో లానింగ్, లిచ్‌ఫీల్డ్‌లను అవుట్ చేయగా.. తర్వాతి ఓవర్‌లో కిరణ్ (5), శ్వేత (0)లను డి క్లెర్క్ దెబ్బతీసింది. దీంతో 50/5 స్కోరుతో యూపీ కష్టాల్లో పడింది. ఈ దశలో దీప్తి, డాటిన్ ఆరో వికెట్‌కు అజేయంగా 93 రన్స్ జోడించారు. చివరి రెండు ఓవర్లలో 26 రన్స్ అందించి జట్టు పరువు కాపాడారు.

డబ్ల్యూపీఎల్‌లో నేడు

ముంబై X గుజరాత్ (రా. 7.30)

సంక్షిప్త స్కోర్లు

యూపీ వారియర్స్: 20 ఓవర్లలో 143/5 (దీప్తి శర్మ 45 నాటౌట్, డాటిన్ 40 నాటౌట్, లిచ్‌ఫీల్డ్ 20; డిక్లెర్క్ 2/28, శ్రేయాంక 2/50).

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు: 12.1 ఓవర్లలో 145/1. (హ్యారిస్ 85, మంధాన 47 నాటౌట్; శిఖా పాండే 1/28).

సొంతగడ్డపై సత్తా చాటాలని..



- బరిలో సింధు, లక్ష్య, సాత్విక్ జోడీ
- నేటినుంచే ఇండియా ఓపెన్

న్యూఢిల్లీ: భారత టాప్ షట్లర్ల సత్తాకు అసలైన పరీక్షగా నిలిచే ఇండియా ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ వచ్చేసింది. సొంతగడ్డపై అభిమానులను అలరించే ఈ మెగా ఈవెంట్ మంగళవారం ఇక్కడ మొదలవనుంది. స్థానిక స్టార్లు పీవీ సింధు, లక్ష్యసేన్, కిడాంబి శ్రీకాంత్, హెచ్ఎస్ ప్రణయ్, సాత్విక్/చిరాగ్, పుల్లెల గాయత్రి/ట్రీసా జాలీతో పాటు అంతర్జాతీయ షట్లర్లు ఈ టోర్నీలో అదరగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. మహిళల సింగిల్స్‌లో మాజీ విజేత సింధు ఆరంభ రౌండ్లో గుయెన్ తుయ్ లిన్ (వియత్నాం)తో ఆడనుండగా.. పురుషుల సింగిల్స్‌లో 2022 చాంపియన్ లక్ష్య సేన్ భారత్‌కే చెందిన యువ సంచలనం ఆయుష్ శెట్టితో, తరుణ్‌తో 2015 విజేత శ్రీకాంత్, లీ చుక్ యి (హాంకాంగ్)తో వెటరన్ ప్రణయ్ తమ పోరు ప్రారంభించనున్నారు. కచ్చితంగా పతకం నెగ్గే అవకాశమున్న సాత్విక్/చిరాగ్ జోడీ పురుషుల డబుల్స్‌లో ఆరంభ రౌండ్లో అమెరికా ద్వయం చెన్ జియి/ప్రెస్లీ స్మిత్‌తో, మహిళల డబుల్స్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన ఒమ్నిచా/సువచాయ్ ద్వయంతో గాయత్రి/ట్రీసా జంట అమీతుమీ తేల్చుకోనున్నారు. ఇతర భారత షట్లర్లలో మాళవికా బన్సోడ్, తన్వీ శర్మ సింగిల్స్‌లో, ప్రియ/శ్రుతి, రుతుపర్ణా పాండ/శ్వేతాపర్ణా పాండ, కవిప్రియ/సిమ్రన్ డబుల్స్‌లో, ధ్రువ్ కపిల/తనీషా క్రాస్టో, రోహన్/రుత్విక, ధ్రువ్ రావత్/మనీషా, అశిత్ సూర్య/అమృత జోడీలు మిక్స్‌డ్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కున్లావత్ వితిసార్న్, అన్ సే యంగ్‌లాంటి అంతర్జాతీయ స్టార్లతో కలిపి 20 దేశాల నుంచి ఓవరాల్‌గా 256 మంది షట్లర్లు ఈ టోర్నీలో పోటీపడుతున్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా క్యాలెండర్ విడుదల



తిరుపతి క్రీడలు (ఆంధ్రజ్యోతి): తొలిసారిగా రాష్ట్రస్థాయి వార్షిక క్రీడా క్యాలెండర్‌ను శాప్ విడుదల చేసింది. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ క్లబ్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో శాప్ ఛైర్మన్ రవి నాయుడు ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఏ నెలలో ఏ క్రీడలు, ఏ వేదికలో, ఏ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్న పూర్తి వివరాలు ఈ క్యాలెండర్ ద్వారా క్రీడాకారులకు అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. దీనివల్ల ఆటగాళ్లు ప్రణాళికాబద్ధంగా శిక్షణ పొందే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ అధికారులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

హాకీ వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): మహిళల హాకీ వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. వచ్చే మార్చి 8 నుంచి 14వ తేదీ వరకు గచ్చిబౌలిలోని హాకీ స్టేడియంలో ఈ టోర్నీ జరగనుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పోటీల నిర్వహణ గురించి హాకీ ఇండియా (హెచ్ఐ)తో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఎంఓయూ చేసుకుంది. ఇక, భారత్‌తో పాటు ఇంగ్లండ్, స్కాట్లాండ్, దక్షిణ కొరియా, ఇటలీ, ఉరుగ్వే, వేల్స్, ఆస్ట్రియా జట్లు ఈ టోర్నీ బరిలోకి దిగనున్నాయి. ఈ ఈవెంట్‌లో టాప్-3లో నిలిచిన జట్లు నేరుగా వరల్డ్‌కప్‌కు అర్హత సాధిస్తాయి.

సెమీస్‌కు కర్ణాటక, సౌరాష్ట్ర

బెంగళూరు: కర్ణాటక, సౌరాష్ట్ర జట్లు విజయ్ హజారే ట్రోఫీ సెమీఫైనల్లో ప్రవేశించాయి. సోమవారం వర్షం అంతరాయం కలిగించిన క్వార్టర్‌ఫైనల్స్‌లో డిఫెండింగ్ చాంప్ కర్ణాటక 54 పరుగులతో (వీజేడీ పద్ధతి) ముంబైపై, సౌరాష్ట్ర 17 పరుగులతో (వీజేడీ పద్ధతి) యూపీపై నెగ్గాయి.

జోషితకు స్వర్ణం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-17లో హైదరాబాద్ యువ ఆర్చర్ వీరవల్లి జోషిత ఒక స్వర్ణం, రజతంతో మెరిసింది. 15 ఏళ్ల జోషిత రాంచీలో జరిగిన ఈ పోటీల్లో కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం గెలిచింది. అంతకుముందు జరిగిన క్వాలిఫయర్స్‌లో రజతం సాధించింది.



www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
మంగళవారం 13-1-2026
Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal |Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru
గుంటూరు సిటీ

మధుమేహ భార(త)ం

ఆర్థిక భారం పరంగా ప్రపంచంలో రెండో స్థానంలో భారత్

వైద్య చికిత్స, మందులకు 11.4 ట్రిలియన్ డాలర్లు

16.5 ట్రిలియన్ డాలర్ల భారంతో టాప్‌లో అమెరికా

మూడో స్థానంలో చైనా.. డ్రాగన్‌పై 11 ట్రిలియన్ డాలర్లు



2

ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు సంక్రాంతి కానుక

డీఏ, డీఆర్ బకాయిలు 1,100 కోట్లు విడుదల

కాంట్రాక్టు పనులకు రూ.1,243 కోట్లు చెల్లింపు



11

11 జిల్లాలకు కొత్త జేసీలు

కొత్త జిల్లాలు మార్కాపురం, పోలవరానికి జాయింట్ కలెక్టర్లుగా శ్రీనివాసులు, స్మరణ్‌రాజ్

విశాఖపట్నం జేసీగా జి.విద్యాధరి

తుడా వైస్ చైర్మన్‌గా గోవిందరావు.. ఆయనకే తిరుపతి జేసీగా అదనపు బాధ్యతలు

రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

IAS

2

'సీసా'కు రూ.10 పెంపు

బార్లపై అదనపు ఏఆర్ఈటీ రద్దు

వైన్ షాపులకు 1% అదనపు లాభం

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



12

స్పీడ్ పెంచాలి!

18 నెలల్లో రాష్ట్రాన్ని పట్టాలెక్కించాం: సీఎం

2025లో మనకు మంచే జరిగింది

70 కొత్త పథకాలను అమల్లోకి తెచ్చాం

వచ్చే ఏడాది జూన్‌నాటికి పోలవరం పూర్తి

ఆ తర్వాత సాగునీటిలో ఏపీయే మేటి

ఇతర రాష్ట్రాలకూ నీళ్లిచ్చే స్థితికి చేరతాం

కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ



మంత్రులు, శాఖల కార్యదర్శులతో సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు, మంత్రులు అనగాని, అచ్చెన్నాయుడు, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ గుప్తా

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పరిపాలనలో అద్భుత మార్పులు తీసుకొచ్చామని, గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఇక స్పీడ్ పెంచాలని ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలకు నిర్దేశించారు. "గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేసింది. అయితే 2025లో అంతా మంచే జరిగింది. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. సోమవారం సచివాలయంలో కార్యదర్శులు, హెచ్‌వోడీలతో నేరుగాను, కలెక్టర్లతో వర్చువల్‌గాను ఆయన సమావేశమయ్యారు. అప్పు కూడా చేయలేని పరిస్థితి నుంచి అనేక కొత్త పథకాలు అమలుచేసే స్థితికి చేరుకున్నామన్నారు. "67లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద రూ.10,090 కోట్లు జమ చేశాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఇప్పటివరకూ 3.5కోట్ల మంది ఉచిత ప్రయాణం చేశారు. ఇందుకోసం రూ.1,144 కోట్లు ఖర్చు చేశాం. 46లక్షల మంది రైతులకు

మిగతా 11వ పేజీలో...

రియల్ గేమ్ మొదలైంది

మారాలని చెబుతున్నా.. ఒత్తిడి చేస్తున్నా..

మారకపోతే ప్రజలే ఆ పని చేస్తారు

మార్చి 15 నాటికి సీఎస్ఎస్ నిధులు వాడాలి

కార్యదర్శులు, కలెక్టర్లకు సీఎం డెడ్‌లైన్

రెవెన్యూ ప్రక్షాళనకు రెడీ

ఏడాదిలో పారదర్శకంగా ల్యాండ్ రికార్డులు

100% వివాద రహితంగా, క్యూఆర్ కోడ్‌తో

పాస్ పుస్తకాల పంపిణీలో రెవెన్యూ విఫలం

కొందరిపై చర్యలతో అందరూ దారికొస్తారు

పాస్ పుస్తకాలు, సర్వే బాధ్యత జేసీలదే: సీఎం

11



17.11% వృద్ధిరేటు లక్ష్యం

అదనపు ఆదాయం కోసం కొత్త మార్గాలు

2047 నాటికి తలసరి ఆదాయం రూ. 54 లక్షలు

ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ వెల్లడి



పోలవరం-నల్లమలసాగర్‌పై తెలంగాణ పిటిషన్ వెనక్కి

సుప్రీంకోర్టు ఆదేశంతో టీ-ప్రభుత్వ నిర్ణయం

సివిల్ సూట్ దాఖలు చేయాలన్న ధర్మాసనం

త్వరలో దాఖలు చేస్తామన్న ఆ రాష్ట్ర న్యాయవాది

దీనిని జలవివాదంగా పేర్కొన్న ధర్మాసనం

మహారాష్ట్ర, కర్ణాటకతోనూ లింకుందని వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఇది జలవివాదమని.. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో కూడా ముడిపడి ఉందని.. వాటిని ప్రతివాదులుగా చేర్చనందున రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద రిట్ పిటిషన్ వేయడానికి వీల్లేదని.. అందరి వాదనలూ క్షుణ్ణంగా తెలుసుకుని విచారించేందుకు 131వ అధికరణ కింద సివిల్ దావా (సూట్) దాఖలు చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి

మిగతా 2వ పేజీలో...

నల్లమలసాగర్‌తో ఎవరికీ నష్టం లేదు

దిగువన ఉన్న జలాలను వాడుకుంటే తెలంగాణకు ఎలా నష్టం?

కాళేశ్వరం కట్టినప్పుడు మేం అభ్యంతరం చెప్పలేదు: బాబు

కాళేశ్వరంలాగే కేంద్రం దీనికీ అనుమతివ్వాలి: నిమ్మల

2

'స్కిల్'లో కేసు నిల్!

ఆ ఆరోపణల్లో వాస్తవాలు లేవు

చంద్రబాబుపై కేసు మూసివేత

మొత్తం 37 మందిపై విచారణ క్లోజ్

సీఐడీ నివేదికకు ఏసీబీ కోర్టు ఆమోదం

వాదనలు వినాలన్న అజయ్‌రెడ్డి పిటిషన్ డిస్మిస్

> స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ చంద్రబాబుతో సహా పలువురిపై జగన్ హయాంలో నమోదైన కేసును ఏసీబీ న్యాయస్థానం మూసివేసింది. ఈ కేసులో ఆరోపణలు వాస్తవం కాదంటూ (మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్) సీఐడీ ఇచ్చిన తుది నివేదికను న్యాయస్థానం ఆమోదించింది. చంద్రబాబు సహా 37 మందిపై విచారణను మూసివేస్తున్నట్లు ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ప్రకటించింది. ఈ మేరకు విజయవాడ ఏసీబీ కోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. ఇదే సమయంలో ఈ కేసులో తీర్పు వెలువరించే ముందు తన వాదనలు వినాలని అజయ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.

విజయవాడ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): 2014-19 నడుమ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర యువతలో నైపుణ్యాన్ని పెంచి ఉపాధి అవకాశాలను కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. ఇందుకోసం సీమెన్స్ కంపెనీతో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.3,356 కోట్ల విలువైన ప్రాజెక్టులో సీమెన్స్ వాటా 90 శాతం, మిగతా పది శాతం ప్రభుత్వ వాటాగా పేర్కొన్నారు. 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగమయ్యాయని కేసు (క్రైం నంబరు 29/2021) నమోదు చేసింది. సీమెన్స్ 90 శాతం నిధులను ఈ ప్రాజెక్టులో వాటాగా పెడుతుందని పేర్కొన్నప్పటికీ అలా జరగలేదని.. మొత్తం ప్రభుత్వ నిధులనే వాటాగా చూపించారని తెలిపింది. సీమెన్స్ రాష్ట్రంలో

మిగతా 12వ పేజీలో...



శ్రీసత్యసాయి జిల్లా సాతార్లపల్లి వద్ద నిర్వహించిన ఎక్స్‌ప్రెస్ వే గిన్నిస్ రికార్డుల ప్రదానోత్సవ సభకు వర్చువల్‌గా హాజరైన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం చంద్రబాబు

త్వరలో 'ఏపీ లింక్' ప్రాజెక్ట్!

హైవేలు, రైల్వే, ఓడరేవులను అనుసంధానించే భారీ కారిడార్: సీఎం

ఏపీకి అన్ని విధాలా సహకారం

కేంద్ర మంత్రి గడ్కరీ అంగీకారం

బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేకు గిన్నిస్ రికార్డులు

సత్యసాయి జిల్లాలో అందజేత

వర్చువల్‌గా పాల్గొన్న సీఎం, గడ్కరీ

4 రికార్డులు గర్వకారణం: బాబు

అమరావతి-బెంగళూరు కారిడార్‌గా పేరు పెట్టాలని ముఖ్యమంత్రి వినతి

వెంటనే అంగీకరించిన కేంద్ర మంత్రి

అమరావతి/పుట్టపర్తి రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో త్వరలోనే 'ఏపీ లింక్' అనే ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇది జాతీయ రహదారులు, రైల్వేలు, ఓడరేవులు, రాష్ట్ర రహదారులు, విమానాశ్రయాలను అనుసంధానించే గొప్ప లాజిస్టిక్ కారిడార్ అని పేర్కొన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ(బీకేవీ) ఎకనామిక్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణానికి 4 గిన్నిస్ రికార్డులు లభించాయి. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని శ్రీసత్యసాయి జిల్లా, పుట్టపర్తి మండలం సాతార్లపల్లి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో

మిగతా 12వ పేజీలో...

48 గంటల్లో 3 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్

ఏపీ హైకోర్టు శాశ్వత భవన నిర్మాణంలో కీలక మైలురాయి

శనివారం రాత్రి ప్రారంభమై సోమవారం రాత్రి ముగిసిన పని

ఆగకుండా షిఫ్టుల వారీగా పనిచేసిన వందలాది కార్మికులు

12

కోట్లలో బరిగీసి..

పెద్ద బరికి ₹3 కోట్ల వరకు ఖర్చు

జిల్లాల్లో కోడి పందేలకు అంతా రెడీ

రూ.కోట్ల ఖర్చుతో వందల బరులు

అతిథుల రూమ్‌లకు రూ.30 లక్షలు

రకరకాల విందు భోజనాలకు 50 లక్షలు

మద్యానికి రూ.20-30 లక్షల వరకు

కత్తులకే రూ.5 లక్షల వరకు ఖర్చు

షామియానాలు, సెక్యూరిటీ, బౌన్సర్లు, లైట్లు, ఏసీలు, జనరేటర్లకూ లక్షల్లోనే

కోతాటకు వేలం.. అక్కడే గుండాట

బరిని బట్టి పోలీసులకు లక్షల్లో ముడుపులు

సంక్రాంతి పండగ కోడి పందేలకు ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బరులు సిద్ధమయ్యాయి. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోనే ఈ ఏడాది వందలాది బరులు ఏర్పాటు చేశారు. ఒకప్పుడు ఓ గ్రామంలో కోడి పందెం బరి నిర్వహిస్తే అది చుట్టుపక్కల గ్రామాలకే పరిమితమయ్యేది. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. తమ బరికి మండలం, జిల్లా దాటి రాష్ట్రం, ఇతర రాష్ట్రాల ప్రజలూ రావాలని నిర్వాహకులు ఆశిస్తున్నారు. ఇందుకోసం

మిగతా 10వ పేజీలో...



బెజవాడలో కోడి పందేల కోసం భారీ హంగులతో సిద్ధంచేసిన ఓ బరి



శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి నిప్పులు చిమ్ముతూ నింగిలోకి బయలుదేరిన పీఎస్ఎల్వీ-సీ62

గురి తప్పిన ఇస్రో విజయాశ్వం

పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగం విఫలం

మూడు దశల వరకూ సాఫీగానే ప్రయాణం

నాలుగో దశ ప్రారంభంలో గతితప్పిన రాకెట్

పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో వరుసగా రెండో ఓటమి

ఈవోఎస్-ఎన్1 సహా 16 ఉపగ్రహాలను కోల్పోయిన ఇస్రో

2

2026లో తొలి ప్రయోగంలోనే గట్టి ఎదురు దెబ్బ

డేటాను విశ్లేషిస్తున్నామని ఇస్రో ఛైర్మన్ వెల్లడి

గ్రామీణ యువత.. ఉపాధి బాట!

సీడాప్ ద్వారా 34 కోర్సుల్లో ఉచితంగా శిక్షణ

డీడీయూజీకేవై 1.0లో 10,596 మందికి ఉపాధి

13 వేల మందికి శిక్షణే లక్ష్యంగా 2.0 ప్రారంభం

ఒక్కో అభ్యర్థిపై ప్రభుత్వం చేసే ఖర్చు రూ.60 వేలు

9

ఏపీలో భారీ సోలార్ కాంప్లెక్స్

రూ.3,538 కోట్లతో వెబ్‌సోల్ సంస్థ ఏర్పాటు

నాయుడుపేటలో 8 గిగావాట్ల ఇంటిగ్రేటెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

ప్రాజెక్టు ద్వారా 2 వేల మందికి ఉద్యోగాలు.. 2027 నాటికి ఉత్పత్తి లక్ష్యం

దక్షిణ భారతంలోనే అతి పెద్ద సోలార్ తయారీ హబ్‌గా నాయుడుపేట

కమలపాడు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు డీపీఆర్‌కూ ఆమోదం

11

మధుమేహంతో భారత్‌పై ఆర్థిక భారం

» ఈ జాబితాలో రెండో స్థానంలో భారత్

» టాప్‌లో అమెరికా.. మూడో స్థానంలో చైనా

న్యూఢిల్లీ, జనవరి 12: ఈ శతాబ్దంలో ప్రపంచం ఎదుర్కొంటున్న అతి పెద్ద ఆరోగ్య సంక్షోభాల్లో మధుమేహం ఒకటి..! భారత్‌లో కూడా ఈ సమస్య తీవ్రస్థాయిలోనే ఉంది. మధుమేహ బాధితులు ఎక్కువగా ఉన్న దేశాల జాబితాలో భారత్ రెండో స్థానంలో ఉంది. దీనివల్ల భారత్‌పై 11.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక భారం పడుతోందని అంతర్జాతీయంగా నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. డయాబెటిస్ వల్ల అత్యధిక ఆర్థిక భారం ఎదుర్కొంటున్న దేశాల జాబితాలో అమెరికా 16.5 ట్రిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో నిలవగా.. భారత్ రెండో స్థానంలో ఉందని ఈ అధ్యయనం పేర్కొంది. 11 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక భారంతో చైనా మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ అప్లైడ్ సిస్టమ్స్ ఎనాలసిస్, ఆస్ట్రియాలోని వియన్నా యూనివర్సిటీ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ బిజినెస్ పరిశోధకులు.. 2020 నుంచి 2050 వరకు ప్రపంచ వ్యాప్తంగా 204 దేశాలపై మధుమేహం వల్ల పడే ఆర్థిక ప్రభావాన్ని లెక్కించారు. వైద్యం కోసం పెద్దమొత్తంలో వెచ్చించాల్సి రావడం వల్ల వారి ఆదాయం తగ్గుతోందని ఈ అధ్యయనం వివరించింది.

మమతపై ఎఫ్ఐఆర్‌కు అనుమతించండి: ఈడీ

న్యూఢిల్లీ, జనవరి 12: పశ్చిమ బెంగాల్ సీఎం మమత సహా ఆ రాష్ట్ర డీజీపీ, కోల్‌కతా పోలీసు కమిషనర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు అనుమతి కోరుతూ సోమవారం పిటిషన్ దాఖలు చేసింది. రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ 'ఐ-ప్యాక్' మనీ లాండరింగ్ కేసులో విచారణకు అడ్డుపడుతున్నారని ఈడీ అధికారులు పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ హోదాల్లో ఉన్న వారు, పోలీసు అధికారులు.. చట్టబద్ధమైన విచారణలో జోక్యం చేసుకున్నారని ఆరోపించారు.

'తుంగభద్ర' గేటు ట్రయల్‌రన్ సక్సెస్

» 33 క్రస్ట్‌గేట్ల స్థానంలో కొత్తవి అమర్చే పనులకు శ్రీకారం

» తొలిదశలో డ్యాం 18వ క్రస్ట్‌గేటు బిగింపు



తుంగభద్ర డ్యాం గేటును ఏర్పాటు చేస్తున్న టీబీపీ బోర్డు ఇంజనీర్లు

కర్నూలు, అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర డ్యాం క్రస్ట్‌గేట్ల ఏర్పాటులో భాగంగా సోమవారం 18వ నంబరు గేటు ఏర్పాటు, ట్రయల్‌రన్ విజయవంతంగా పూర్తి చేశారు. తొలిదశలో ఒక గేటు ఏర్పాటు విజయవంతం కావడం డ్యాం ఇంజనీర్లలో ఆత్మవిశ్వాసం పెరిగింది. 2024 ఆగస్టులో డ్యాం 19వ గేటు చైన్‌లింక్ తెగిపోయి కొట్టుకుపోవడంతో డ్యాం, గేట్ల భద్రతపై పలు పశ్నలు తలెత్తాయి. దీంతో సాగునీటి ప్రాజెక్టుల రేడియల్ గేట్ల డిజైనింగ్ నిపుణుడు కన్నయ్యానాయుడు పర్యవేక్షణలో స్టాప్‌లాగ్ ఎలిమెంట్స్ ఏర్పాటు చేశారు. డ్యాం డిజైన్ ప్రకారం గేట్ల జీవిత కాలం 45 ఏళ్లు కాగా.. 70 ఏళ్లు ఏ ఇబ్బందీ లేకుండా పని చేశాయని, ప్రస్తుతం గేట్ల భద్రత ప్రశ్నార్థకంగా మారడంతో మొత్తం గేట్లు మార్చాల్సిన అవసరం ఉందని గతంలో కన్నయ్యానాయుడు సూచించారు. ఈ సూచనపై బోర్డు అధికారులు, ప్రభుత్వం స్పందించింది. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ), క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ ఏకే బజాజ్ కమిటీ సూచనల మేరకు కేఎస్ఎన్‌డీటీ సర్వీసెస్ సంస్థతో గేట్ల సామర్థ్యం నిర్ధారణ, రేడియోగ్రఫీ, ఎంపీటీ, అల్ట్రా సోనిక్, డీపీటీ వంటి పరీక్షలు బోర్డు అధికారులు చేయించారు. ఆ సంస్థ ఇచ్చిన నివేదిక మేరకు రూ.44 కోట్లతో 33 క్రస్ట్‌గేట్ల స్థానంలో కొత్త గేట్ల ఏర్పాటుకు గుజరాత్‌కు చెందిన 'హార్డ్‌వేర్ టూల్స్' సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చారు. గత డిసెంబరు 6న ప్రత్యేక పూజలు చేసి గేట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తొలి దశలో తుప్పుపట్టి పూర్తిగా శిథిలావస్థకు చేరిన 18వ పాత గేటు తొలగించి.. దాని స్థానంలో కొత్త గేటు ఏర్పాటుకు పనులు చేపట్టారు. 35 రోజుల్లో 60 అడుగుల వెడల్పు, 20 అడుగుల ఎత్తు, 49.5 టన్నుల బరువు కలిగిన ఆ గేటును అమర్చారు. సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో బోర్డు సెక్రటరీ ఓఆర్‌కే రెడ్డి, సీఈ లక్ష్మానాయక్, ఎస్ఈ నారాయణ నాయక్, ఈఈ చంద్రశేఖర్, డ్యాం డీఈఈ జ్ఞానేశ్వర్ సహా డ్యాం, క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ సాంకేతిక సిబ్బంది.. ట్రైల్ రన్‌లో భాగంగా 20 అడుగులు గేటును పైకి ఎత్తి దించారు. మరో మూడు గేట్ల ఏర్పాటు సగం వరకు పూర్తి చేశామని ఎస్ఈ నారాయణ నాయక్ 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. మే నెలాఖరులోగా మొత్తం గేట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గేటు ఏర్పాటు, ట్రయల్‌రన్ సక్సెస్ కావడంతో సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బోర్డు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. కాగా, ఈ సీజన్‌లోనే మొత్తం 33 గేట్లనూ బిగిస్తామని, ఇప్పటికే 23 సిద్ధంగా ఉన్నాయని గేట్ల డిజైనింగ్ నిపుణుడు కన్నయ్యానాయుడు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

గురితప్పిన విజయాశ్వం

పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగం విఫలం.. ఈవోఎస్-ఎన్1 సహా 16 ఉపగ్రహాలను కోల్పోయిన ఇస్రో

సూళ్లూరుపేట, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అంతరిక్ష ప్రయోగాల్లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఇస్రోకు ఈ ఏడాది ప్రారంభంలోనే గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇస్రో విజయాశ్వంగా పేరుగాంచిన పీఎస్ఎల్వీ రాకెట్ తన గమ్య ప్రయాణంలో అంతరిక్షంలో దారితప్పింది. దేశ రక్షణ రంగానికి, వాతావరణంలో సంభవించే మార్పుల గురించి తెలుసుకునేందుకు చేపట్టిన అత్యంత కీలకమైన ఈవోఎస్-ఎన్1 ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ విఫలమైంది. శ్రీహరికోటలోని షార్ నుంచి సోమవారం ఉదయం 10.18 గంటలకు నింగిలోకి ఎగిరిన పీఎస్ఎల్వీ-62 రాకెట్ గమనం తొలి నుంచీ శాస్త్రవేత్తల ఆశించిన మేరకు సాగలేదు. అయినా తొలి మూడు దశలను నిర్దేశిత సమయానికే పూర్తి చేసుకుంది. తర్వాత వేగం తగ్గింది. నాలుగో దశ ప్రారంభం కాగానే ద్రవ ఇంధనంతో కూడిన మోటారులో మంటలు ఆగిపోయి నేరుగా వెళ్లాల్సిన రాకెట్ ఒక్కసారిగా ఒకేచోట రౌండ్లు తిరుగుతూ చక్కర్లు కొట్టింది. షెడ్యూల్ ప్రకారం 18.9 నిమిషాల్లో ఈవోఎస్-ఎన్1తోపాటు మిగిలిన ఉపగ్రహాలనూ కక్ష్యలోకి చేర్చాలి. 8 నిమిషాల్లోనే సాంకేతిక లోపం తలెత్తడంతో.. భూపరిశీలన కోసం పంపిన వ్యూహాత్మక ఉపగ్రహం ఈవోఎస్-ఎన్1 (అన్వేష) సహా వివిధ దేశాలకు చెందిన మొత్తం 16 ఉపగ్రహాలనూ ఇస్రో కోల్పోయింది. మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి రాకెట్ గమనాన్ని పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ నారాయణన్‌తో పాటు శాస్త్రవేత్తలు చూస్తూ ఉండిపోయారు. రాకెట్ గమనాన్ని మార్చేందుకు శాస్త్రవేత్తలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అనంతరం ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ రాకెట్ నిర్దేశించిన మార్గంలో వెళ్లలేదని, సమస్యకు కారణాలను విశ్లేషించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు. దీనిపై వైఫల్య విశ్లేషణ కమిటీ విచారణ చేపడుతుందని చెప్పారు.





నింగిలోకి దూసుకెళ్తున్న పీఎస్ఎల్వీ,రాకెట్ గమనాన్ని పరిశీలిస్తున్న నారాయణన్


8నెలల్లో వరుసగా రెండోసారి

ఇస్రో 1993లో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్వీ) వాహక నౌకను అభివృద్ధి చేసింది. ఈ రాకెట్ ద్వారా ఇప్పటి వరకు 64 ప్రయోగాలు చేపట్టింది. అందులో 60 విజయవంతమైతే.. నాలుగు విఫలమయ్యాయి. అయితే వరుసగా రెండు పీఎస్ఎల్వీ ప్రయోగాలు విఫలమవడం మాత్రం ఇస్రో చరిత్రలో ఇదే తొలిసారి. గతేడాది మే 18న చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ ప్రయోగంతోపాటు తాజాగా చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ62 లక్ష్యాన్ని చేరుకోలేక చతికిలబడటం ఇస్రో శాస్త్రవేత్తలను తీవ్ర నిరాశకు గురిచేసింది. పీఎస్ఎల్వీ-సీ61 వైఫల్యంతో ఇస్రో ఈవోఎస్-09 ఉపగ్రహాన్ని కోల్పోవాల్సి వచ్చింది.

పీఎస్ఎల్వీ వైఫల్యాలు ఇవే..

- 1993 సెప్టెంబరు 23న ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ-డీ1 ప్రయోగం విఫలమైంది.
- 2017 ఆగస్టు 31న పీఎస్ఎల్వీ-సీ39 రాకెట్ ద్వారా ఐఆర్ఎన్ఎస్ఎస్-1హెచ్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టారు. రాకెట్ నింగిలోకి ఎగిరాక నాలుగో దశలో ఉపగ్రహం చుట్టూ ఉన్న ఉష్టక వచం తెరుచుకోక ఈ ప్రయోగం విఫలమైంది.
- 2025 మే 18న పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ ద్వారా సైనిక అవసరాల నిమిత్తం ప్రయోగించిన ఈవోఎస్-09 ఉపగ్రహ ప్రయోగం చేపట్టారు. దశలో సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ రాకెట్ గతితప్పింది. ఈ వైఫల్యంతో ఇస్రో దాదాపు 8 నెలల పాటు పీఎస్ఎల్వీ ప్రయోగాలు చేపట్టలేదు. దీంతో లోపాలు సరిదిద్దుకుని పునరాగమనాన్ని ఘనంగా చాటుకుంటుందని అందరూ భావించారు. తాజాగా సోమవారం (2026 జనవరి 12) చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ62 ప్రయోగం కూడా విఫలమైంది.

లోకం తీరు



స్టార్‌లింక్‌పై ఇరాన్ కిల్ స్విచ్

» శక్తిమంతమైన జీపీఎస్ నిరోధక వ్యవస్థ వినియోగం.. దేశంలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు కూడా బంద్

టెహ్రాన్, జనవరి 12: ఆందోళనకారులపై ఇరాన్ ప్రభుత్వం కఠిన చర్యలకు దిగుతోంది. ఇప్పటికే దేశంలో మొబైల్, ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపేసిన అధికారులు.. తాజాగా స్టార్‌లింక్ శాటిలైట్ సేవలను కూడా కట్టడి చేస్తున్నట్లు తెలిసింది. అమెరికా కుబేరుడు మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ భూమి దిగువ కక్ష్యలోకి వందలాది శాటిలైట్లను ప్రవేశపెట్టి, వాటి ద్వారా ప్రపంచంలో ఏ మూలకైనా ఇంటర్నెట్ సేవలు అందించే ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. స్టార్‌లింక్ సేవలను ఇరాన్‌లో 40 వేల నుంచి 50 వేల మంది వాడుతున్నట్లు సమాచారం. నిరసనకారులను అణచివేసేందుకు ఇరాన్ ప్రభుత్వం ఈ నెల 8 నుంచి దేశవ్యాప్తంగా మొబైల్, ఇంటర్నెట్ నిలిపేసింది. అయినా, నిరసనలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రపంచ మీడియాలో దర్శనమిస్తున్నాయి. ఇవి స్టార్‌లింక్ ఇంటర్నెట్ ద్వారానే దేశం దాటి వెళ్తున్నాయని గ్రహించిన ప్రభుత్వం.. శక్తిమంతమైన మిలిటరీ గ్రేడ్ జీపీఎస్ నిరోధక వ్యవస్థ ద్వారా ఈ సేవలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ వైర్ అనే సంస్థ పేర్కొంది. ఇది ఇరాన్ సొంతంగా అభివృద్ధి చేసినది కాదని.. రష్యా నుంచో చైనా నుంచో దిగుమతి చేసుకున్నదని టాప్10వీపీఎన్ డాట్ కామ్ సంస్థ అధిపతి, జర్నలిస్టు సైమన్ మిగ్లియానో తెలిపారు. ఇలాంటి వ్యవస్థనే ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా వాడిందని గుర్తుచేశారు. దీనిని శాటిలైట్ల పాలిట కిల్ స్విచ్‌గా నిపుణులు పేర్కొంటున్నారు. దీనిని వాడటం చాలా ఖరీదైన వ్యవహారమని, గంటకు 15.6 లక్షల డాలర్లు ఖర్చు అవుతుందని పేర్కొంటున్నారు.

చరిత్ర పునాదిపై ఆధునిక బంధం

» జర్మనీ చాన్స్‌లర్ మెర్జ్‌తో మోదీ చర్చలు

» అహ్మదాబాద్‌లో అంతర్జాతీయ పతంగుల పండుగ ప్రారంభించిన ఇరువురు నేతలు

గాంధీనగర్/అహ్మదాబాద్, జనవరి 12: ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా ప్రధాని మోదీ, జర్మనీ చాన్స్‌లర్ మెర్జ్ మధ్య సోమవారం విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యారంగంలో మెరుగైన సంబంధాల కోసం ఇరుదేశాల మధ్య ఓ రోడ్‌మ్యాప్ తయారీకి అడుగులు పడ్డాయి. చాన్స్‌లర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మెర్జ్ తొలిసారిగా ఆసియా పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మొదటగా భారత్‌లో రెండు రోజుల పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సోమవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు వచ్చిన ఆయనకు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. మెర్జ్‌తో భేటీ అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. జర్మనీ మేధో, రాజకీయ స్వరూపాన్ని తీర్చిదిద్దడంలో భారతీయ మేధావులు, స్వాతంత్ర్య సమరయోధుల పాత్రను ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఠాగూర్ సాహిత్యం, వివేకానంద తాత్వికం నుంచి జర్మనీలో మేడమ్ కామా తొలి భారత జాతీయ జెండాను ఎగురవేయడం వరకూ ప్రస్తావించారు. ఆ చారిత్రక బంధం నేడు భవిష్యత్ భాగస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని చెప్పారు. భారత్, జర్మనీ ద్వైపాక్షిక వాణిజ్యం గతంలో ఎప్పుడూ లేనంత ఉచ్చస్థితికి చేరుకుందని, 50 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిందని పేర్కొన్నారు. 2 వేలకు పైగా జర్మనీ కంపెనీలు భారత్‌లో చాలా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, భారత్ ఆర్థిక పరిస్థితి, వృద్ధి సామర్థ్యంపై నమ్మకానికి ప్రతిరూపంగా అవి నిలుస్తున్నాయని చెప్పారు.



పతంగిని ఎగరేస్తున్న మెర్జ్, మోదీ

గాంధీ బోధనలు ఇప్పుడే అవసరం: మెర్జ్

మహాత్మాగాంధీ బోధనలు ప్రపంచానికి గతంలో కంటే ఇప్పుడే ఎక్కువ అసరమని మెర్జ్ అభిప్రాయపడ్డారు. ఇరువురు నేతలు సబర్మతి ఆశ్రమంలో మహాత్మాగాంధీకి పుష్పాంజలి ఘటించారు. తర్వాత సబర్మతీ రివర్‌ఫ్రంట్ వద్ద మెర్జ్, మోదీ కలసి అంతర్జాతీయ పతంగుల వేడుకలను ప్రారంభించారు. ఓపెన్ టాప్ జీప్‌లో ఉండి పతంగులను ఎగురవేశారు. బుధవారం వరకు ఈ పతంగుల పండుగ జరగనుంది. మీడియా సమావేశంలో మెర్జ్ మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య సంబంధాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నానని చెప్పారు. తనను గుజరాత్‌కు ఆహ్వానించడాన్ని స్నేహబంధానికి ప్రతీకగా పేర్కొన్నారు.

ఇరు దేశాల మధ్య 19 ఒప్పందాలు

రక్షణ, వాణిజ్యం, కీలకమైన ఖనిజాలు, సెమీ కండక్టర్స్ తదితర అంశాల్లో సహకారాన్ని పెంపొందించుకోవాలని జర్మనీ, భారత్ నిర్ణయించాయి. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఉమ్మడిగా ఎదుర్కోవడానికి ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేసుకోవాలని నిర్ణయించాయి. ప్రధాని మోదీ, చాన్స్‌లర్ మెర్జ్ చర్చల తర్వాత 19 ఒప్పందాలపై ఇరు పక్షాలు సంతకాలు చేశాయి.

వందేభారత్ స్లీపర్‌లో నో ఆర్ఏసీ

న్యూఢిల్లీ, జనవరి 12: వందేభారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ 17వ తేదీ నుంచి పరుగులు తీయనుంది. హౌరా-గువాహటి మధ్య నడిచే ఈ రైలుని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ మార్గంలో నడిచే ఇతర ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పోల్చితే ప్రయాణ సమయం మూడు గంటలు తగ్గుతుంది. రాత్రి పొద్దుపోయిన తరువాత ప్రారంభమై, తెల్లవారే సరికి గమ్యస్థానం చేరేలా సమయాలను రూపొందించారు. వందేభారత్ రైళ్లకు ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్, పాక్షిక కన్ఫర్మేషన్‌కు అవకాశం లేదు. వందే భారత్ స్లీపర్ టికెటింగ్ సిస్టమ్ కేవలం కన్ఫర్మ్ టికెట్లను మాత్రమే జారీ చేస్తుంది. ఇప్పటి వరకూ అందుబాటులో ఉన్న రాజధాని ఎక్స్‌ప్రెస్ వంటి ప్రీమియం రైళ్లతో పోల్చితే దీనిలో చార్జీలు కొంచెం ఎక్కువే.



వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిని నేనే!

» ప్రకటించుకున్న అమెరికా అధ్యక్షుడు

న్యూయార్క్, జనవరి 12: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. తనను తాను వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రకటించుకున్నారు. తన సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్ ఖాతాలో ఓ స్క్రీన్‌షాట్‌ను పోస్ట్ చేశారు. అది వికీపీడియా పేజీని పోలినట్లు రూపొందించిన ఫొటో. అందులో ట్రంప్ ఫొటో కింద ఈ ఏడాది జనవరి నుంచి వెనెజువెలాకు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నట్లు ఉంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను కట్టడి చేసే పేరుతో అమెరికా ఇటీవల వెనెజువెలాపై మెరుపుదాడికి చేసిన సంగతి తెలిసిందే. అమెరికా బలగాలు వెనెజువెలా రాజధాని కారకాస్‌పై విరుచుకుపడి.. ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను నిర్బంధించి న్యూయార్క్‌కు తరలించాయి. ట్రంప్ ప్రభుత్వం మదురోపై నార్కో-టెర్రరిజం కుట్ర అభియోగాలు మోపింది. మరోవైపు వెనెజువెలా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా ఆ దేశ సుప్రీంకోర్టు నియమించగా ఆమె బాధ్యతలు చేపట్టారు. వెనెజువెలా చమురు నిల్వలపై కన్నేసిన ట్రంప్... తమ మాట వినకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుందని ఆమెను హెచ్చరించారు కూడా. ఈ నేపథ్యంలో తానే వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడినని ట్రంప్ ప్రకటించుకోవడం చర్చనీయాంశమైంది.



పోలవరం-నల్లమలసాగర్‌పై

తెలంగాణ పిటిషన్ వెనక్కి

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం సూచించినందున.. పిటిషన్‌ను ఉపసంహరించుకుని సూట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలంగాణ తెలియజేసింది. ధర్మాసనం దీనికి అనుమతించింది. సివిల్ దావా సిద్ధంగానే ఉందని.. త్వరలోనే దాఖలు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. అంతకుముందు ఆయన వాదనలు వినిపిస్తూ.. సివిల్ దావా ద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించాలన్న విషయంలో ఎలాంటి వివాదమూ లేదని.. అయితే 32వ అధికరణ ప్రకారం కూడా తమ రిట్ పిటిషన్‌ను విచారించవచ్చన్నారు. ముల్లపెరియార్ డ్యాం కేసులాగా ఇది జలవివాదం కాదని.. చట్టాల ఉల్లంఘన అంశం కాబట్టి తమ వ్యాజ్యంపై విచారణ చేపట్టవచ్చని తెలిపారు. ఏకపక్షంగా నదీ జలాల మళ్లింపు విషయంలో ఆర్టికల్ 32 ప్రకారం చర్యలు తీసుకోవచ్చని ఒడిసాకు సంబంధించిన కేసులో కోర్టు పేర్కొందని అన్నారు. పోలవరం-నల్లమలసాగర్ నిర్మాణం దిశగా ఆంధ్రప్రదేశ్ ఏకపక్ష చర్యలు తీసుకోకుండా అడ్డుకోవాలని సుప్రీంకోర్టును కోరారు. అయితే ఈ వ్యవహారం జలవివాదం కిందకే వస్తుందని, మహారాష్ట్ర, కర్ణాటకలతో కూడా దీనికి సంబంధం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాల పేరుతో 200 టీఎంసీలను మళ్లించాలని ఏపీ భావిస్తోందని.. ఈ ప్రాజెక్టు నుంచి ఏ మాత్రం అదనంగా మళ్లించినా, ఉపయోగించినా అది గోదావరి ట్రైబ్యునల్ అవార్డు ఉల్లంఘన కిందకే వస్తుందని సింఘ్వీ అన్నారు. కేటాయింపులను మించి వాడుకునేందుకు ఏపీ మౌలిక సదుపాయాలను నిర్మిస్తోందని, దీనివల్ల తెలంగాణ వాటాకు నష్టం వస్తుందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులు, జలశక్తి శాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ), ఎపెక్స్ కౌన్సిల్, కేంద్ర పర్యావరణ అటవీ శాఖల నుంచి తగిన అనుమతులు పొందాలని.. వాటినీ ఉల్లంఘించారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు సవరణలు చేసే అధికారం ఏపీకి ఏ మాత్రం లేదన్నారు.

నల్లమలసాగర్‌తో ఎవరికీ నష్టం లేదు

» దిగువ జలాలను వాడుకుంటే తెలంగాణకు ఎలా నష్టం?: చంద్రబాబు

నల్లమలసాగర్ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టంలేదని సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం సచివాలయంలో కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశంలో మాట్లాడారు. 'కాళేశ్వరం ఎగువన ఉంది. రాష్ట్ర విభజన తర్వాత ఆ ప్రాజెక్టు కడితే మేం అభ్యంతరం చెప్పలేదు. మిగులు జలాలు ఉన్నాయన్న ఉద్దేశంతో వదిలేశాం. ఇప్పుడు కట్టే ప్రాజెక్టు దిగువ నీటికి సంబంధించినది. ఎగువన తెలంగాణ వాడుకున్న తర్వాతే నీళ్లు కిందకు వస్తాయి. అవసరమైతే శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల నుంచి నీటిని తెలంగాణ, రాయలసీమ వినియోగించుకోవచ్చు. దిగువ నీటిని ఏపీ వాడుకుంటే తెలంగాణకు ఎలా నష్టం? 87శాతం పోలవరం పనులు పూర్తయ్యాయి. 2026 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తాం' అని తెలిపారు.

కాళేశ్వరంలాగే కేంద్రం దీనికీ అనుమతివ్వాలి: నిమ్మల

పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో ఎవరికీ నష్టం ఉండదని జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పునరుద్ఘాటించారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను తెలంగాణ సోమవారం ఉపసంహరించుకున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. 'ఉభయ తెలుగు రాష్ట్రాలు బాగుండాలని మొదటి నుంచీ మేం కోరుకుంటున్నాం. ఏటా వృధాగా సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు మాత్రమే వాడుకుంటామని స్పష్టంగా చెబుతున్నాం. అపోహలు విడనాడి ఇప్పటికైనా సహకరించాలని కోరుతున్నాం. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నాం. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష. గత 50 ఏళ్లలో గోదావరిలో లక్షా 53వేల టీఎంసీలు వృధాగా కడలిపాలయ్యాయి. ఈ ఏడాది కూడా 4,600 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి ఎగువన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏ విధంగా అనుమతి ఇచ్చారో.. నల్లమలసాగర్‌కూ అదేవిధంగా అనుమతివ్వాలని కేంద్రాన్ని కోరుతున్నాం. పోలవరం దగ్గర వరద నీటిని ఏపీయే ఉపయోగించుకోవాలి. లేదంటే సముద్రంలో ఉప్పునీటిలో కలిసిపోతుంది. అలాంటప్పుడు తెలంగాణకు నష్టం జరిగే ప్రశ్నే లేదు.' అని వ్యాఖ్యానించారు.

ప్రతి జిల్లాలో తక్షణం రెండు షెల్టర్ హోమ్‌లు

» ఒకటి మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయండి

» ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న నిరాశ్రయుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాత్రి వేళ్లలో ఫుట్‌పాత్‌ల మీద నిద్రిస్తూ జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో తక్షణం కనీసం 2 షెల్టర్ హోమ్‌లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వీటిలో ఒకటి ప్రత్యేకంగా మహిళల కోసమే ఉండాలని స్పష్టం చేసింది. నిరాశ్రయులు పగటి పూట పనికి వెళ్లి, రాత్రి రావడానికి వీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసే ఈ ఆశ్రయ గృహాలు ఉండాలని తేల్చిచెప్పింది. ఫుట్‌పాత్‌లు, బహిరంగ ప్రదేశాల్లో నిద్రించే వారిని షెల్టర్ హోమ్‌లకు తరలించడంతో పాటు వారికి తగిన వైద్య, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించింది. నిరాశ్రయులను ఆశ్రయ గృహాలకు తరలించే సమయంలో వారి పట్ల అమానవీయంగా ప్రవర్తించవద్దని, వారి శ్రేయస్సు కోసమే ఇది చేస్తున్నట్లు కౌన్సిలింగ్ ఇవ్వాలని న్యాయస్థానం పేర్కొంది. తమ ఆదేశాల అమలుకు సంబంధించి 3 వారాల్లో స్థాయి నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విజయవాడలో ప్రస్తుతం 4 షెల్టర్ హోమ్‌లు ఉన్నాయని, నగరంలో ఉన్న 750 మంది నిరాశ్రయులకు ఇవి సరిపోవని అభిప్రాయపడింది. తక్షణం 6 షెల్టర్ హోమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజయవాడ మున్సిపల్ కమిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రభుత్వ భవనాలు లేకపోతే ప్రైవేటు భవనాలను అద్దెకు తీసుకోవాలని పేర్కొంది. తదుపరి విచారణ నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్ ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.



వారందరికీ ఆశ్రయం కల్పించాలి

కృష్ణా బ్యారేజ్ పేవ్‌మెంట్(కాలినడక మార్గం)పై రాత్రుళ్లు తీవ్ర చలిలో గడుపుతున్న అనాథలు, నిరాశ్రయుల సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని, పట్టణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన మిషన్ కింద ప్రభుత్వం అమలు చేస్తున్న 'నివాసం(షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్)' స్కీమ్ కింద వారందరికీ ఆశ్రయం కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టు న్యాయవాది ఎన్.ఆది రామకృష్ణుడు పిల్ దాఖలు చేశారు. ఈ పిల్ ఇటీవల మరోసారి విచారణకు వచ్చింది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ వాదనలు వినిపిస్తూ.. విజయవాడలో 4 షెల్టర్ హోమ్‌లు ఉండగా.. అందులో ఒకటి మహిళలకు కేటాయించామన్నారు. కొత్త షెల్టర్ హోమ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నామన్నారు. దీనిపై హైకోర్టు ధర్మాసనం స్పందిస్తూ.. 'షెల్టర్ హోమ్‌లన్నీ కిక్కిరిసి ఉన్నాయి. తక్షణం కొత్త వాటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఈ నేపథ్యంలో అద్దె భవనాలను తీసుకొని, సమస్యను వెంటనే పరిష్కరించాలి.' అని ఉత్తర్వుల్లో పేర్కొంది.

11 జిల్లాలకు కొత్త జేసీలు

» పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 11 జిల్లాలకు ప్రభుత్వం కొత్త జాయింట్ కలెక్టర్లను నియమించింది. ఈ జాబితాలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం జిల్లాలు ఉన్నాయి. గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న పి.శ్రీ నివాసులును మార్కాపురం జిల్లా జేసీగా బదిలీ చేశారు. చిత్తూరు జిల్లా జేసీగా విధులు నిర్వహిస్తున్న గొబ్బిల్ల విద్యాధరిని విశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. అలాగే అన్నమయ్య జిల్లా జేసీ ఆదర్శ రాజేంద్రన్‌ను చిత్తూరు జేసీగా ప్రభుత్వం బదిలీ చేసింది. సివిల్ సప్లయిస్ డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న ఆర్.గోవిందరావును బదిలీ చేసి తిరుపతిలోని తుడా వైస్ చైర్మన్‌గా నియమించడంతో పాటు తిరుపతి జేసీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రకాశం జేసీ గోపాల్ కృష్ణ రోణంకిని ఆరోగ్యశాఖ జాయింట్ సెక్రటరీగా పంపారు. ఖాళీగా ఉన్న పల్నాడు జిల్లా జేసీగా వి.సంజన సింహాను ప్రభుత్వం నియమించింది. మరోవైపు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బచ్చు స్మరణ్ రాజ్‌కు కొత్త జిల్లా పోలవరం జాయింట్ కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీచేశారు.

బదిలీలు ఇవే..

అధికారి పేరు	ప్రస్తుత పోస్టింగ్	బదిలీ స్థానం
పి.శ్రీనివాసులు	మున్సిపల్ కమిషనర్, గుంటూరు	జాయింట్ కలెక్టర్, మార్కాపురం
గోపాల్ కృష్ణ రోణంకి	జాయింట్ కలెక్టర్, ప్రకాశం	జాయింట్ సెక్రటరీ, ఆరోగ్య శాఖ
ఎస్.ఎన్.అజయ్‌కుమార్	పోస్టింగ్ కోసం ఎదురుచూపు..	డిప్యూటీ సెక్రటరీ, సివిల్ సప్లయిస్
కల్పనా కుమారి	ఎండీ, గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్	జాయింట్ కలెక్టర్, ప్రకాశం
కె.మయూర్ అశోక్	జాయింట్ కలెక్టర్, విశాఖపట్నం	మున్సిపల్ కమిషనర్, గుంటూరు
ఆర్.గోవిందరావు	డిప్యూటీ సెక్రటరీ, సివిల్ సప్లయిస్	వైస్ చైర్మన్, తుడా (ఇన్‌చార్జి జేసీ, తిరుపతి)
నిధి మీనా	చైల్డ్ కేర్ లీవ్‌లో ఉన్నారు..	జాయింట్ కలెక్టర్, కడప
సి.విష్ణుచరణ్	డిప్యూటీ సెక్రటరీ, సోషల్ వెల్ఫేర్ విభాగం	జాయింట్ కలెక్టర్, అనంతపురం
మైలవరపు సూర్యతేజ	ఎండీ, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్	జాయింట్ కలెక్టర్, అనకాపల్లి
ఆదర్శ్ రాజేంద్రన్	జాయింట్ కలెక్టర్, అన్నమయ్య	జాయింట్ కలెక్టర్, చిత్తూరు
ఎస్.ఎస్.శోభిక	డిప్యూటీ సెక్రటరీ, ఆరోగ్యశాఖ	ఎండీ. గిరిజన కార్పొరేషన్
గొబ్బిల్ల విద్యాధరి	జాయింట్ కలెక్టర్, చిత్తూరు	జాయింట్ కలెక్టర్, విశాఖపట్నం
శివ నారాయణ శర్మ	జాయింట్ కలెక్టర్, అనంతపురం	జాయింట్ కలెక్టర్, అన్నమయ్య
వి.సంజన సింహా	సబ్ కలెక్టర్, తెనాలి	జాయింట్ కలెక్టర్, పల్నాడు


తెలుగు వారి పెద్ద పండగ సంక్రాంతి శుభాకాంక్షలు
అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్ అందించే అతిపెద్ద ఎలక్ట్రానిక్ స్టోర్
సోనోవిజన
సంక్రాంతి డిస్కౌంట్ సేల్
Upto 15000/- క్యాష్‌బ్యాక్
BAJAJ FINSERV
1 EMI FREE
బజాజ్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు, క్రెడిట్ కార్డ్ కొనుగోలుదారులకు
Starting EMI 888/-
Upto 21000/- క్యాష్‌బ్యాక్
HDB FINANCIAL SERVICES
1 EMI FREE
క్రెడిట్ కార్డ్ మరియు ఇతర ఫైనాన్స్ కొనుగోలుదారులకు, HDB ఫైనాన్స్ కొనుగోలుదారులకు
Upto 30000/- క్యాష్‌బ్యాక్
IDFC FIRST Bank
1 EMI FREE
క్రెడిట్ కార్డ్ మరియు ఇతర ఫైనాన్స్ కొనుగోలుదారులకు, IDFC కొనుగోలుదారులకు
22.5/-క్యాష్‌బ్యాక్
అన్నీ క్రెడిట్ కార్డ్ కొనుగోలుదారులకు, సెలెక్టెడ్ మోడల్స్‌పై
UP TO ₹6,000 INSTANT DISCOUNT* SBI card
*Min. Trxn.: ₹20,000; Max. Discount: ₹6,000 per card; Also valid on EMI Trxns.; Validity: 27 Dec 2025 - 26 Jan 2026. T&C Apply.
Conditions apply
LED UHD 4K Smart Tv's
LG SAMSUNG SONY Panasonic LLOYD TCL Haier
195 Cm (77") Ultra HD 4K OLED
Home Theatre
139 Cm (55") Ultra HD 4K Smart
189 Cm (75") LED 4K Ultra UHD
164 Cm (65") LED 4K Ultra HD Smart
108 Cm (43") LED 4K HD
108 Cm (43") Ultra 4K Google LED
108 Cm (43") 4K Google LED
108 Cm (43") UHD Google LED
Refrigerators
LG SAMSUNG Whirlpool Haier Godrej VOLTAS beko LLOYD
SBS Ref. 630 Ltrs
SBS Ref. 650 Ltrs
FF Ref. 272 Ltrs
DC Ref. 210 Ltrs
DC Ref. 188 Ltrs
Washing Machines
LG SAMSUNG BOSCH IFB Whirlpool LLOYD
Automatic Washing Machines
12/7 KG Front Load
9 KG Front Load
7 KG Top Load
7 KG Semi Load
Air Conditioner
LG LLOYD BLUE STAR VOLTAS DAIKIN Godrej HITACHI
5Star & 3Star Inverter A.C's
5Star & 3Star Inverter A.C's
5Star & 3Star Inverter A.C's
Mobile Phones
vivo 5G V-60e
Upto 10% Cash Back 9/0, 10/2, 12/4 Schemes Available
oppo 5G F-31, F-31 Pro+
6/0, 7/0, 8/0, 11/2 Schemes Available
iPhone 17, 17 Pro Upto 4000/- Cash Back
17 Pro Max Upto 3000/- Cash Back
iPhone Air New Arrival
9/0, 12/0, 24/0 Schemes Available SBI, ICICI, Kotak Credit Cards and Selected Bank Cards (Exchange Bonus)
SAMSUNG
S-25 Ultra 5G Discount Upto 10000/-
A-56 5G Instant Discount Upto 3000/-
9/0, 12/0, 24/0 Schemes Available
ONEPLUS 5G 15
CashBack 4500/- SBI, RBL Credit Card 12/4 Scheme Available
realme 5G 16 Pro, 16 Pro+
6/0, 8/2, 10/3 Schemes Available
mi Redmi 5G Note 15 Series
6/0, 8/0, 10/2, 12/4 Schemes Available
Laptops & Mobile Accessories
Upto 10000/- cashback on Laptops
hp 12/4 Scheme Available
Lenovo 12/4 Scheme Available
DELL 15/5 Scheme Available
ASUS 12/4 Scheme Available
MacBook 24/0 Scheme Available
Smart Watch
Ear Buds
Mobile Accessories Boat, Realme, Fastrack, Hapipola
boAt JBL Sound Bar
Kitchen Small Appliances
Water Dispenser
Water Purifier RO
Water Geyser 10 Litres
Microwave Oven
Air Chimney
3 Burner Glass Cooktop
Wet Grinder
Rice Cooker
Mixer Grinder 3 Jar, 750 Watts
Juicer
Air Fryer
Kettle
Iron Box
Blender
Conditions apply
అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్
త్వరలో ప్రారంభం కానున్న మా నూతన షోరూం సోనోవిజన్, బాపట్ల మెయిన్ రోడ్, బాపట్ల. ఫోన్ : 9246666207.
జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185
లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24
బ్రాడిపేట, గుంటూరు. 9246666215, 9100991706
బ్రమ్మం గారి రోడ్డు, లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905.
అరండల్‌పేట, రైల్వేస్టేషన్ రోడ్, నరసరావుపేట. 8712648710, 11, 12.
రత్నా టాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903
టౌన్ చర్చ్ ఎదురు, బోస్‌రోడ్, తెనాలి. 9246666211, 9154279901
మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లే. 9390006609, 9154281200
కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి. 7331149366, 367, 368
బాపూజి మార్కెట్, ఒంగోలు. 9246666329, 9154279911, 12.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

మమత వీరంగం

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు చౌర్యానికి పాల్పడ్డారని, వారి దుశ్చర్యలకు సీబీఐ విచారణతో అడ్డుకట్టవేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోమవారం సుప్రీంకోర్టును అభ్యర్థించింది. ఐప్యాక్ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసం మీద ఈడీ దాడి చేయగానే, మమత పరుగుపరుగున వచ్చి, కొన్ని ఫైళ్ళను లాక్కుపోయిన పరిణామాల మీద సీబీఐ విచారణ జరపాలని న్యాయస్థానాలను ఈడీ డిమాండ్ చేస్తోంది. కోల్‌కతా హైకోర్టులో శుక్రవారం ఈడీ పిటిషన్ విచారణకు రాకుండా తృణమూల్ పార్టీ కోర్టులో తీవ్ర గందరగోళం సృష్టించి కుట్రచేసిందని కూడా సుప్రీం కోర్టుకు ఆ సంస్థ ఫిర్యాదుచేసింది. ఉద్రిక్తత, గందరగోళం మధ్యన పిటిషన్ల విచారణ సాధ్యం కాని స్థితిలో కోల్‌కతా హైకోర్టు దానిని 14వ తేదీకి వాయిదావేయడంతో సుప్రీంకోర్టును ఈడీ శరణుజొచ్చింది. వద్దువద్దని వారించినా, మా పనిలో జోక్యం మీకు తగదనీ, అది తప్పనీ హితవు చెప్పినా ప్రతీక్‌జైన్ ఇంట్లోకి మమత చొరబడ్డారని, తమ బృందానికి నాయకత్వం వహిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారినుంచి కొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలు, కీలక డాక్యుమెంట్లు ఆమె లాక్కుపోయారని ఈడీ ఆరోపణ. తాము సోదాలు జరిపిన ప్రాంగణం నుంచి ఆమె ఎత్తుకెళ్ళిన అన్ని రికార్డులను, ఆధారాలను వెంటనే సీజ్ చేయించి, ఫోరెన్సిక్ ప్రిజర్వేషన్‌కు ఆదేశించాలని సుప్రీంకోర్టును ఈడీ కోరింది.

ఎన్నికలు దగ్గరపడుతున్న పశ్చిమబెంగాల్‌లో రాబోయేరోజుల్లో ఇటువంటి దృశ్యాలు, ఇంతకంటే నాటుగా ఉండబోయేవి కూడా అనేకం చూడబోతున్నాం. బొగ్గుకుంభకోణంలో మనీలాండరింగ్ కేసు–మరింత లోతైన దర్యాప్తు పేరిట పశ్చిమబెంగాల్లో, అదీ తన పార్టీ రాజకీయవ్యూహాలను తయారుచేసే కన్సెల్టెన్సీలో ఈడీ కాలూనితే వీధిపోరాటాలకు మారుపేరైన మమత వీరంగం వేయకుండా ఉంటారా? పార్టీ కార్యకర్తలను, పోలీసు బలగాలను వెంటబెట్టుకొనిపోయి సోదాలు జరుగుతున్న ప్రదేశంలోకి స్వయంగా చొరబడి ఈడీ అధికారుల నుంచి ఫైళ్ళు లాక్కోవడం ఆమెకు తప్పు అనిపించలేదు. తృణమూల్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే సమాచారాన్నీ, రేపటి ఎన్నికల వ్యూహాలూ విజయ రహస్యాలనూ ఎత్తుకుపోవడమే ఈ దాడి అసలు లక్ష్యం కనుక, ఆ పార్టీ అధినేతగా ఈడీ దొంగిలించిన సమాచారాన్ని రక్షించుకోవడం, తిరిగి స్వాధీనం చేసుకోవడం తప్పెలా అవుతుందని ఆమె ప్రశ్న. ఢిల్లీ, కోల్‌కతాల్లో నిరసనలు, దీక్షలతో పాటు, ఈడీ అధికారులపై బెంగాల్ పోలీసులు ఏకంగా కేసులు నమోదు చేయడం... పోరు నష్టం కాదు, రాజకీయంగా లాభమేనన్న ఆమె నమ్మకానికి నిదర్శనం.

శారదా చిట్‌ఫండ్స్ కుంభకోణాన్ని దర్యాప్తు చేసిన ఒక ఉన్నతస్థాయి పోలీసు అధికారిని కాపాడుకోవడం కోసం 2019లో మమత ఏకంగా రోడ్డు మీద నిరసనకు కూర్చున్న దృశ్యాలు ఇప్పుడు చాలామందికి గుర్తుకొస్తున్నాయి. కోల్‌కతా పోలీసు చీఫ్ రాజీవ్‌కుమార్‌ను అరెస్టు చేయడానికి నలభైమంది సీబీఐ అధికారులు వస్తే, కొందరిని పోలీసు స్టేషన్‌కు తరలించి, మిగతావారిని కదలనివ్వకుండా చేశారామె. స్థానిక సీబీఐ కార్యాలయాన్ని రాష్ట్ర పోలీసులు చుట్టుముట్టి సోదాలు చేయడం, ప్రతిగా కేంద్ర బలగాలు అక్కడకు చేరుకోవడం వంటి దృశ్యాలు అంతవరకూ ఎవరూ చూడనివి, ఊహకు సైతం అందనివి. కోర్టు ఆదేశాలు లేకున్నా సీబీఐని మోదీ ప్రయోగించడం సరైనదే అయితే, నా ప్రతిచర్యలు కూడా సముచితమైనవేనని మమత సమర్థించుకున్నారు. మమత చర్యలు, చేష్టలూ రాజ్యాంగబద్ధం కావన్న వాదన అటుంచితే, బీజేపీ పెద్దలకు దర్యాప్తులు సక్రమంగా సాగడం కంటే, విపక్షనేతలను రాజకీయంగా దెబ్బతీయడం, వాటి నుంచి తాము లబ్ధిపొందడం ముఖ్యమైపోవడంతో ఇటువంటి దృశ్యాలు చూడవలసి వస్తున్నది.

అనేక ఏళ్ళనాటి ఈ కేసులో సరిగ్గా ఎన్నికల ముందు కేంద్రం దాడులు, అరెస్టులకు ఉపక్రమించడం తప్పుడు సందేశాన్ని ఇస్తుంది. పదిహేనేళ్ళుగా అధికారం కోసం అర్రులు చాస్తూ, ఒక్కోమెట్టూ ఎక్కుతూ వచ్చిన బీజేపీ ఈమారు రాష్ట్రాన్ని గెలిచితీరాలన్న పట్టుదలతో పోరాడుతోంది. సదరు కన్సల్టెన్సీ సంస్థ నుంచి తృణమూల్ ఎన్నికల వ్యూహాలను తాము తస్కరించలేదన్న ఈడీ వాదన నిజమే అనుకున్నా, సోదాలు జరపడానికి అది ఎంచుకున్న సమయం వల్ల సామాన్యుడికి నమ్మకం కలగదు. ఇక, ఈ తరహా కేసులేవీ తీర్పులవరకూ, శిక్షలవరకూ రాకుండా కేవలం రాజకీయానికి ఉపకరించడమే చూస్తున్నాం. రాజకీయవైరాల మధ్య దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థలకూ, రాష్ట్ర పోలీసు యంత్రాంగాలకూ మధ్య ఘర్షణలు రేగడం సముచితం కాదు.

సిద్ధ-శివ కలహ కర్ణాటకం

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవికై కుమ్ములాటలు జరుగుతున్నాయి. తాను నిర్వహిస్తున్న ఆ ఉన్నత పదవిని నిలుపుకునేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆకాంక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ మధ్య పెరిగిపోతున్న విభేదాల గురించి ఇటీవలి వారాలలో కర్ణాటకలోని వార్తాపత్రికలు అన్నీ పుంఖానుపుంఖాలుగా వార్తలు ప్రచురించాయి. 2023 మేలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు– సిద్ధరామయ్య మొదటి రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తరువాత డి.కె. శివకుమార్ ఆ పదవిలోకి వస్తారని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం చెప్పినట్టు ఉప ముఖ్యమంత్రి అనుయాయులు గట్టిగా గుర్తు చేస్తున్నారు. ఈ వాదనతో సిద్ధరామయ్య మద్దతుదారులు ఏకీభవించడం లేదు. రెండున్నర సంవత్సరాల గడువు ముగిసిపోయింది. అయినా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం మౌనంగా ఉండిపోగా బెంగళూరులో ఉదయం ఉపాహార, మధ్యాహ్న భోజన, రాత్రి విందు సమావేశాలు జోరుగా జరుగుతున్నాయి. శాసనసభ్యుల, కుల సంఘాల నాయకుల మద్దతును తమకు అనుకూలంగా కూడగట్టుకునేందుకు ప్రధాన నాయకులు ఇరువురూ ప్రయత్నిస్తున్నారు.




■ రామచంద్ర గుహ

నాయకత్వ వివాదాన్ని దాటి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు మొత్తంగా ఎలా ఉందనే విషయాన్ని నిశితంగా పరిశీలించేందుకు ఈ కాలమ్‌ను ఉద్దేశించాను. గత శాసనసభ ఎన్నికల ముందు నెలల్లో కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తొలుత గుర్తు చేసుకుందాం. అప్పట్లో మీడియాలో అజాన్, హిజాబ్, హలాల్, లవ్ జిహాద్ తదితర అంశాలపై వార్తలే ఎక్కువగా ఉండేవి. అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎప్పటిలాగానే ప్రజల్లో మత పరమైన విభేదాలను రెచ్చగొట్టడం ద్వారా అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకునేందుకు ఆరాటపడింది.

తమ పాలన తీరుతెన్నులను ప్రజలు హర్షించడం లేదన్న వాస్తవాన్ని గుర్తించి, ముస్లింల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం ద్వారా హిందువులలో మద్దతును కూడగట్టుకుని ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రయత్నించింది. కర్ణాటక అదృష్టం బాగుండి బీజేపీ వ్యూహం విఫలమయింది. కాంగ్రెస్ మంచి మెజారిటీతో విజయం సాధించింది. సిద్ధరామయ్య ముఖ్యమంత్రి అయ్యారు. మతతత్వ ఉద్రిక్తతలను గణనీయంగా తగ్గించడంలో ఆయన ప్రభుత్వం సఫలమయిది. కర్ణాటక జనాభాలో ముస్లింలు 13 శాతం మేరకు ఉన్నారు. క్రైస్తవులు కూడా చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు. ఈ రెండు మైనారిటీ మత వర్గాల వారు మే 2023 నుంచి, అంతకు ముందు నెలలు, సంవత్సరాలలో కంటే నిశ్చిత భద్రతాభావంతో మనుగడ సాగిస్తున్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

కర్ణాటకలో కాంగ్రెస్‌ను అధికారానికి తీసుకువచ్చిన అంశాల్లో ముఖ్యమైనవి ఐదు హామీలు: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం; గృహిణులకు నగదు బదిలీలు; ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, అదనపు ఆహార ధాన్యాలు; విద్యావంతులు అయిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి. సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ హామీలను ఏ మేరకు నెరవేర్చింది? ఈ విషయమై సాధికారికమైన అధ్యయనాలు జరగలేదు. అయితే ఆ హామీ పథకాలు చెప్పుకోదగిన విధంగా విజయవంతమయ్యాయని, లక్షలాది కుటుంబాలకు సామాజిక భద్రత సమకూరిందని స్వతంత్ర పరిశీలకులు ఘంటాపథంగా సూచిస్తున్నారు.

మత సామరస్యం, లక్షిత సంక్షేమం అనేవి సిద్ధరామయ్య ప్రభుత్వ విజయాలు అనడంలో సందేహం లేదు. 31 నెలల కాంగ్రెస్ పాలన సాధించిన మరేవైనా విజయాల గురించి చెప్పడం అసాధ్యం కాకపోయినప్పటికీ, కష్టమే. పరిపాలనా పరమైన ఉదాసీనత, అసమర్థత ముఖ్యంగా రాష్ట్ర రాజధాని బెంగళూరులో కనిపిస్తున్నాయి. అధ్వానమైన రోడ్ల పరిస్థితులు, తరచూ ట్రాఫిక్ జామ్‌లు నగరవాసులకు నరకాన్ని చవి చూపిస్తున్నాయి. భారత్‌లో ఐటీ విప్లవానికి మారుపేరుగా ఉన్న బెంగళూరు నగరంలో ప్రగతి స్తంభించిపోయిందని, మౌలిక సదుపాయాలు క్షీణించిపోతున్నాయని జాతీయ, అంతర్జాతీయ మీడియాలో వ్యాసాలు అనేకం వెలువడ్డాయి. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతుండడంతో బెంగళూరు ఇన్‌చార్జి మంత్రి కూడా అయిన ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ అంతర్జాతీయ విమానాశ్రయమున్న నగర ఉత్తర ప్రాంతం, సాఫ్ట్‌వేర్, బయోటెక్ కంపెనీలు ఉన్న దక్షిణ ప్రాంతం మధ్య ఒక సొరంగ మార్గాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. దీనివల్ల ఇంజినీర్లు తదితర వృత్తి నిపుణులు, వైట్‌కాలర్ ఉద్యోగుల సులభ ప్రయాణాలకు సౌలభ్యమేర్పడడంతో పాటు నగర పౌరులకు ఇతోధిక మేలు జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి విశ్వసిస్తున్నారు. అయితే ప్రభుత్వ కార్యక్రమాలలో దేనినైనా ‘తెల్ల ఏనుగు’ (ప్రభుత్వానికి ఆర్థిక గుదిబండ, ప్రజలకు అల్ప ప్రయోజనమూ కలిగించేది) అని వర్ణించవలసింది ఏదైనా ఉంటే అది ఈ టన్నెల్ ప్రాజెక్టేనని చెప్పితీరాలి. రవాణా రంగ అగ్రగామి భారతీయ నిపుణులు భారత్ ఉద్దండులు అయిన రవాణా నిపుణులు బెంగళూరులోని సుప్రసిద్ధ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఉన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రతిపాదించిన సొరంగమార్గం ప్రణాళిక వివేకవంతమైనది కాదని, అది ఆచరణయోగ్యం కాదని ఆ నిపుణులు స్పష్టం చేశారు. నగర భూగర్భం చాలా సంక్లిష్టమైనది కావడంతో పాటు ప్రతిపాదిత సొరంగ మార్గం ప్రైవేట్ వాహనాల యజమానులకే ఎక్కువ అనుకూలంగా ఉన్నందున ఆ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టక పోవడమే మంచిదని వారు గట్టిగా చెప్పారు. నగర రవాణా సమస్యలకు సరైన పరిష్కారం సిటీ బస్సుల సంఖ్యను ఇతోధికంగా పెంచి ప్రస్తుతమున్న మెట్రో వ్యవస్థతో దానిని సమన్వయం చేయడమేనని ఐఐఎస్ నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రతిస్పందన ఏమిటి? ఆ నిపుణులతో చర్చించడం కాదు కదా. వారితో సమావేశమవడానికి సైతం ఉప ముఖ్యమంత్రి శివకుమార్ నిరాకరించారు. తాను ప్రతిపాదించిన ప్రాజెక్టును అమలుపరిచేందుకే ఆయన కృతనిశ్చయంతో ఉన్నారు. దానివల్ల ప్రభుత్వ ఖజానాపై చాలా భారం పడుతుందన్న వాస్తవాన్ని ఆయన పూర్తిగా ఉపేక్షిస్తున్నారు!



> శివకుమార్ రాజకీయాలలో ఆకాంక్షా తత్వం, తొందరపాటు స్పష్టంగా కనిపిస్తాయి. ఆత్మ విశ్వాసంతో ప్రశాంతంగా వ్యవహరించే రాజకీయ వేత్త అయిన సిద్ధరామయ్య తన పదవిని నిలబెట్టుకునేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం అసమర్థత మూలంగా కర్ణాటకలో ఆ పార్టీ సమస్యలు మరింతగా మిక్కుటమవుతున్నాయి.

శివకుమార్ రాజకీయాలలో ఆకాంక్షా తత్వం, తొందరపాటు స్పష్టంగా కనిపిస్తాయి. ఇదిలావుండగా ఆత్మ విశ్వాసంతో సదా ప్రశాంతంగా ఉండే రాజకీయ వేత్త అయిన సిద్ధరామయ్య తన పదవిని నిలబెట్టుకునేందుకే అధిక ప్రాధాన్యమిస్తున్నట్టుగా కనిపిస్తున్నది. ప్రజాబలం మెండుగా ఉన్న నాయకుడు ఆయన. కర్ణాటక చరిత్రలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న మొదటి ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య గణుతికెక్కారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య అధికార కుమ్ములాటలు పాలనా వ్యవహారాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. పాలనాదక్షులు అయిన కేబినెట్ మంత్రులు పలువురు ఉన్నప్పటికీ ప్రధాన నాయకుల మధ్య వివాదాల మూలంగా వారూ తమ తమ మంత్రిత్వ శాఖల విధులపై దృష్టిని కేంద్రీకరించలేక పోతున్నారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం అసమర్థత మూలంగా కర్ణాటకలో ఆ పార్టీ సమస్యలు మరింతగా మిక్కుటమవుతున్నాయి. కాంగ్రెస్‌లో అనేక అధికార కేంద్రాలు ఉండడమే ఇందుకు కారణం. కర్ణాటకకు చెందిన మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ అధ్యక్షుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ వివాదం పరిష్కారంలో పార్టీ హైకమాండ్ వైఖరిని నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగల స్థానంలో ఆయన ఉన్నారు. అయితే ఆయన సోనియా, రాహుల్ పట్ల అమిత గౌరవ విధేయతలతో వ్యవహరించే నాయకుడు. దీనికి తోడు ప్రియాంకగాంధీ కూడా కర్ణాటక వ్యవహారాలలో ఆసక్తి చూపుతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ కారణంగా ఏఐసీసీలో నాలుగు విభిన్న అధికార కేంద్రాలు ఉన్నాయి. సిద్ధరామయ్య, శివకుమార్‌ల మద్దతుదారులు ఆ నలుగురికీ తమ వాదనలు వినిపించవలసి ఉంటుంది. మరి రాష్ట్ర కాంగ్రెస్ సమస్యలు మరింతగా సంక్లిష్టమైపోవడంలో ఆశ్చర్యమేముంది?

స్థానిక దినపత్రికలలో వెలువడుతున్న వార్తలను పరిశీలిస్తే, కర్ణాటక ప్రస్తుత వర్తమాన అభ్యుదయానికి, భావి ప్రగతికి ఎంతో ముఖ్యమైన విషయాలకు తగు ప్రాధాన్యం లభించడమే లేదు. మీడియా శ్రద్ధాసక్తులు ఎంతకూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మధ్య నడుస్తున్న పదవీ వివాదం మీదే ఉంటున్నాయి. ఆ మాటకు వస్తే ఈ ఇద్దరు ప్రధాన నాయకులు తమ అధికార పెనుగులాటపై మినహా మరే ప్రజాసంబంధిత విషయమై రవ్వంత శ్రద్ధ చూపడం లేదని కొన్నిసార్లు అనిపిస్తున్నది. కర్ణాటక పురోగతి విషయమై సిద్ధరామయ్యకు ఒకప్పుడు ప్రగతిశీల దార్శనికత ఉండేది. ఇప్పుడు ఆయన పాలనలో అటువంటిదేమీ కనిపించడం లేదు. శివకుమార్ విషయానికి వస్తే ముఖ్యమంత్రి కావాలనే ఆరాటాన్ని నెరవేర్చుకోవడానికే ఆయన ప్రాధాన్యమిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి శద్ధ చూపుతున్న మరో ఏకైక విషయం– తాను ప్రతిపాదించిన బెంగళూరు సొరంగ మార్గం నిర్మాణమే.

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన మొదటి పదవీ కాలంలో సుస్థిర, సమర్థ పాలన సమకూర్చారు. అయితే ప్రస్తుత రెండో పదవీ కాలం, మొదటి పదవీ కాలానికి భిన్నంగా ఉన్నది. విధానపరమైన చొరవల కంటే రాజకీయాలకే సిద్ధరామయ్య ప్రాధాన్యమిస్తున్నారు. ఆయన ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు పెరుగుతున్నాయి. పార్టీలో అంతర్గత అనైక్యతతో సిద్ధరామయ్య నిర్ణయాత్మక నాయకత్వాన్ని అందించలేకపోతున్నారు. తాము అధికారమిచ్చిన పార్టీ పాలన సరైన రీతిలో లేదని భావించినప్పుడు ప్రతిపక్షాలు కలిసి పనిచేయాలని ప్రజలు కోరుకుంటారు. మే 2028లో కర్ణాటక అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో, బీజేపీ నేతృత్వంలో ప్రతిపక్షాలు విజయం సాధిస్తే జరిగేదేమిటి? బీజేపీ కూటమి ఏర్పాటు చేసే ఏ ప్రభుత్వమైనా పాలనాదక్షత లేనిదే అవుతుంది. పైగా మైనారిటీ మత వర్గాల శ్రేయస్సుకు దోహదం చేయని విధానాలనే అది అనుసరిస్తుందని నిశ్చయంగా చెప్పవచ్చు. అయితే తదుపరి అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండు సంవత్సరాలకు పైగా సమయమున్నది. కాంగ్రెస్ తన అంతర్గత వ్యవహారాలను చక్కదిద్దుకుని కన్నడ ప్రజలు కోరుకుంటున్న శ్రేయో పాలనను అందించేందుకు పూనుకోవాలి. మరి కర్ణాటకలో కాంగ్రెస్ ప్రస్థానం అటువంటి మేలు మలుపు తిరుగుతుందా అనేది పూర్తిగా మరో విషయం.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

కలమే కవిరాజు కరవాలం

“ఎల్లజగముల, ఎల్లవేళల/ ఎల్లవస్తువులందునన్
మంచి కనబడి మంచి నిలబడు/ మంచి కాలము వచ్చెడిన్”

నూరేళ్ల క్రితమే మంచి కాలాన్ని ఆకాంక్షించిన త్రిపురనేని రామస్వామి, కొన్ని తరాల తెలుగు సాంస్కృతిక జీవనంపై చెరగని ముద్రవేసిన కవి పండితుడు. కలాన్ని కరవాలంగా మలచి మతమౌఢ్యంపై విజయవంతమైన యుద్ధాన్ని నెరిపిన మహాజ్ఞాని.

బ్రాహ్మణులపై గాక బ్రాహ్మణవాదంపై పోరాడి ప్రత్యామ్నాయ సంస్కృతికి బాటలు వేసిన వ్యక్తి. తిరుపతి వేంకట కవుల్లో ఒకరైన చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిని గురువుగా ఎన్నుకొని ఆయనకు ప్రియశిష్యుడిగా మారిన త్రిపురనేని రామస్వామి, ఏనాడూ తన పేరు చివర కుల చిహ్నాన్ని జోడించుకోలేదు. ఆయన పేరు చివర ‘చౌదరి’ అనే తోకను జోడించింది ఆయన ప్రత్యర్థులే. ఇది తెలియని అమాయక అనుచరులు కూడా ఆయన్ని ‘త్రిపురనేని రామస్వామి చౌదరి’ గానే వ్యవహరిస్తున్నారు.

రాణాప్రతాప్, ఖూని, పల్నాటి పౌరుషం, సూత పురాణం, నరకము, అంపకము, భగవద్గీత లాంటి కావ్యాలు, నాటకాలతో పాటు, ‘ధూర్త మానవా’ అనే మకుటంతో ఒకటి, ‘గోపాల రాయా’ మకుటంతో ఒకటి, ‘చెన్నకేశవా’ మకుటంతో ఒకటి, ‘కుప్పుస్వామి శతకం’ ఒకటి... మొత్తం నాలుగు శతకాలు రాశారు.

1887 జనవరి 15న కృష్ణా జిల్లా అంగలూరు గ్రామంలో చలమయ్య, రామమ్మ దంపతులకు రామస్వామి జన్మించారు. 1943 జనవరి 16న తన 56వ ఏట కన్నుమూసిన ఈ ‘కవిరాజు’ గొప్ప సంస్కర్త, నాటకకర్త, కవి, స్వాతంత్ర్య సమరయోధుడు. పురాణేతిహాసాల గుట్టు రట్టు చేసిన వ్యక్తి. తన సాహిత్యకృషికి గాను దేశోద్ధారక కాశీనాథుని చేతుల మీదుగా 1929లో బెజవాడలో జరిగిన సభలో ‘కవిరాజు’ బిరుదును పొందాడు. 1942లో గుడివాడలో గజారోహణ చేయించి పుర ప్రజలు ఘన సన్మానం గావించారు. చిన్నప్పుడు గుడివాడలో బడికి వెళ్తూ మిఠాయి కొనుక్కున్నాడట. పక్కనే వున్న బ్రాహ్మణ కులానికి చెందిన బాలుడు అడగ్గా మరో పొట్లాం కొన్ని ఇవ్వబోగా “నీవు శూద్రుడవు నేను తినే ఆహారాన్ని తాకరాదు ఆ పొట్లాం అక్కడవుంచు నేను తీసుకుంటా”నన్నాడట. ఈ చిన్న సంఘటన ఆ వయస్సులోనే రామస్వామిపై తీవ్ర ప్రభావం చూపి కులాధిపత్య ధోరణిపై జీవితాంతం అలుపెరుగని పోరాటం చేయటానికి దారి తీసింది.



ఐర్లాండ్‌లోని డబ్లిన్‌కి వెళ్లి బార్–ఎట్–లా చదివాడు. అక్కడ కూడా పంచెకట్టు, తలపాగాతోనే విశ్వవిద్యాలయానికి వెళ్లేవాడట. ఐర్లాండులో 13ని దురదృష్టకరమైన సంఖ్యగా భావించి ఇళ్ల వరసకు కూడా 12 ఎ అని రాసేవారట. భోజనాల టేబుల్‌పై కూడా 13 మంది కలిసి కూర్చునేవారు కాదు. అలా చేస్తే ముందు భోజనం ముగించి లేచేవారు మరణిస్తారని అక్కడి ప్రజల విశ్వాసం. ఆనాడే కావాలని 13 నంబర్ రూంని ఎంచుకుని అందులో ఉండటం, 13వ వాడిగా భోజనం బల్ల దగ్గర కూర్చుని అందరికంటే ముందు లేచేవాడు.

తెనాలి సమీపంలోని కూచిపూడికి చెందిన చంద్రమతిని వివాహం చేసుకోవటంతో గుంటూరు జిల్లా ప్రముఖులు జాగర్లమూడి కుప్పుస్వామి, పాములపాటి కృష్ణయ్యల ఒత్తిడితో తన కార్యక్షేత్రాన్ని తెనాలికి మార్చాడు. అంతకుముందు రెండు సంవత్సరాలు విజయవాడలో ఉన్నారు. తెనాలి మున్సిపల్ ఛైర్మన్‌గా పిల్లలమర్రి ఆంజనేయులుపై గెలవటమే గాక, మరో రెండు పర్యాయాలు కూడా గెలిచారు. 1926లో ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్‌కి నండిపల్లి నరసింహారావుపై పోటీ చేసి గెలిచారు.

పెళ్లి చేయటానికి బ్రాహ్మణ పురోహితులే అక్కర్లేదని అనేకమంది బ్రాహ్మణేతర పురోహితుల్ని తయారు చేయటమేగాక ‘వివాహ విధి’ అనే పుస్తకాన్ని రాసి వారికి కరదీపికగా అందించారు. ఈనాటికీ కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బ్రాహ్మణేతర పురోహితులు పెళ్లిళ్లు చేస్తున్నారు. ‘రైతు’ అనే పేరిట పత్రిక నిర్వహించి రైతుల్ని చైతన్యపరచటానికి ప్రయత్నించారు. తన నివాసానికి ‘సూతాశ్రమం’ అని పేరు పెట్టి ‘సూతాశ్రమ గీతాల’ పేరుతో గీతాలు రాశారు.

వీరగంధము తెచ్చినారము/ వీరుడెవ్వరో తెల్పుడీ
తెలుగువారల వేడి నెత్తురు/ తుంగభద్రను గలిసినప్పుడు
దూరమందున్న సహ్యజ / కత్తినెత్తురు కడిగినప్పుడు
... లాంటి సుప్రసిద్ధ గీతాలు ఈ సూతాశ్రమ గీతాల్లోనివే.

గొప్ప సంస్కర్త, సామాజిక రుగ్మతలపై కలాన్ని కత్తిలా వాడి పోరాడిన ఈయన కేవలం 56 సంవత్సరాలు మాత్రమే జీవించటం తెలుగువారి దురదృష్టం.

మతములె పుట్టకున్న యెడ/ మారణ కర్మములిన్ని సాగునే
అని ఆక్షేపించి...
“మలమల మాడు పొట్ట తెగ/ మాసిన బట్ట కలంతపెట్టగా
విలవిల యేడ్చుచున్న నిరుపేదకు / జాలిని” చూపటం ద్వారా ఈ మహాశయుణ్ణి గుర్తుపెట్టుకుందాం.

• సి. సృజన
ప్రిన్సిపాల్, ఎన్.ఇ.ఎం. హైస్కూల్, యడ్లపాడు

(జనవరి 15: త్రిపురనేని రామస్వామి జయంతి)

సామాజిక సేవాతత్పరుడు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన పసుపులేటి బ్రహ్మయ్య జీవితం స్ఫూర్తిదాయకమైనది. రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలం, పొత్తపి గ్రామంలో జనవరి 13, 1956న జన్మించిన బ్రహ్మయ్య, గ్రాడ్యుయేషన్ పూర్తయి కడపలోని సవాని అనే ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించారు. పులివెందుల నియోజకవర్గంలో ఆజ్ బెస్టాస్ మైన్స్ (రాతినార)ను లీజుకు తీసుకున్నారు. కడప సమీపంలోని భాకరాపేట వద్ద పల్వరైజింగ్ మిల్లును ఏర్పాటు చేశారు. అదే సమయంలో ఆంధ్రా ఆజ్ బెస్టాస్ పేరుతో ఒక వ్యాపార సామ్రాజ్యాన్ని నెలకొల్పి వందలాది మందికి ఉపాధి కల్పించారు. స్వయంకృషితో పైకి వచ్చిన బ్రహ్మయ్య పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి. దేవాలయాలకు, పాఠశాలలకు, పేద విద్యార్థుల చదువులకు, పెళ్లిళ్లకూ, ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో పసుపులేటి ట్రస్ట్ ద్వారా లక్షలాది రూపాయలు విరాళంగా ఇచ్చేవారు. ఈ సామాజిక సేవాతత్పరతను గుర్తించి 1993లో రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ‘ఉత్తమ జాతీయ సేవారత్న’ పురస్కారంతో బ్రహ్మయ్యను సత్కరించారు. టీడీపీ అధ్యక్షులు ఎన్‌టి రామారావు 1994లో బ్రహ్మయ్యకు రాజంపేట శాసనసభ టికెట్ కేటాయించారు. బ్రహ్మయ్య గెలవగా, మంత్రివర్గంలో స్థానం కల్పించారు. ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజలు చెప్పుకుంటారు. ‘జన్మభూమి’ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అత్యుత్తమంగా అమలు చేశారు బ్రహ్మయ్య. అదేవిధంగా 2003లో చంద్రబాబు ‘నీరు–మీరు’ పురస్కారంతో బ్రహ్మయ్యను సత్కరించారు.

– కైలసాని శివప్రసాద్

(నేడు పసుపులేటి బ్రహ్మయ్య జయంతి)

నిరసన నేరమైతే ప్రజాస్వామ్యం పతనమే!

దేశంలో నిరసనోద్యమాలను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం భారీ కసరత్తు మొదలుపెట్టింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జరిగిన నిరసనోద్యమాలు, కారణాలు, సాధించిన ఫలితాలు, వాటికి నాయకత్వం వహించిన వారి వ్యక్తిగత ప్రయోజనాలు తదితర అంశాలపై అధ్యయనం చేసి, ఒక సమగ్ర నివేదికను అందించే పనిని ‘బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్’ (BPR&D)కు అప్పగించారు. మరీ ముఖ్యంగా, 1974 తరువాత సాగిన ఉద్యమాల మీద లోతైన విశ్లేషణ జరపాలని కేంద్రం కోరింది. ఇందుకోసం, అన్ని రాష్ట్రాలూ తమవద్ద ఉన్న రికార్డులను పంపాలని లేఖలు రాసింది. భవిష్యత్ ఆందోళనల నివారణకు ఒక ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (SOP) రూపొందించాలని కూడా కేంద్రం భావిస్తున్నది. ఈ ప్రక్రియ పూర్తి అయితే దేశంలో నిరసనలు, ఆందోళనల్ని నిషేధిస్తూ ఒక బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశమూ ఉన్నది. అది ఆమోదం పొంది చట్టంగా కూడా మారవచ్చు.

ప్రజాస్వామిక వ్యవస్థలో సమ్మెలు, ఆందోళనల్ని నియంత్రించే బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది గానీ, వాటిని నిర్మూలించే అధికారం ఉండదు. నియంత్రణకూ, నిర్మూలనకూ మధ్య ప్రజాస్వామిక అవగాహనలో చాలా వ్యత్యాసం ఉంది. అవి రెండూ పరస్పర వ్యతిరేక అంశాలు. కార్మికులకు సమ్మె చేసే హక్కు, ప్రజలకు నిరసన వ్యక్తం చేసే హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం. వాటిని తొలగిస్తే ఆ ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డు మీద హత్య చేసినట్టే. వ్యక్తులకు ఉండే భావప్రకటన స్వేచ్ఛ సమూహ స్థాయిలో నిరసన స్వేచ్ఛగా మారుతుంది. అది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అనడం కూడా సరికాదు; ఆ పునాదుల మీదనే రాజ్యాంగం అవతరించింది. ప్రజాస్వామ్యంలో ఎన్నికలంటేనే నిరసన హక్కు. ఆ విలువలను పరిరక్షించడానికే ఐదేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించాలనే నియమం రూపొందింది. అధికారంలో ఉన్న ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపే అవకాశంతోపాటు, నిరసనతో గద్దె దించే అవకాశాన్ని కూడా ఎన్నికలు ప్రజలకు ఇస్తాయి. వీటిల్లో మొదటిదానికన్నా రెండోదే కీలకం. సమ్మెలు, నిరసనలు, ఉద్యమాల ద్వారా ప్రజలు తమ కోర్కెలను పాలకుల దృష్టి తెస్తారు. తద్వారా విధానాలను సరిదిద్దుకునే, కొత్త వాగ్దానాలను రూపొందించుకునే అవకాశం అధికార పార్టీకే కాక, ఇతర రాజకీయ పార్టీలకు కూడా కలుగుతుంది. ఇప్పుడు ఈ మొత్తం ప్రక్రియను నిరోధించే పనిలో కేంద్ర ప్రభుత్వం నిమగ్నమైంది. సంఘ పరివార్‌కూ, దాని రాజకీయ వేదిక అయిన భారతీయ జనతా పార్టీకీ– రాజకీయాల్లో గాంధీజీ, ప్రభుత్వ నిర్వహణలో రాజ్యాంగం అంటే అస్సలు పడదు. ఆ విషయాన్ని వాళ్ళేమీ దాచుకోరు. మొదటి నుంచీ బాహాటంగానే చెపుతూ వస్తున్నారు.

> సమ్మెలు, నిరసనలు, ఉద్యమాల ద్వారా ప్రజలు తమ కోర్కెలను పాలకుల దృష్టికి తెస్తారు. తద్వారా తమ విధానాలను సరిదిద్దుకునే, కొత్త వాగ్దానాలను రూపొందించుకునే అవకాశం అధికార పార్టీకేకాక, ఇతర రాజకీయ పార్టీలకు కూడా కలుగుతుంది. ఇప్పుడు ఈ మొత్తం ప్రక్రియను నిరోధించే పనిలో కేంద్ర ప్రభుత్వం నిమగ్నమైంది. 1974 తరువాత సాగిన ఉద్యమాల మీద లోతైన విశ్లేషణ జరపాలని కేంద్రం కోరింది. ప్రజాస్వామ్యంలో నిరసనలను నిర్మూలించేందుకు చేయబోయే చట్టానికిది ముందస్తు ప్రణాళికా?!



రాజ్యాంగ రచన సాగుతున్న కాలంలోనే నిజాం సంస్థానంలోని తెలంగాణలో రైతులు సాయుధులై స్థానిక జాగీర్దారులతో హోరాహోరీగా పోరాడుతున్నారు. అలాంటి పోరాటాలను నిషేధించాలని రాజ్యాంగసభ భావించలేదు. అలాంటి పోరాటాలు చేయాల్సిన అవసరాన్ని కల్పించిన రాజరిక వ్యవస్థను రద్దు చేయాలనుకుంది. భూస్వామ్య వ్యవస్థను నియంత్రించాలనుకుంది. రైతులు, వ్యవసాయ కూలీల హక్కులకు రక్షణ కల్పించాలనుకుంది. కుల వివక్షను శిక్షించాలనుకుంది. ఈ ఆదర్శాలకు అనుగుణంగానే తరువాతి కాలంలో అనేక చట్టాలు వచ్చాయి. 1990ల్లో నూతన ఆర్థిక విధానాలు ప్రవేశించక ముందు ప్రభుత్వాలు చేసిన ప్రజానుకూల చట్టాలన్నీ ప్రజాందోళనలతో సాధించుకున్నవే. కార్మిక హక్కుల చట్టాలు, అటవీ భూముల మీద ఆదివాసులకు హక్కు కల్పించే చట్టాలు, భూపరిమితి చట్టాలు సమస్తం ప్రజాందోళనలకు తలొగ్గి వచ్చినవే. ఇందులో కమ్యూనిస్టు పార్టీలు నిర్వహించిన పాత్ర కూడా మహత్తరమైనది. ‘ఏ చట్టం ఏ ఉద్యమ ఫలితంగా వచ్చింది’ అనేదాన్ని వివరిస్తూ ఒక పట్టిక తయారు చేయవచ్చు.


ఇటీవలి కాలంలోనే పలు ఉదాహరణలు ఉన్నాయి. ‘ఉన్నావ్’ అత్యాచారం కేసులో జైలు శిక్షను అనుభవిస్తున్న బీజేపీ నేత కుల్‌దీప్‌సింగ్ సెంగార్‌ను విడుదల చేయించుకోడానికి ఢిల్లీ పెద్దలు చేసిన కృషి ఇటీవల ఫలించింది. కానీ, దానిని నిరసిస్తూ మహిళా, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. బాధితురాలి పక్షాన గట్టిగా నిలిచాయి. ‘ప్రభుత్వ పెద్దలు దిగి వచ్చారు’ అనడం కన్నా ‘ప్రజాందోళనలు వాళ్ళను దిగి వచ్చేలా చేశాయి’ అనడం సబబు. అలాగే, మైనింగ్ కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆరావళి పర్వతశ్రేణుల ఎత్తును వందమీటర్లుగా కొత్త నిర్వచనం ఇవ్వడం కూడా వివాదంగా మారింది. ఈ నిర్వచనం సుప్రీంకోర్టు ఆమోదాన్ని పొందినా సరే దానికి వ్యతిరేకంగా ప్రజాందోళన సాగింది. మరోసారి ప్రభుత్వ పెద్దలు దిగి రావలసి వచ్చింది. రైతు వ్యతిరేక చట్టాల ఉపసంహరణ సహా గతంలోనూ మరి కొన్ని ఉదాహరణలు ఉన్నాయి.

ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ సాగించింది నిస్సందేహంగా నియంతృత్వమే. అయితే, ఇప్పుడు మనం చూస్తున్నది మతతత్వ నియంతృత్వం. ప్రజల్నీ, ప్రజాస్వామిక హక్కుల్నీ నియంతృత్వం క్రూరంగా అణిచివేస్తున్నది. మతతత్వ నియంతృత్వం అంతకన్నా నాలుగు అడుగులు ముందుకేసి, ప్రజల్ని మతప్రాతిపదికన చీల్చి మెజారిటీ సమూహాన్ని మైనారిటీ సమూహం మీదికి ఉసిగొల్పుతున్నది. నియంతృత్వం సరళమైనది. ప్రజలందరూ ఏకం అవుతారు కనుక దాన్ని ఎదుర్కోవడం సులువు. మతతత్వ నియంతృత్వం సంక్లిష్టమైనది. ప్రజల్లో అది తెచ్చిన కృత్రిమ చీలిక ఉంటుంది కనుక దాన్ని ఎదుర్కోవడానికి అదనపు ఉపాయాలు అవసరం అవుతాయి.

2014 తరువాత ప్రజాస్వామిక విలువలు మరింత గడ్డుస్థితిని ఎదుర్కొంటున్నాయి. భారత కరెన్సీ మీద గాంధీ బొమ్మ ఉంటుందిగానీ, భారత ప్రభుత్వ విధానాల్లో గాంధీ ఆలోచనలు ఉండవు. పైగా, అనుక్షణం గాంధీ ఆలోచనల్ని విమర్శించే ప్రకటనలే చేస్తుంటారు. అంతకుముందు వరకు ప్రజా నిరసనల్ని ప్రజాస్వామ్య ఒత్తిడి సాధనంగా భావించే ఆలోచనావిధానం ఉండేది. ఇప్పుడు దాన్ని పాలనకు ముప్పుగా, దేశభద్రతా సమస్యగా చిత్రీకరిస్తున్నారు. గతంలో విభిన్న చట్టాల మీద ప్రజాభిప్రాయాన్ని రాజ్యాంగ హక్కుగా చూసేవారు. ఇప్పుడు దాన్ని ప్రజాక్రమశిక్షణ రాహిత్యంగా చూస్తున్నారు. దేశ భద్రతకు ముప్పు అంటున్నారు. గతంలో కార్మికుల సమ్మె హక్కును సామూహిక చర్చగా గుర్తించేవారు. ఇప్పుడు ఆర్థిక నష్టం కలిగించే చర్యగా ముద్ర వేస్తున్నారు. అప్పట్లో ఆందోళనలు జరిగితే చర్చలకు పిలిచేవారు, ప్రత్యేక కమిటీలను నియమించి, ఆ కమిటీల సిఫార్సుల మేరకు అవసరమైతే వెనక్కు తగ్గేవారు. ఇప్పుడు నిరసనకారుల మీద ఎదురుదాడికి దిగుతున్నారు, వారికి నాయకత్వం వహించే వారిని అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అన్నింటికన్నా, మౌనంగా ఉండిపోవడం ఇప్పుడు గొప్ప ఉపాయంగా మారిపోయింది. మణిపూర్ అల్లర్ల మీద ప్రధాని ప్రతిస్పందన ఏమిటో చూశాం! ఇంతకుముందు దేశానికి ముప్పు సరిహద్దులకు ఆవలినుంచి ఉందనేవారు, ఇప్పుడు ముప్పు అంతర్గతంగా ఉందంటున్నారు. ప్రజాస్వామ్య పతనం 2014కు ముందు ఆ తరువాత అని బేరీజు వేసుకుంటే ముంచుకొస్తున్న ప్రమాదం అర్థం అవుతుంది, ఏం చేయాలో కూడా బోధపడుతుంది.



■ డానీ





చెరుకుపల్లి : తూర్పుపాలెంలో 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన కోడి పందేల బరులు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు నారాయణ, రవికుమార్, ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, కలెక్టర్ కృతికా శుక్లా

చెత్త పన్ను వేశారు.. చెత్తను వదిలేశారు

- గత ప్రభుత్వంలో నిధులన్నీ దారిమళ్లించారు : మంత్రి నారాయణ
- పిడుగురాళ్లలో రూ.300కోట్ల పనులు ప్రారంభం, శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రి రవికుమార్, ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని, జంగా

పిడుగురాళ్ల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధులు కూడా గత ప్రభుత్వం పక్కదారి పట్టించి.. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని రాష్ట్ర పుర పాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ధ్వజమెత్తారు. సోమవారం గురజాల నియోజకవర్గంలోని (మిగతా 7వ పేజీలో)



మహిళా సాధికారతే లక్ష్యం

- మంత్రి నాదెండ్ల మనోహర్
- సరస్ మేళా సందర్శన

పంచ భూతాలను అవసరం మేరకే వాడాలి

- గణపతి సచ్చిదానంద స్వామి

భారత సంస్కృతిని భావితరాలకు అందించాలి

- బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్
- తురుమెళ్లలో బ్యాక్ టు రూట్స్ కార్యక్రమం

7

కత్తికట్టి కాలు దువ్వేందుకు కోడి పుంజులు సిద్ధమైతే.. పందెం కట్టేందుకు నోట్లు కట్టలు తెంచుకుంటున్నాయి. సంక్రాంతి పండగ సందర్భం గా.. కేవలం మూడు రోజుల్లోనే రూ.100 కోట్లు చేతులు మారేందుకు బరులు ముస్తాబయ్యాయి. బోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో అధికార యంత్రాంగం కళ్లు మూసుకునేందుకు.. అనధికారికంగా నిర్ణయం తీసుకోవడంతో.. చెరుకుపల్లి మండలం తూర్పుపాలెంలోనే 30 ఎకరాల విస్తీర్ణంలో ఒక వీఐపీ బరి, ఆరు మామూలు బరులు కొలువు దీరాయి. అనుబంధంగా పేకాట గుడారాలు కూడా వెలిశాయి. మంగళవారం నుంచి కోడి పందేలకు శ్రీకారం చుట్టినట్లు..నిర్వాహకులు ఇప్పటికే ప్రకటించారు.

బరులతో హోరెత్తుతున్న తీర ప్రాంతం

పందెం కోడి.. అంతా రెడీ!

- హైటెక్ హంగులతో భారీగా ఏర్పాట్లు
- రూ.కోట్లలో చేతులు మారేందుకు సిద్ధం
- ఐదు పందేలు కొడితే..బుల్లెట్ ఫ్రీ..
- మూడు రోజులు అధికారుల కళ్లకు గంతలు
- తెలుగు రాష్ట్రాల నుంచి పందేం రాయుళ్ల రాక

రేపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): తీర ప్రాంతం హోరెత్తుతోంది. కోడిపందెం రాయుళ్లతో కళకళలా డుతోంది. హైటెక్ హంగులతో కొ లువుదీరిన బరులు.. ఐపీఎల్ ఏర్పాట్లను తలపిస్తున్నాయి. పందెంలో పుంజు పడితే.. రూ.కోట్లలోనే చేతులు మారనున్నాయి. గెలిచిన వారికి వినోదం.. ఓడిన వారికి విషాదంగా ఈ జూదం నిలవనుంది. తీర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వీఐపీ బరిలో రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలు, సాధారణ బరిలో రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు కోడి పందేలు వేసుకునే విధంగా ఏర్పాట్లు (మిగతా 6వ పేజీలో)



రేపల్లె : తూర్పుపాలెంలో సిద్ధం చేసిన వీఐపీ కోడిపందేల బరి

నా చావుకు రెండో భార్య, న్యాయవాది కారణం

సెల్ఫీ వీడియో స్టేటస్‌లో పెట్టి వ్యక్తి ఆత్మహత్య

గుంటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తన చావుకు తన రెండో భార్య వెంకట రమణ, ఆమె కూతురు సరిత, ఓ న్యాయవాది కారణమంటూ.. జిట్టిపోయిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి సెల్ఫీ వీడియో తీసుకొని దానిని వాట్సాప్ స్టేటస్ పెట్టాడు. అనంతరం అడవి తక్కెళ్ళపాడు టిడ్కో ఇంటిలో ఫ్యానుకు ఉరేసుకుని.. ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడి మొదటి భార్య కుమారుడు మణికంఠ సాయి ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీ సులు కేసు నమోదు చేశారు. ఆస్తి తగాదాల విషయంలో తన తండ్రిపై కేసులు పెట్టి.. రెండో భార్య వెంకటరమణ, ఆమె తరఫున న్యాయవాది డబ్బు కోసం డిమాండ్ చేశారని మణికంఠ సాయి ఫిర్యాదులో పేర్కొన్నా డు. దీంతో ఒత్తిడి తట్టుకోలేక తన తండ్రి చనిపోయాడని తెలిపాడు.

ఆ అధికారి మాకొద్దు



- వ్యవసాయాధికారికి వింత అనుభవం
- ఆయన రాకను వ్యతిరేకిస్తున్న ప్రజాప్రతినిధులు
- మితిమీరిన హస్తలాఘవమే కారణం!

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

బాపట్ల జిల్లా వ్యవసాయాధికారి పోస్టు ఖాళీగా ఉంది. ఒక ఏడీఏకి ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ పోస్టులోకి వెళ్లేందుకు అంతకంటే పెద్ద స్థాయి కలిగిన ఒక అధికారి ప్రయత్నం చేశారు. కానీ, ఆ జిల్లా ప్రజా ప్రతి నిధులు అందుకు ససేమిరా అన్నారు. ఇలా మిగిలిన జిల్లాల్లో కూడా ఖాళీలు ఉన్నప్పటికీ ఎవరూ సదరు అధికారి రాకను ఇష్ట పడటం లేదు. దీనిపై కమిషనర్ కార్యాలయం ఆరా తీయగా.. విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. గుంటూరులో పనిచేసిన అతి తక్కువ సమయంలో మితి మీరిన హస్త లాఘవమే ఆయన రాకను అడ్డుకుంటున్నట్లు తేలింది. గతంలో ఏ అధికారి మీద రానన్ని ఆరోపణలు ఈ అధికారి మీద వచ్చినట్లు తెలుస్తోంది. అత్యంత వివాదాస్పదంగా పనిచేశారని చాలామంది చెబుతున్నారు. కమి షనర్ కార్యాలయం కూడా కొన్ని ఆరోపణలపై విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

అంతా డబుల్

గుంటూరు జిల్లాలో కొంతకాలం ఒక అధికారి పని చేశారు. అంతకు మునుపు ఒక పని చేయడానికి ఒక రూపాయి దక్షిణగా తీసుకుంటే సదరు అధికారి వచ్చాక రే ట్లు ఆసాంతం ఆకాశాన్ని అంటాయి. ఏ చిన్న పనయినా.. రెట్టింపు ఇవ్వాల్సిందే అన్న నిబంధన పెట్టటంతో అప్పట్లోనే పెద్ద ఎత్తున దుమారం రేగింది. ఈ వ్యవహారంలోనే శాఖలో పనిచేస్తున్న మిగిలిన అధి కారులతో ఆయనకు విభేదాలు పొడచూపినట్లు తెలుస్తోంది.

స్టాప్ సెల్ ఇవ్వొద్దంటే..

కొద్ది రోజుల క్రితం వ్యవసాయ శాఖ భారీగా తనిఖీలు చేపట్టింది. ఖరీఫ్ ఆరంభంలో జరిగిన ఈ తనిఖీల్లో కూడా అధికారికి లాభం చేకూరినట్లు పైఅధికారులకు ఫిర్యాదు వెళ్లింది. ఒక సంస్థకు సంబంధించిన తనిఖీల్లో అప్పట్లో భారీ లోటుపాట్లు గుర్తించారు. మిగిలిన అధికారులు చిన్న లోటుపాట్లు ఉన్నా.. చర్యలు తీసుకున్నారు. కానీ, సదరు అధికారి మాత్రం భారీ లోటుపాట్లు ఉన్నప్పటికీ స్టాప్‌సేల్ ఇవ్వకుండా మిన్నకున్నట్లు తేలింది. ఇందుకు సదరు వ్యాపారిని రూ.2 లక్షలు డిమాండ్ చేయడంతో.. మార్కెట్‌లో చర్చ జరిగింది. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా.. భావించిన ఈ వ్యవహారంలో మరిన్ని అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది.

బయో లైసెన్స్.. భలే లాభం

బయో ఉత్పత్తులకు లైసెన్స్ ఇచ్చేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లైసెన్సు ఇచ్చే ముందు ఆ సంస్థను తనిఖీ చేయాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బయో ఉత్పత్తులు తయారు చేసే మిషనరీ ఉందో లేదో తనిఖీ చేసి లైసెన్స్ మంజూరు చేయాలి. సదరు అధికారి ఒకొక్కక్కరి వద్ద సుమారు రూ.లక్ష వరకు తీసుకొని ఇష్టానుసారంగా లైసెన్స్ మంజూరు చేశారు. గుంటూరు పరిధిలో 15 మందికిపైగా సరైన నిబంధనలు పాటించకుండానే బయో లైసెన్స్‌లు పొందినట్లు సమాచారం.

జీఎంసీ కమిషనర్‌గా మయూర్ అశోక్



కె.మయూర్ అశోక్, సంజనా, శ్రీనివాసులు


- 17న బాధ్యతల స్వీకరణ
- జేసీలుగా సంజనా, శ్రీనివాసులు
- నరసరావుపేట, మార్కాపురానికి బదిలీ

గుంటూరు కార్పొరేషన్, నరసరావుపేట, తెనాలి అర్బన్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల బదిలీలు, పదోన్నతులు చేపడుతూ.. సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో అధికారులకు స్థాన చలనం కలిగింది. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులను కొత్తగా ఏర్పడ్డ మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించింది. ఆయన స్థానంలో నూతన కమిషనర్‌గా విశాఖపట్నం జేసీ కె.మయూర్ అశోక్ బదిలీపై వచ్చారు. ఈయన 2019 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన అధికారి. తొలుత తెనాలి సబ్ కలెక్టర్, విజయనగరం జేసీ, రెండేళ్ల నుంచి విశాఖపట్నం జేసీగా పనిచేస్తున్నారు. ముక్కుసూటిగా పనిచేస్తారని ఆయనకు పేరుంది. అవినీతి రహిత అధికారిగా పేరున్న అశోక్ ఈ నెల 17న గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. జీఎంసీ కమిషనర్‌గా ఉన్న పులి శ్రీనివాసులు రెవెన్యూ సర్వీస్ అధికారి కావడంతో భూ విషయాల్లో ఆయనకు స్పష్టమైన అవగాహన ఉంది. దీంతో కొత్తగా ఏర్పడ్డ మార్కాపురం జిల్లాకు జేసీగా ఆయనను నియమించారు.

పల్నాడు జేసీగా వి.సంజనా సింహ

పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా వి.సంజనా సింహ నియమితులయ్యారు. 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సంజనా సింహ గుంటూరు జిల్లా లోని తెనాలి రెవెన్యూ డివిజన్ సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తూ ఇక్కడికి పదోన్నతిపై జేసీగా బదిలీ అయ్యారు. ఇక్కడ జేసీగా పని చేస్తూ సూరజ్ ధనుంజయ్ నవంబరు 13న బదిలీ అయ్యారు. జేసీ బాధ్యతలను కూడా కలెక్టర్ కృతికా శుక్లా నిర్వహిస్తున్నారు. జిల్లాకు మూడో జేసీగా సంజనా సింహ బాధ్యతలు స్వీకరించనున్నారు. సంజనా సింహ నెల్లూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా, విద్యుత్ శాఖ అసిస్టెంట్ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన యూపీఎస్సీ 2021 పరీక్షల్లో ఆలిండియా 37వ ర్యాంకు సాధించారు.

తగ్గేదేలే!



డైరెక్టర్ చెప్పినా వసూళ్లు ఆపని సిబ్బంది

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో మార్కెటింగ్ సిబ్బంది చేతివాటం మానలేదు. రైతులను ఇబ్బంది పెడితే సస్పెండ్ చేస్తానని డైరెక్టర్ హెచ్చరించినా కొందరు సిబ్బందిలో మార్పు రాలేదు. ఫలితంగా రైతులు అవే ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకొస్తే.. క్వింటాల్‌కు రూ.20 చెల్లిస్తేనే లోపలికి వెళ్ల లేని పరిస్థితి నెలకొంది. గుంటూరు పరిసర ప్రాంతాల్లోని అన్ని సీసీఐ కేంద్రాల్లో ఇదే వ్యవహారం కొనసాగుతోంది. పత్తి రైతులు జరుగుతున్న ఈ తంతు గురించి నిర్భయంగా బయటకు చెబుతున్నారు.

- కొన్ని సీసీఐ కేంద్రాల్లో అదే తంతు
- క్వింటాల్‌కు రూ.20 ఇవ్వకపోతే వేలి ముద్రపడదు

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

సీఎం, కపాస్ కిసాన్ యాప్‌ల ద్వారా సీసీఐ పత్తి కొనుగోలు చేస్తుంది. సదరు యాప్‌ల్లో రైతుల వివరాలు పరిశీలించి, వేలి ముద్రలు తీసుకునే బాధ్యతలు మార్కెటింగ్ సిబ్బంది నిర్వర్తిస్తున్నారు. రైతులు మార్కెటింగ్ సిబ్బంది వద్ద వేలి



ముద్రలు వేస్తేనే మిగిలిన ప్రక్రియ ముందుకు సాగుతుంది. ఇది అదనుగా తీసుకుంటున్న సిబ్బంది క్వింటాల్‌కు రూ. 20 ఇస్తేనే వేలి ముద్రలు వేయిస్తున్నారు. ఒక రైతు 30 క్వింటాళ్ల పత్తిని తీసుకు వస్తే రూ.600 స్పాట్‌లో చెల్లించాల్సి ఉంది.

సామాన్య వ్యవహారం కాదు

జిన్నింగ్ మిల్లులు ఎక్కువ భాగం గుంటూరులోనే ఉన్నాయి. మిగిలిన జిల్లాల పత్తిని కూడా ఇక్కడే సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తారు. ఇప్పటి వరకు గుంటూరు జిల్లాలో 35,793, ఎన్టీఆర్ జిల్లాలో 3,67,661, పల్నాడు జిల్లాలో 2,70,994 క్వింటాళ్ల పత్తిని (మిగతా 6వ పేజీలో)



భోగి మంటలు వేస్తున్న మంత్రి మనోహర్

సంక్రాంతి సంబరాల్లో మంత్రి మనోహర్

తెనాలి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి వేడుకలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలిలో ప్రారంభించారు. తన కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులతో కలసి భోగి మంటలు వేశారు. సంక్రాంతి ముగ్గులు, చిన్నారుల నృత్యాలు, గంగిరెద్దుల సందడి మధ్య ఉత్సవాలను నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.



డాల్‌మిల్లులో పరిశీలిస్తున్న క్లూస్ టీం

తెనాలిలో దొంగల హల్‌చల్

ఒకే రోజు ఆరుచోట్ల వరుస దొంగతనాలు

తెనాలి క్రైం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెనాలిలో దొంగలు హల్‌చల్ చేశారు. ఒకేరోజు ఆరుచోట్ల దొంతనాలకు పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు. ఆదివారం రాత్రి ఆటోనగర్‌లో రెండు చోట్ల, మారీసుపేటలో ఓ బ్యాంకు దోపిడి, చెంచుపేటలో ఒక వైన్‌షాపు, బాలాజీరావుపేట రెండు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి టీచర్స్ కాలనీలో ఏసీ మెకానిక్ హత్య పట్టణంలో సంచలనం కలిగించగా.. రాత్రి పట్టణంలో జరిగిన వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోనగర్‌లో ఓ స్టీల్ దుకాణం తాళాలు పగులగొట్టి రూ.35 వేల నగదు దోచుకోగా, అక్కడే మరో డాల్‌మిల్ షట్టర్ తొలగించి నగదు కోసం అక్కడి గదుల్లో చిందరవందర చేసినా ఎలాంటి నగదు లభించలేదు. మారీసుపేటలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గ్రిల్స్ తాళాలు తొలగించిన ఇద్దరు దొంగలు చోరీకి ప్రయత్నించినా వారికి ఏమీ లభించలేదు. ఈ చోరీ దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఒక వైన్‌షాపులో ఎలాంటి నగదు లభించకపోగా మరో వైన్‌షాపులో మాత్రం రూ.10 వేలు నగదు, కొన్ని మద్యం బాటిళ్లు తీసుకుని పరారయ్యారు. బాలాజీరావుపేటలో రెండు షాపుల షట్టర్లు తొలగించారు. ఇలా పట్టణంలో దొంగలు, నేరగాళ్లు విజృంభిస్తుంటే పోలీసుల నిఘా కునుకు తీస్తుందా అన్న అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

సంతృప్తిలో 8వ స్థానం



- శాఖల సేవలపై 69.2శాతం సానుకూల స్పందన
- మెరుగుపడాలని సీఎం ఆదేశాలు

గుంటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల స్పందనలో గుంటూరు జిల్లాకు ఎనిమిదో ర్యాంకు లభించింది. ఐవీఆర్ఎస్ సర్వేలో 69.2 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయగా.. 30.8 శాతం మంది అసంతృప్తి కనబరిచారు. కొన్ని అంశాల్లో గుంటూరు జిల్లా టాప్ 1 నుంచి 5లో నిలిచింది. అయితే ఓవరాల్ స్కోర్ వచ్చేసరికి ఎనిమిదో స్థానంతో సంతృప్తి పడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో సర్వీసు డెలివరీ మరింత మెరుగుపడాలని సీఎం చంద్రబాబునాయుడు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఎక్కడెక్కడ అయితే వెనకబడి ఉన్నారో వాటిపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.

పింఛన్ల పంపిణీ, అధికారుల నడవడికపై 90.8 శాతం మంది పాజిటివ్ ఫీడ్ బ్యాక్‌తో గుంటూరు ప్రథమ స్థానంలో నిలిచింది. దీపం-2 విషయంలో గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రవర్తన, అధిక మొత్తంలో నగదు డిమాండ్ చేయడంపై 72.4 శాతంతో ఐదో స్థానంలో నిలిచింది. ఆర్టీసీ బస్సు సేవల్లో సిబ్బంది ప్రవర్తన, భద్రత, బస్టాండ్లలో పరిశుభ్రత, వెయిటింగ్, సీటింగ్, నీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణపై.. తొలి ఐదు స్థానాల్లో గుంటూరుకు చోటు దక్కలేదు. రేషన్ పంపిణీపై 78.8 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తపరచడంతో గుంటూరుకు ఐదో ర్యాంకు లభించింది. పంచాయతీ సర్వీసులకు సంబంధించి డోర్ టు డోర్ కలెక్షన్‌లో గుంటూరు 72.7 శాతంతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆసుపత్రుల సేవలపై.. డాక్టర్ల అందుబాటు, ఉచిత ఔషధాలు, అవినీతి, పరిశుభ్రతపై టాప్-5లో గుంటూరుకు చోటు లభించలేదు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిర్వహణపై గుంటూరు టాప్-5లో లేకుండా పోయింది. దేవాలయాల్లో దర్శనాలు, సదుపాయాలు, ప్రసాదం నాణ్యత, పరిశుభ్రత విషయంలోనూ జిల్లా వెనుకబడింది. పట్టణ ప్రాంతాల్లో నిత్యం చెత్త, చెదారం సేకరణ, చెత్తకుండీల క్లీనింగ్, డ్రెయినేజీ, ప్రజా మరుగుదొడ్ల శుభ్రత విషయంలోనూ గుంటూరు వెనకబడింది. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వోల్టేజీ సమస్యలు, సిబ్బంది అందుబాటులో ఉండటంపై 69.3 శాతం సానుకూల స్పందనతో నాలుగో స్థానంలో జిల్లా నిలిచింది. గంజాయి, డ్రగ్స్ నియంత్రణలోనూ ఆశించిన స్కోర్ రాలేదు. మహిళలపై అఘాయిత్యాల నియంత్రణలోనూ ఇదే పరిస్థితి. రిజిస్ట్రేషన్ సేవల విషయంలో గుంటూరుకు 70.8 స్కోరుతో నాల్గో స్థానం దక్కింది. ఇళ్ల నిర్మాణాల్లో బిల్లుల క్లియరెన్స్, సిబ్బంది సహకారం, బిల్లుల ఆమోదంలో సమస్యల విషయంలోనూ జిల్లా ఆశించిన పురోగతిని నమోదు చేయలేదు. రెవెన్యూ సర్వీసులు ఎక్కువ నగదు వసూలు చేయడం, నోటీసు జారీ, క్షేత్ర స్థాయి విచారణ, ఆర్డర్ కాపీ, వీఆర్వో సంతకంపై సర్వేలో మొదటి ఐదు స్థానాల్లో గుంటూరు నిలవలేక పోయింది. ఇసుక, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, విత్తనాల పంపిణీ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సర్వీసులు - డీఎంఈ, డీఎస్ఏహెచ్ విషయంలోనూ ప్రజల నుంచి సానుకూల స్పందన అంతగా లేదు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనితీరు మెరుగుపడి రాష్ట్రంలో నాల్గో స్థానం లభించింది. ధాన్యం సేకరణ, నీటిపారుదల, యూరియా స్టాకు, ధర, క్రీడా సదుపాయాల్లోనూ వెనకంజలో ఉంది. డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన అంశాల్లో మాత్రం గుంటూరు జిల్లా చివరి నుంచి నాల్గో స్థానంలో నిలిచింది. రవాణ శాఖ పన్నులు, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో రెండో స్థానం దక్కించుకుంది.

పందెం కోడి..అంతా రెడీ!

(5వ పేజీ తరువాయి)

పూర్తయ్యాయి. రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల్లో మండలస్థాయి నా యకుల ఆధ్వర్యంలో అన్ని సజావుగా జరుగుతున్నాయి. చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం, కొల్లూరు, పల్లెకూన, వేమూరు, చుండూరు, మంతెనవారిపాలెం, పిట్టలవానిపాలెంలో పందెకోళ్ల కత్తులు దూ యనున్నాయి. ఉమ్మడి గుంటూరు, నెల్లూ రు, తెలంగాణ నుంచి వేలాదిగా పందెంరాయుళ్లు తరలిరానున్నారు ఇప్పటికే రేపల్లె నియోజకవర్గానికి తెలంగాణ ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. కొం తమంది సొంత గ్రామాలకు వెళ్లగా.. కొం తమంది లాడ్జిల్లో రూమ్‌లు తీసుకుని ఉం టున్నారు. బరుల వద్ద తెల్లవార్లూ పోటీలు జరిగేలా పెద్దపెద్ద గుడారాలు, ఫ్లడ్‌లైట్లు, ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు.

బంపర్ ఆఫర్లు, ప్రత్యేక సౌకర్యాలు

పందెంగాళ్లను.. ప్రోత్సహించేందుకు బంపర్ ఆఫర్లు ప్రకటించారు. వరురుసగా ఐదు పందేలు కొడితే.. బుల్లెట్ బండి అందిస్తామని నిర్వాహకులు ఉత్సాహ పరుస్తున్నారు. పందేల వీక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బరుల వద్ద భారీగా పార్కింగ్ సౌకర్యం కల్పించారు. వీఐపీలకు ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేసి వారికి నాణ్యమైన సంక్రాంతి వంటకాలుఅందించేందుకు అంతాసిద్ధం చేశారు. సామాన్యులకు భోజనాలు, బిర్యానీ స్టాల్స్ ఇతర ఆహార, పానీయాలు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం మొదలైన కోడి పం దేలు నిర్విరామంగా.. 16వ తేదీ వరకు జ రుగుతాయని నిర్వాహకులు చెబుతున్నారు.

ఐదు చోట్ల బరులు

కొల్లూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల పేరుతో వేమూరు నియోజకవర్గంలో ఐదు చోట్ల కోడిపందేల బరులు ఏర్పాటు చేస్తున్నారు. వేమూరు, కోడిపర్రు వద్ద భారీ బరులను సిద్ధం చేశారు. కొల్లూరు మండలంలో క్రాప అడ్డరోడ్డు, అనంతవరం గ్రామం వద్ద, చుండూరు మండలం కేంద్రంలో ఒక బరి సిద్ధమైంది. పందెం రాయుళ్లను ఆకర్షించేందుకు కారు, ద్విచక్ర వాహనాలను బహుమతులుగా ఇస్తున్నామంటూ నిర్వాహకులు ప్రకటనలు ఇచ్చారు. సోషల్ మీడియా, కరపత్రాలతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు.



కొల్లూరు : అనంతవరం బరి వద్ద చేస్తున్న ఏర్పాట్లు

తగ్గేదేలే!

(5వ పేజీ తరువాయి)

కొనుగోలు చేశారు. సుమారు 6.71 లక్షల క్వింటాళ్ల పత్తిని కేవలం ఈ మూడు జిల్లాల పరిధిలోనే కొన్నారు.ఈ లెక్కన తక్కువలో తక్కువ రూ.1.30 కోట్ల అక్రమ వసూళ్లు జరిగినట్లు తెలుస్తోంది. ఇలా వసూలు చేసిన సొమ్మును పంచుకునే విషయంలో కొందరు అధికారుల మధ్య ఏర్పడిన పంచాయతీ ఇంకా తెగలేదు.

తెలిస్తే ఊరు కోరు సార్..

గుంటూరులోని సీసీఐ కేంద్రాల్లో జరుగుతున్న వసూళ్ల పర్వంపై పలువురు రైతులను సోమవారం కదిలించగా ఆసక్తి కరమైన విషయాలు చెప్పారు. వేలి ముద్ర పడాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే అని వెల్లడించారు. కొందరు రైతులు.. దయచేసి ఈ విషయం బయటకు చెప్పకండి.. తెలిస్తే ఊరు కోరు సార్.. అని వేడుకోవటం గమనార్హం.

తీసుకున్నట్లు తెలితే చర్యలు

సీసీఐ కేంద్రాల్లో మార్కెటింగ్ సిబ్బంది నగదు వసూలు చేసినట్లు తేలితే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ ఏడీ సత్యనారాయణ చౌదరి అన్నారు. తాము కూడా విచారణ జరుపుతామని తెలిపారు.

కళాకారులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

● డాక్టర్ గజల్ శ్రీనివాస్



సభలో మాట్లాడుతున్న డాక్టర్ గజల్ శ్రీనివాస్

ఫిరంగిపురం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నాటక ప్రదర్శన లకు వెళ్ళే కళాకారులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుముఖత వ్యక్తం చేశారని డాక్టర్ గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పొనుగుపాడు గ్రామంలో అభినయ నాటక పరిషత్ పోటీల ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కళాకారు లను అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు తెలిపారన్నారు. 20 సంవత్సరాలుగా అభినయ శ్రీనివాస్ నాటికల పోటీలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. పరిషత్ నిర్వాహకుల సమాఖ్య అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ, నాటక రంగం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భీమవరం చైతన్య భారతి సంగీత నృత్య నాటక పరిషత్ అధ్యక్షుడు రాయప్రోలు భగవాన్‌ను అభినయ రంగస్థల పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ జొన్నలగడ్డ శ్రీనివాస్, డాక్టర్ శిరీష, గుంటుపల్లి కృష్ణారావు, విష్ణు మొలకల రామకృష్ణ, హైకోర్టు లాయర్ పి.వేణుగోపాల్, నటరత్న ఎన్‌టీఆర్ నాటక పరిషత్ వ్యవస్థాపకుడు నడింపల్లి వెంకటేశ్వర్లు, మెట్రో వార్త ఎడిటర్ కోసూరు సుబ్బారావు, అభినయ నాటక పరిషత్ నిర్వాహక కార్యదర్శి వలి మాస్టారు, ముద్దా రమేష్ బాబు, స్టేజీ కమిటీ చైర్మన్ గుర్రం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అగస్త్య రచించి వైవీ చౌదరి దర్శకత్వంలో కళానికేతన్ వీరన్నపాలెం వారు ప్రదర్శించిన దీపం కింద చీకటి నాటిక, గల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో హైదరాబాద్ వారు ప్రదర్శించిన కొత్త భూతం నాటిక ప్రేక్షకులను అలరించాయి.







చిత్రజ్యోతి

★ SINCE 1965 ★



పండగ సినిమా అందించే బాధ్యత మాది

నవీన్ పొలిశెట్టి

'నా ప్రతి సినిమాని ప్రేక్షకులే మార్కెటింగ్ చేస్తుంటారు. నా సినిమాని భుజాల మీద మోస్తూ ముందుకు తీసుకెళ్తున్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. మీ ప్రేమ, మీ అభిమానం, మీరు నాకు అందించిన విజయాలు.. నాలో ఎంతో శక్తిని నింపాయి. ఆ శక్తితోనే రెట్టింపు వినోదాన్ని అందించాలనే 'అనగనగా ఒక రాజు' కథ రాశాను' అని అన్నారు హీరో నవీన్ పొలిశెట్టి. ఆయన కథానాయకుడుగా నూతన దర్శకుడు మారి తెరకెక్కించిన చిత్రమిది. మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈనెల 14న విడుదలవుతోన్న సందర్భంగా సోమవారం హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. 'ఆంధ్ర టు తెలంగాణ' అంటూ సాగే పాటను ఈ వేడుకలో ఆవిష్కరించారు. ఈ ప్రత్యేక గీతాన్ని చంద్రబోస్ రాయగా, మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. కార్యక్రమంలో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ 'మీరు ఏ నమ్మకంతో అయితే నా గత చిత్రాలను సూపర్ హిట్ చేశారో.. అదే నమ్మకంతో 'అనగనగా ఒక రాజు' సినిమాకు టికెట్లు బుక్ చేసుకోండి. కుటుంబంతో, స్నేహితులతో వచ్చి రచ్చ రచ్చ చేయండి. మీ అందరికీ పండగ సినిమా అందించే బాధ్యత మాది' అని అన్నారు. కథానాయిక మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 'ఈ చిత్రంలో నేను పోషించిన 'చారులత' పాత్రపై ప్రేమను కురిపిస్తారని ఆశిస్తున్నా' అని అన్నారు. చిత్ర దర్శకుడు మారి మాట్లాడుతూ 'ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశంలో జోక్స్ పేలుతూ ఉంటాయి. మీ కుటుంబంతో కలసి హాయిగా నవ్వుకోవచ్చు' అని అన్నారు. 'ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకముంది' అని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.



అందరూ ఆనందంగా నవ్వాలి

శర్వానంద్

'నేను మంచి సినిమా చేస్తాననే నమ్మకం ప్రేక్షకుల్లో ఉండటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందర్నీ నవ్వించాలని తీసిన చిత్రమిది. అన్నిట్లోకి అద్భుతమైనది నవ్వు. అందరూ మా సినిమా చూసి ఆనందంగా నవ్వాలి. అదే మాకు పండగ' అని అన్నారు హీరో శర్వానంద్. ఆయన కథానాయకుడిగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'నారి నారి నడుమ మురారి'. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. ఈనెల 14న విడుదలవుతోంది. ఆత్రేయపురంలో నిర్వహించిన వేడుకలో ఈ చిత్రం ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ 'ఈ చిత్రం నాకు బాగా నచ్చింది. మీకు కూడా నచ్చుతుందనే భావిస్తున్నా. టికెట్ రేట్లను పెంచడం లేదు. కుటుంబ సభ్యులందరూ కలసి థియేటర్‌లో సినిమా చూడాలని కోరుతున్నా' అని అన్నారు. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ 'కుటుంబ సభ్యులందరూ కలసి ఎంజాయ్ చేసేలా ఈ చిత్రం ఉంటుంది' అని తెలిపారు. కథానాయిక సాక్షి వైద్య, డైరెక్టర్ అజయ్ భూపతి, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కమల్ ఫొటోను వాణిజ్యపరంగా వాడొద్దు : హైకోర్టు



నటుడు కమల్ హాసన్ పేరు, చిత్రాలను ఆయన అనుమతి లేకుండా వాణిజ్య పరంగా వినియోగించరాదని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. చెన్నైకి చెందిన ఓ సంస్థ తన చిత్రం, పేరు, 'ఉలగనాయకన్' చిత్రంలోని మాటలు వినియోగించి వివిధ వస్తువులు వినియోగిస్తోందంటూ కమల్‌హాసన్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామమూర్తి.. అనుమతులు లేకుండా వాణిజ్య రీత్యా కమల్ ఫొటో, పేరును వినియోగించరాదని ఆదేశించారు. అదే సమయంలో, కార్టూన్లలో కమల్ హాసన్ చిత్రాలు ఉపయోగించేందుకు ఎలాంటి నిషేధం లేదని తెలిపారు. అలాగే, అనుమతి లేకుండా ఇతరులు తన ఫొటో, పేరు ఉపయోగించకూడదనే కోర్టు ఆదేశాలకు సంబంధించి తమిళ, ఆంగ్ల వార్తాపత్రికల్లో ప్రకటన ప్రచురించాలని కమల్‌కు సూచించారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

'కల్ట్' వెబ్‌సిరీస్‌పై ఎలాంటి స్టే ఇవ్వని హైకోర్టు

ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ నటించిన ఓటీటీ వెబ్ సిరీస్ 'కల్ట్' విడుదలపై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. ఈనెల 17న విడుదల కానున్న ఈ వెబ్‌సిరీస్‌ను అడ్డుకోవాలని కోరుతూ ఉత్తమ్ వల్లూరి చౌదరి అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణలో ఉన్న మదనపల్లి మర్డర్స్ కేసు ఆధారంగా ఈ వెబ్ సిరీస్‌ను చిత్రీకరించారని.. కోర్టు విచారణలో ఉన్న కేసుకు డ్రామా జోడించి చిత్రీకరణ చేయడం చట్టవిరుద్ధమని.. విచారణలో ఉన్న అంశాన్ని తప్పుదోవ పట్టించడం కిందకే వస్తుందని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈ వెబ్‌సిరీస్ విడుదలను అడ్డుకోవడంతోపాటు ప్రచారం చేయకుండా సామాజిక మాధ్యమ వేదికలైన మెటా, ఇన్‌స్టాగ్రామ్, గూగుల్ ప్లే వంటి సంస్థలకు ఆదేశాలు జారీచేయాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం.. వెబ్ సిరీస్ విడుదలపై ఎలాంటి జోక్యం చేసుకోలేమని స్పష్టంచేసింది. నిర్మాణ సంస్థ, ఇతర ప్రతివాదుల వాదన వినకుండా ఇప్పటికిప్పుడు స్టే విధించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ మేరకు వివరణ ఇవ్వాలని రాహుల్ సిప్లిగంజ్, నిర్మాతలు, ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది. అయితే పలు మీడియాల్లో కల్ట్ వెబ్ సిరీస్ విడుదలను హైకోర్టు అడ్డుకున్నట్లు వార్తలు వచ్చాయి.

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి)

ఆంధ్రా అబ్బాయి.. తెలంగాణ అమ్మాయి!



హవీస్ హీరోగా త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'నేను రెడీ' చిత్రం టీజర్‌ను సోమవారం విడుదల చేశారు. కావ్య థాపర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న ఆంధ్రా యువకుడికి, తెలంగాణ యువతితో నిశ్చితార్థం జరగడం, దానికి కల్చర్, లైఫ్ స్టయిల్ మధ్య జరిగే సంఘర్షణను వినోదభరితంగా చిత్రంలో చూపిస్తున్నారు. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిశోర్, వీటీ గణేశ్ వంటి హాస్య నటీనటులు చిత్రంలో ఉండడంతో నాన్‌స్టాప్ వినోదాన్ని అందించనున్నారు.వేసవిలో విడుదలయ్యే 'నేను రెడీ' చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఫొటోగ్రఫీ: నిజార్ షఫీ, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి.

ఆ ప్రశ్న వినగానే ప్రేక్షకులు షాక్ అవుతారు

కిశోర్ తిరుమల



మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా కిశోర్ తిరుమల తెరకెక్కించిన హాస్య భరిత కుటుంబ కథా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ కథానాయికలు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. సినిమా నేడు విడుదలవుతున్న సందర్భంగా డైరెక్టర్ కిశోర్ తిరుమల మీడియాతో మాట్లాడుతూ 'ఒక భర్త తన అనుభవంతో మిగతా భర్తలకు ఎం చెబుతాడు? తను ఎదుర్కొన్న స్ట్రగుల్స్ ఏమిటి? అనేవి కథలోని ప్రధానాంశాలు. ఇందులో ఇద్దరు అమ్మాయిలు అడిగిన ప్రశ్నకు సమాధానం చాట్ జీపీటీలో కూడా దొరకదు. కానీ ఈ సినిమాలో సమాధానం దొరుకుంది. థియేటర్‌లో ఈ ప్రశ్న విన్న ప్రేక్షకులు కచ్చితంగా షాక్ అవుతారు. ఆ ప్రశ్నలోనే అన్నింటికంటే పెద్ద పనిష్మెంట్ ఉంటుంది. ఆ సన్నివేశాన్ని స్ర్కీన్‌పై చూస్తేనే మజా వస్తుంది. తెరపై రవితేజ గారు చాలా ఫ్రెష్‌గా కనిపిస్తారు. ఆషికా, డింపుల్ ఇద్దరివీ ప్రాధాన్యమున్న పాత్రలే. వెన్నెల కిశోర్, సునీల్ క్యారెక్టర్లు ఆద్యంతం నవ్విస్తాయి. సత్య నటించిన ఓ చిన్న పాటకు కొరియోగ్రఫీ కూడా చేశాను. ఈ సాంగ్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది' అని తెలిపారు.

రైతుల పండుగ సంక్రాంతి

● విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు (విద్య), జనవరి 12 (ఆంధ్రజ్యోతి): 'సంక్రాంతి అంటే రైతుల పండగ'ని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. సోమవారం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ, పంట కోసిన ఆనందంలో రైతు ఉండే కాలం ఇదని చెప్పారు. భారతదేశ పండుగల్లో అపారమైన శాస్త్రీయత, సంప్రదాయం, సామాజిక ఐక్యత దాగి ఉందని, విద్యార్థులు వాటి అర్థాన్ని తెలుసుకోవాలని సూచించారు. సంక్రాంతి సంబరాలతో విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రాంగణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసి అందరినీ ఆకట్టుకున్నారు. గోమాత పూజలు, పొంగలి



సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగిమంట వెలిగిస్తున్న లావు రత్తయ్య

వంటలు, భోగి పండ్ల పంపిణీ, చెరుకు గడల అలంకరణ, రంగురంగుల ముగ్గులు, భోగి మంటలు, బొమ్మల కొలువు వంటి కార్యక్రమాలతో పండుగ సందడి నెలకొంది. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు పాల్గొన్నారు.

పంచ భూతాలను అవసరం మేరకే వాడాలి

● గణపతి సచ్చిదానంద స్వామి



భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్వామీజీ

తెనాలి అర్బన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి ప్రసాదించిన పంచభూతాలను అవసరమైన మేరకే వాడుకోవాలని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి సూచించారు. రూరల్ మండలం పెదరావూరు దత్తపీఠంలో నిర్వహిస్తున్న సంక్రాంతి వేడుకల్లో సోమవారం ఆయన పాల్గొని అవధూత దత్త పీఠంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, నీరు, గాలి, భూమి, కలుషితం కాకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని అన్నారు. మట్టిలో కలిసిపోయే వాటిని మాత్రమే వినియోగిస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. పదేళ్ల క్రితం తెనాలిలో హనుమాన్ చాలీసా పారాయణ ద్వారా గిన్నిస్ రికార్డు సాధించామని గుర్తు చేశారు. ఆ అద్భుతానికి జ్ఞాపకంగా దివ్యమైన ఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించాలని సంకల్పించామన్నారు. ఆశ్రమంలో కూడా హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహిస్తున్నామన్నారు. లక్ష హనుమాన్ చాలీసా స్ఫూర్తిగా భక్తుల సంకల్పం తీసుకొని ఆధ్యాత్మిక నేతలు ముందుకు రావాలన్నారు. ఈ నెల 17 వరకు జరిగే ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులు పాల్గొని తరించాలని చెప్పారు. ఆంజనేయ ఆలయ నిర్మాణ ట్రస్ట్ బోర్డు సభ్యుడు ఉప్పల వరదరాజులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

చెత్త పన్ను వేశారు.. చెత్తను వదిలేశారు

(5వ పేజీ తరువాయి)

పిడుగురాళ్లలో రూ.300 కోట్లకు పైగా నిధులతో పూర్తిచేసిన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సుపరిపాలనతో ఆదాయం, ఖర్చులు భరించేలా పాలన కొనసాగించాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఆర్థికంగా పాలయ్యాయని విమర్శించారు. చెత్తపై పన్ను వేశారు. కానీ, చెత్తను రోడ్లపై వదిలేసి వెళ్లారంటూ దుయ్యబట్టారు. పరిపాలన చేతకాక విధ్వంసాలు చేస్తూ ఎవరిని అరెస్టు చేయాలి, ఎవరిపై కేసులు పెట్టి జైలుకు పంపాలనే ఆలోచనలతోనే వైసీపీ నేతలు పరిపాలన సాగించారని తెలిపారు. ఇప్పుడు అభివృద్ధి వైపు ప్రభుత్వం దృష్టి సారించిందని మండిపడ్డారు. రాజధానిలో 4,600 భవనాలు, ఐకానిక్ భవనం నిర్మాణంలో ఉన్నాయని, ఇప్పుడు వైసీపీ నేతలు రాజధానిపై విషం చిమ్ముతున్నారన్నారు. ఎన్నికలకు ముందే రాజధాని పూర్తిచేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల మున్సిపాలిటీల అభివృద్ధి నిధుల కోసమే ఎమ్మెల్యే యరపతినేని తన వద్దకు వచ్చి పలుమార్లు పట్టుబట్టి నిధులు సాధించుకున్నారన్నారు. గతంలో వాలాకాధ్య వచ్చినప్పుడు పిడుగురాళ్లకు ఇప్పుడు పిడుగురాళ్లలో చాలా మార్పులు చూశానన్నారు.



ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రవికుమార్, ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని, జంగా కృష్ణమూర్తి తదితరులు

ప్రతిపక్షం రాజకీయం చేస్తోంది

రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి చేసే దిశగా అహర్నిశలు కృషి చేస్తుంటే.. ప్రతిపక్షం అన్ని విషయాలను రాజకీయం చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు పోలవరం, రాజధాని నిర్మాణాలు గాలికొదిలేసి.. ఐదేళ్లకు పింఛను పెంచడం చేతకాని వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

రాజధానిపై వైసీపీ నేతలు తమ వైఖరి చెప్పాలి

రాజధానిగా అమరావతి ఉండాలా ? వద్దా ? అనే విషయం వైసీపీ నేతలు, ఉమ్మడి జిల్లాలోని ఇన్‌చార్జిలు తమ వైఖరి స్పష్టం చేయాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కొండమోడు - పేరేచర్ల రహదారి విస్తరణ పనులు డిసెంబరులోపు పూర్తిచేసేలా చూస్తామన్నారు. ఈ ఏడాది 100 శాతం మెడికల్ కళాశాల అభివృద్ధి జరుగుతున్నాయని, పిడుగురాళ్లలో ఇంటింటికి తాగునీరు అందిస్తామన్న ఎన్నికల హామీని పూర్తిచేసే ఎన్నికలకు వెళ్తామని తెలిపారు.

విధ్వంసాల నుంచి అభివృద్ధి వైపు

కూటమి ప్రభుత్వం వచ్చాక గురజాలలో ఎక్కడా కూడా గొడవలు లేవని, విధ్వంసాలు జరిగిన చోటే శ్రీనివాసుని కల్యాణం, అభివృద్ధి మంత్రంతో ప్రజల్లోకి వెళ్తున్నామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేసిన జగన్, రాజధానిపై మరోసారి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అమరావతినే రాజధానిగా ఆమోదముద్ర పడనున్నదన్నారు. అమరావతి వైపే కాకుండా గురజాల వైపు కూడా మంత్రి నారాయణ చూడాలని ఎమ్మెల్యే చలోక్తి విసిరారు. 1991లో మాచర్లలో జరిగిన విధ్వంసం కట్టడికి ఆనాడు యువ నాయకుడిగా తాను ముందున్నానని, 1994లో ఎన్టీ రామారావు తనకు మొదటిసారి ఎమ్మెల్యే సీటు ఇచ్చిన విషయం జీవితంలో మర్చిపోలేనన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఎన్టీఆర్, చంద్రబాబు రాజకీయ అవకాశాలను కల్పిస్తూ ఒక్క గురజాల నుంచే ఇన్నిసార్లు పోటీచేసే అవకాశాన్ని కల్పించారన్నారు. గురజాల నియోజకవర్గానికి నాలుగు సబ్‌స్టేషన్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంజూరు చేశారని, పిడుగు రాళ్ల, దాచేపల్లి, గురజాలకు రూ.3 కోట్ల నిధులు మంత్రి నారాయణ మంజూరు చేశారని గుర్తుచేశారు. గత ఐదేళ్లు గురజాలలో అభివృద్ధి జాడేలేదన్నారు. రూ.వెయ్యి కోట్లతో తాగునీటి పథకానికి, మరో రూ.300 కోట్లు గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల పట్టణాలకు కేటాయించిన నిధులతో అభివృద్ధి చేశామన్నారు.

ఎన్నికలకు ముందు..

ఎన్నికలకు ముందు గోడలకు సున్నం లేకుండానే మెడికల్ కళాశాలను గుట్టుగా ప్రారంభోత్సవం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి వైసీపీ నేతలను ప్రశ్నించారు. గురజాల నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే ఎమ్మెల్యే యరపతినేని, తన హయాంలోనే జరిగిందే తప్ప గత ఐదేళ్లు ఏమీ జరుగలేదన్నారు. పిడుగురాళ్లలో వేలాది మంది కార్మికుల కోసం.. ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును కోరారు. ఈ కార్యక్రమంలో యరపతినేని నిఖిల్, మున్సిపల్ చైర్మన్లు కేవీ సుబ్బారావు, బడే జాని, పులుకూరి కాంతారావు, కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

పట్టపగలు బ్యాంకు వద్ద చోరీ

ప్రత్తిపాడు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు యూనియన్ బ్యాంకు ఎదురు సోమవారం దుండగులు రూ. రెండు లక్షల నగదు అపహరించుకుపోయారు. కొత్తమల్లాయపాలెం గ్రామానికి చెందిన వజ్రాల శ్రీనివాసరెడ్డి ప్రత్తిపాడులోని యూనియన్ బ్యాంకులో తన గోల్డ్ లోన్‌ను రెన్యువల్ చేసుకొని రూ.1.94 లక్షలను బ్యాంకు నుంచి డ్రా చేసుకున్నారు. డబ్బులు తన ద్విచక్ర వాహనంలో పెట్టారు. నగదును తీసుకొని ఇద్దరు దుండగులు ద్విచక్రవాహనంపై పరారయ్యారు. శ్రీనివాసరెడ్డి ప్రత్తిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బ్యాంకులోని సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. శ్రీనివాసరెడ్డి నగదును బ్యాంకు నుంచి డ్రా చేస్తున్న సమయంలో ఆయన వెనుక ఇద్దరు వ్యక్తులు రెక్కీ చేస్తుండడం సీసీ కెమెరాలో కనిపించింది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	173, 182, 193
చికెన్ విత్ స్కిన్(కిలో)	336.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	346.00

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్యూ పార్క్,జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

AUCTION DATE 21.01.2026,AUCTION PLACE:SHRIRAM FINANCE LTD,ZONAL OFFICE,SHRIRAM ENCLAVE,ANNAPURNA NAGAR,5thLINE,INNER RING ROAD OPP. NARAYANA COLLEGE,GORANTLA,GUNTUR-522034,

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
PTNBZPJ2505190002	KAMESWARA RAO ELURI	PRNPMPJ2507230004	JANU SHAIK
PTNBZPJ2505220003	KAMESWARA RAO ELURI	PRNPMPJ2507280002	MARTURI LAKSHMI KUMARI
PTNBZPJ2505240005	KAMESWARA RAO ELURI	PRNPMPJ2507300003	SHAIK VALI
PTNBZPJ2505240004	KAMESWARA RAO ELURI	TENALPJ2507260002	VAGOLU NAVEEN
PRNPMPJ2507220002	SHAIK AMEER BASHA		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ జి.వెంకటేశ్వర్లు** ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబందించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.01.2026
స్థలం: గుంటూరు

అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

భారత సంస్కృతిని భావితరాలకు అందించాలి

● బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్
● తురుమెళ్లలో బ్యాక్ టు రూట్స్ కార్యక్రమం




కొసరాజు విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే ఆనందబాబు, రాజకుమారి తదితరులు

అమృతలూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అంతరించిపోతున్న భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తురుమెళ్లలో బ్యాక్ టు రూట్స్ గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ఈ ఏడాది సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు దేశ, విదేశాల్లో స్థిరపడిన గ్రామస్థులు తరలిరావడం అభినందనీయమన్నారు. అమరావతి నుంచి నిజాంపట్నంకు 4 వరుసల గ్రీన్ కారిడార్ 1800 కోట్ల ప్రాజెక్టు అమృతలూరు మండలం గుండా వెళుతుందని చెప్పారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ, అత్యున్నత స్థాయిలో స్థిరపడి, పుట్టి పెరిగిన ఊరిని, పాఠశాలను మర్చిపోకుండా వాటిని స్మరించుకోవడం అభినందనీయమన్నారు. నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ, కొందరు పల్లెటూళ్లను, తల్లిదండ్రులను మర్చిపోతున్నారని ఇది చాలా బాధాకర విషయమన్నారు. కోర్ కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, మాట్లాడుతూ ప్రతి ఏటా పదో తరగతిలో 550 మార్కులు పై బడి సాధించిన విద్యార్థికి రూ.లక్ష బహుమానం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ నుంచి విచ్చేసిన మాజీ ఎన్నికల కమిషనర్ సతీమణి పద్మకృష్ణమూర్తి, మద్రాసు నుంచి వచ్చిన కమలానాయుడు, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు, వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన పర్వతనేని సుశీలను ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కొసరాజు విజయ్‌కుమార్, పర్వతనేని విష్ణుచౌదరిని గ్రామస్థులు గజమాలతో ఘనంగా సత్కరించారు.

మహిళా సాధికారతే లక్ష్యం

● మంత్రి నాదెండ్ల మనోహర్ ● సరస్ మేళా సందర్శన



సరస్‌లో చేనేత వస్త్రాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

గుంటూరు సిటీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఆయన చెప్పారు. గుంటూరు నల్లపాడు రోడ్డులో రెడ్డి కాలేజీ సమీపంలో జరుగుతున్న సరస్ మేళా అఖిల భారత డ్వాక్రా బజార్‌ను సోమవారం మంత్రి మనోహర్ సందర్శించారు. మేళాలో హ్యాండ్లూమ్ వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్స్‌ను పరిశీలించి వివరాలు తెలుసు కున్నారు. మాడుగుల హల్వాను రుచి చూశారు. పలు వస్తువులు కొనుగోలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సరఫరాల అధికారి కోమలి పద్మ, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, డీఎస్పీ భానోదయ పాల్గొన్నారు.

● నియోజకవర్గ మహిళలతో వెళ్లిన కన్నా

నియోజకవర్గంలోని దాదాపు వెయ్యి మంది మహిళలతో కలిసి సోమవారం సరస్ మేళా అఖిల భారత డ్వాక్రా బజార్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సందర్శించారు, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ మేళాను గుంటూరులో ఏర్పాటు చేయటానికి సహకారం అందించిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు, పటిష్టమైన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ భీముని వందనా దేవి, ఏపీడీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవల్ -3, ఓక్ హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : https://www.shriramfinance.in./auction
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై - 600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచి గుంటూరు -2

శ్రీ హరికృష్ణ బాపట్ల గారికి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) నందలి నిబంధనలతో చదువకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా **ది. 10-07-2023 తేదీ నాటి డిమాండ్ నోటీసు** ప్రకారం, సర్ఫేసీ చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూరిటీ క్రెడిటార్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ది. 10-07-2023 నాటికి చెల్లించాల్సిన బకాయి **మొత్తం రూ. 1,41,52,232/-** లను తిరిగి పొందుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / చార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తుల మొత్తాన్ని **ది. 14-02-2026న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల మధ్య "ఎక్కడ ఏది "ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"**ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా తనఖాదారునికి మరియు హామీదారునికి నోటీసు ఇవ్వబడుతోంది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారునికి సర్ఫేసి చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూర్డ్ క్రెడిటార్‌లకు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా వడ్డీలో చెల్లించగలరు.

ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖా దారుల పేర్లు	తేది & మొత్తం 13 (2) డిమాండ్ నోటీసు	శ్రీ హరికృష్ణ బాపట్ల గారికి గారికి చెందిన స్థిరాస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) శ్రీ హరికృష్ణ బాపట్ల, తండ్రి : రాధాకృష్ణ మూర్తి, ఫ్లాట్ నెం. 201, స్వాతి అవెన్యూ, 7/3, చంద్రమౌళినగర్, గుంటూరు జిల్లా - 522006. 2) వెంకటేశ్వరరావు బలుసు, తండ్రి : రఘురాములు, డి.నెం. 4-15-126/1/ఎ, 9వ లైన్, భారత్ పేట, గుంటూరు టౌన్ & జిల్లా.	చెల్లించాల్సిన మొత్తం రూ.1,41,52,232/- (అక్షరాలా ఒక కోటి నలభై ఒక్క లక్ష యాభై రెండు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన మరియు అన్ని యాధృచ్ఛిక ఖర్చులతో పాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. GNTR4TF1601260003. డిమాండ్ నోటీసు తేది : 10-07-2023	గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, గుంటూరు నగరం, నెహ్రూ నగర్, 1వ లైన్ వెనుక, మోతీలాల్ నగర్, మున్సిపల్ పాత వార్డు నెం. 5, కొత్త వార్డు నెం. 7, ప్రస్తుత వార్డు నెం. 22, బ్లాక్ నెం. 1, టి.ఎస్.నెం. 24, వి.ఎల్.టి అసెస్‌మెంట్ నెం.1770, మున్సిపల్ డోర్ నెం. 8-10-197/ఎ వద్ద ఎకరా 3.42253 సెంట్లలోని 356 చదరపు గజాలు లేదా 297.65 చ॥మీ॥ విస్తీర్ణంలో ఉన్న ఖాళీ ఇంటి స్థలం, **హద్దులు: తూర్పు:** తోటకూర శ్రీనివాసరావు, వేముల కాళిదాసు మరియు పల్లెపు కామేశ్వరరావు గార్ల ఆస్తులు - 77-6 అ॥, **దక్షిణం:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 41.0 అ॥, **పడమర :** తల్లూరి కోటేశ్వరరావు, షేక్ జాన్ మొదలైన వారి ఆస్తికి అనుకుని ఉన్న ఈ ఆస్తికి చెందిన ప్రహరీ గోడ -76.0 అ॥, **ఉత్తరం:** పనకాల తిరుపతయ్య ఇంటి గోడ - 42.0 అ॥. పైన పేర్కొన్న సరిహద్దుల్లో మున్సిపల్ డోర్ నెం.8-10-197/ఎ మరియు వి.ఎల్.టి అసెస్‌మెంట్ నెం.1770 తో 356 చ॥గ॥ లేదా 297.65 చ॥మీ॥ విస్తీర్ణంలో ఉన్న ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1095/2012, గుంటూరు ఎస్.ఆర్.ఓ) **బ్యాంక్‌కు తెలిసి ఇతర భారాలు ఏవైనా ఉంటే : ఏమీ లేవు.**	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు D.D. ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ శాఖ - బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి-400710 బ్యాంక్ అకౌంట్ నెం.: కరెంట్ అకౌంట్ నెం. 23001020000 5265 IFSC కోడ్ : UTIB0000230.	14 ఫిబ్రవరి 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి : యం. కాశి వీరాంజనేయులు, కాంటాక్ట్ నెం. 9885888929 పి. బాషా కాంటాక్ట్ నెం. 9059819351 కస్టమర్ కేర్ : 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 12-02-2026 కి ముందు వరకు సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

రిజర్వుధర : రూ. 72,09,000/- (డెబ్బై రెండు లక్షల తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)
ఇ.యం.డి. అమౌంట్ : రూ. 7,20,900/- (ఏడు లక్షల ఇరవై వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) (రిజర్వు ధరలో 10%)
ఇ.యం.డి. సమర్పించుటకు చివరతేది : 13-02-2026, సమయం : ఉ. 10.00 నుండి సా. 05.00 వరకు
బిడ్ పెంపుదల : రూ. 25,000/- మరియు అలాంటి గుణిజాలలో

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్**, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూద్రి, కాంటాక్ట్ నెం. **9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి : శ్రీ యం. కాశి వీరాంజనేయులు, మొబైల్ నెం. 9885888929** నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్'తో విలీనం చేయబడిందని సమాచారం. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరు ది. 30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా అమలులోకి వచ్చేలా మార్చబడినది. ది. 30-11-2022 నాటి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్‌ను చూడగలరు)

ప్రదేశం : గుంటూరు, తేది : 12-01-2026 — సం/- (అధీకృత అధికారి)

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవల్ -3, ఓక్ హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : https://www.shriramfinance.in./auction
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై - 600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచి గుంటూరు -2

మిస్ చిక్కం చిన్నమ్మ గారికి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) నందలి నిబంధనలతో చదువకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా **ది. 11-01-2025 తేదీ నాటి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు** గడువు ముగిసిన 30 రోజుల తర్వాత జారీ చేయబడిన నియమం 9(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో పాటు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేం అమ్మకం నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల చట్టం, 2002 ప్రకారం 54/2002/ఆర్/డబ్ల్యూ రూల్ 8 (6) లోని సెక్షన్ 13 (8) క్రింద మీరందరూ మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనారు. కాబట్టి ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడింది. ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు / సహ ఋణగ్రహీతలు / సహ దరఖాస్తుదారులకు తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా **ది. 24-01-2023 తేదీ నాటి డిమాండ్ నోటీసు** ప్రకారం, సర్ఫేసీ చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూరిటీ క్రెడిటార్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ది. 24-01-2023 నాటికి చెల్లించాల్సిన బకాయి **మొత్తం రూ. 30,67,676/-** లను తిరిగి పొందుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / చార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తుల మొత్తాన్ని **ది. 20-02-2026న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల మధ్య "ఎక్కడ ఏది "ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"**ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా తనఖాదారునికి మరియు హామీదారునికి నోటీసు ఇవ్వబడుతోంది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారునికి సర్ఫేసి చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూర్డ్ క్రెడిటార్‌లకు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా వడ్డీలో చెల్లించగలరు.

ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖా దారుల పేర్లు	తేది & మొత్తం 13 (2) డిమాండ్ నోటీసు	చిక్కం చిన్నమ్మ గారికి గారికి చెందిన స్థిరాస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) చిక్కం శ్రీనివాసరావు, తండ్రి : కోటేశ్వరరావు, డి.నెం. 26-47-423, నల్లకుంట మెయిన్ రోడ్డు, నల్లపాడు రోడ్డు, గుంటూరు - 522004. 2) చిక్కం చిన్నమ్మ, భర్త : శ్రీనివాసరావు, డి.నెం. 26-47-423, నల్లకుంట మెయిన్ రోడ్డు, నల్లపాడు రోడ్డు, గుంటూరు - 522004. 3) పడిగి చరణ్‌తేజ, తండ్రి : నాగరాజు, డి.నెం. 3-24, నారాకోడూరు క్వారీ దగ్గర, జి.డి. ఆయిల్ ఫ్యాక్టరీ, నారాకోడూరు, తెనాలి (పి), గుంటూరు జిల్లా.	చెల్లించాల్సిన మొత్తం రూ.30,67,676/- (అక్షరాలా ముప్పై లక్షల అరవై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన మరియు అన్ని యాధృచ్ఛిక ఖర్చులతో పాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. GNTR4TF2103240007, డిమాండ్ నోటీసు తేది : 24-01-2023	గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నల్లపాడు గ్రామంలో, డి.నెం: 152/1, మొత్తం 155 చదరపు గజాలలో పశ్చిమ వైపున ఉన్న 77.7 చదరపు గజాలు లేదా 64.96 చదరపు మీటర్ల ఇంటి స్థలం మరియు దానిపై ఉన్న ఆర్.సి.సి పైకప్పుతో కూడిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు, మరియు ఏ.సి.సి షీట్ పైకప్పుతో కూడిన రెండవ అంతస్తు భవనం, దీని డోర్ నెం: 26-47-254 మరియు అసెస్‌మెంట్ నెం. 1021120129. దీనికి **సరిహద్దులు: తూర్పు:** చిక్కం రాఘవయ్య గారి ఆస్తి - 25.6 అ॥, **దక్షిణం :** రోడ్డు - 27.6 అ॥, **పడమర :** బబ్బూరి రామయ్య మొదలైన వారి ఆస్తి - 25.6 అ॥, **ఉత్తరం :** బత్తుల అంకమ్మ రావు గారి ఆస్తి - 27.6 అ॥. పైన పేర్కొన్న వాటిలో డోర్ నెం: 26-47-254 మరియు అసెస్‌మెంట్ నెం. 1021120129 నందు 77.7 చదరపు గజాలు లేదా 64.96 చదరపు మీటర్ల ఇంటి స్థలం మరియు దానిపై ఉన్న ఆర్.సి.సి పైకప్పుతో కూడిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు, మరియు ఏ.సి.సి షీట్ పైకప్పుతో కూడిన రెండవ అంతస్తు భవనం మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క డాక్యుమెంట్ నెం: 4421/2020కి సంబంధించినది). **బ్యాంక్‌కు తెలిసి ఇతర భారాలు ఏవైనా ఉంటే : ఏమీ లేవు.**	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు D.D. ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ శాఖ - బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి-400710 బ్యాంక్ అకౌంట్ నెం.: కరెంట్ అకౌంట్ నెం. 23001020000 5265 IFSC కోడ్ : UTIB0000230.	20 ఫిబ్రవరి 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి : యం. కాశి వీరాంజనేయులు, కాంటాక్ట్ నెం. 9885888929 పి. బాషా కాంటాక్ట్ నెం. 9059819351 కస్టమర్ కేర్ : 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 18-02-2026 కి ముందు వరకు సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

రిజర్వుధర : రూ. 29,97,648/- (ఇరవై తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)
ఇ.యం.డి. అమౌంట్ : రూ. 2,99,764/- (రెండు లక్షల తొంభై తొమ్మిది వేల ఏడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) (రిజర్వు ధరలో 10%)
ఇ.యం.డి. సమర్పించుటకు చివరతేది : 19-02-2026, సమయం : ఉ. 10.00 నుండి సా. 05.00 వరకు
బిడ్ పెంపుదల : రూ. 10,000/- మరియు అలాంటి గుణిజాలలో

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్**, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూద్రి, కాంటాక్ట్ నెం. **9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి : శ్రీ యం. కాశి వీరాంజనేయులు, మొబైల్ నెం. 9885888929** నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్'తో విలీనం చేయబడిందని సమాచారం. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరు ది. 30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా అమలులోకి వచ్చేలా మార్చబడినది. ది. 30-11-2022 నాటి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్‌ను చూడగలరు)

ప్రదేశం : గుంటూరు, తేది : 12-01-2026 — సం/- (అధీకృత అధికారి)

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

పీజీఆర్ఎస్‌కు అన్ని విభాగాల అధికారులు హాజరుకావాలి

● నగర మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు



అర్జీలను స్వీకరిస్తున్న మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర పాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్‌కు అన్ని విభాగాల అధికారులు హాజరుకావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పీజీఆర్ఎస్ నిర్వహించారు. కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుంచి అందిన 13 ఫిర్యాదులు తీసుకొని, ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పీజీఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా 25 అర్జీలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ వేంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లో పరిశుభ్రత పాటించాలి

నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలని, ఆహారం సరఫరా అనంతరం శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. నల్లచెరువులోని అన్న క్యాంటీన్‌ని సోమవారం కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.

అక్షర ఆంధ్రతో అక్షరాస్యత శాతం పెంచుతాం : కలెక్టర్

గుంటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో పెద్దఎత్తున అమలు చేసి అక్షరాస్యత శాతం పెంచుతామని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. సోమవారం ఉల్లాస్ అక్షర ఆంధ్రపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను అందుకునేందుకు.. అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, అక్షరాస్యత కేంద్రాలు ఏర్పాటు చేసి వాలంటీర్లతో ఉల్లాస్ ద్వారా అక్టోబరు నుంచి తరగతులను ప్రారంభించామన్నారు. 100 గంటలు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం మార్చి వరకు కొనసాగుతుందన్నారు. తదుపరి జరిగే పరీక్షలకు సన్నద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ ఆంజనేయులు, జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


వెంచర్ బ్రోచర్స్ ఆవిష్కరిస్తున్న సంస్థ ఎండీ పాకనాటి శివ, బోనబోయిన, ఉగ్గిరాల సీతారామయ్య

నూతన వెంచర్ బ్రోచర్స్ ఆవిష్కరణ

గుంటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మహానగర కార్పొరేషన్‌కి అత్యంత చెరువులో పాకనాటి శివ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నూతన వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. సీఆర్‌డీఏ పూర్తి అనుమతులు పొందిన వెంచర్ బ్రోచర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పాకనాటి శివ మాట్లాడుతూ తక్షణమే గృహ నిర్మాణానికి అనుగుణంగా ఈ వెంచర్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని గుంటూరు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకొని సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలని కోరారు. కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు మేనేజర్లు పాల్గొని హౌసింగ్ లోన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాసయాదవ్, ఉగ్గిరాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రాజకుమారికి టైమ్స్ హెల్త్ కేర్ అవార్డు



రాజకుమారికి అవార్డు అందజేస్తున్న మంత్రి సత్యకుమార్

గుంటూరు మెడికల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, కొత్తపేటలోని అహల్య నర్సింగ్ హోమ్‌కు చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల రాజకుమారి ప్రతిష్టాత్మకమైన టైమ్స్ ఐకాన్ ఆఫ్ హెల్త్‌కేర్ అవార్డును అందుకున్నారు. విజయవాడలో సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అవార్డును డాక్టర్ రాజకుమారికి అందజేశారు. వైద్య రంగానికి ఆమె చేస్తున్న సేవలను అభినందించారు. జిల్లాలో స్త్రీ ప్రసూతి వైద్య రంగంలో రోగులకు నిరంతరం అందిస్తున్న సేవలకు ఆమె ఈ అవార్డుకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ పాల్గొన్నారు.

జాతిసమైక్యతా నడక 'దర్గా టు దుర్గా'

● 33 కిమీ సాగిన వీవీఐటీయూ విద్యార్థుల పాదయాత్ర

గుంటూరుకార్పొరేషన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (వీవీఐటీయూ) విద్యార్థులు 15వ జాతిసమైక్యత నడక 'దర్గా టు దుర్గా'ను సోమవారం నిర్వహించారు. గుంటూరునగరంలోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా వద్ద గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ బి.శ్రీని వాసరావు జెండా ఊపి వీవీఐటీయూ సమైక్యతా నడకను ప్రారంభించారు. గుంటూరులోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా నుంచి జైన్ టెంపుల్, డోలాస్ నగర్ చర్చి మీదుగా విజయవాడ దుర్గ గుడి వరకు 33 కి.మీ. మేర సాగిన ఈ నడకలో విశ్వవిద్యాలయానికి చెందిన మూడు వేల మంది విద్యార్థులు ఎన్ఎస్ ఎస్, ఎన్‌సీసీ విభాగాల క్యాడెట్స్ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లా డుతూ, గత 14 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేషస్పందన లభిస్తోందని అన్నారు.


వీవీఐటీయూ విద్యార్థుల నడకను ప్రారంభిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ శ్రీనివాసరావు

ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగించాలి

గుంటూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన కొనసాగిస్తున్నారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ కరీం ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ భవన్ ఎదుట కాంగ్రెస్ పతాకాలతో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు శాంతియుత నిరసన తెలుపుతుంటే ఆదివారం వారణాసిలో పోలీసులు కార్యక్రమాన్ని అడ్డుకొని ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడిపై దాడి చేసి, అరెస్టు చేసిన విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ లింగంశెట్టి ఈశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్షులు సుధీర్ బాబు, ఎండీ ఖలీల్, కాంగ్రెస్ నాయకులు మదన్, రెహ్మాన్, రవి, షాహిల్, భార్గవ్, జానీ, అబ్బాస్, కృష్ణ, మీరావలి, కార్తీక్, చిన్నా, అష్రఫ్ తదితరులున్నారు.

వివేకానంద జీవితం... యువతకు మార్గదర్శకం

● కలెక్టర్ తమీమ్ అన్సారియా


కలెక్టరేట్‌లో జరిగిన స్వామి వివేకానంద జయంతిలో పాల్గొన్న కలెక్టర్, జేసీ

గుంటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): వివేకానంద జీవితం... యువతకు మార్గదర్శకమని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో సోమవారం వేడుకలను నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత ఆధ్యాత్మిక, తాత్విక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

● గుంటూరు(విద్య), జనవరి 12 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానందుడి స్ఫూర్తి యువతకు ఆదర్శనీయమని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ ఎస్ఎస్‌వి అన్నారు. జీజీహెచ్‌లో నిర్వహించిన జాతీయ యువజనోత్సవాల్లో ఆయన మాట్లాడారు. యువజన సంక్షేమశాఖ అధికారి వి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి స్వామి వివేకనందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ బి.రాధిక, నర్సింగ్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ఎస్‌కె తజున్నీసా, నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రియ, ఆర్ఎంవో డి కిరణ్మయి. వి.సాయిస్వాతిక్ తదితరులు పాల్గొన్నారు.

● అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో స్వామి వివేకానంద చిత్రపటానికి గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ భీమినేని వందనాదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ సంస్థ గుంటూరు కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

● గుంటూరు(తూర్పు), జనవరి 12 (ఆంధ్రజ్యోతి): వివేకానంద ఇచ్చిన స్ఫూర్తితో నేటి యువత పురోగమించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక పట్టాభిపురంలో ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. పారిశుధ్య కార్మికులను నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, యువ మోర్చ రాష్ట్ర నాయకులు కాయితీ ప్రదీప్, చల్లా కౌశిక్, ఎక్కల సాయి, రావులపల్లి గోపి, భయ్యపు రాజా, పాలెం రాజశేఖర్ పాల్గొన్నారు.

●గుంటూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): యుక్తవయస్సులోనే తుదిశ్వాస విడిచిన స్వామి వివేకానంద తన జ్ఞాన సంపత్తితో యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేశారని రచయిత ఏవీకే సుజాత అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశభక్తుడే కాదు, ధ్యాన సిద్ధుడు, కఠోర సాధకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ ప్రసాదరావు, న్యాయవాది అవదానుల హరి, సదాశివం తదితరులున్నారు.

రెవెన్యూ క్లినిక్‌లో వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి

● జేసీ ఆశుతోష్ శ్రీ వాస్తవా ● పీజీఆర్ఎస్‌కు 360 అర్జీలు


అర్జీదారులతో మాట్లాడుతున్న జేసీ ఆశుతోష్ శ్రీ వాస్తవ, పాల్గొన్న తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ

గుంటూరు(తూర్పు), జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లో వచ్చే ఫిర్యాదులపై దృష్టి సారించాలని అధికారులను జేసీ ఆశుతోష్ శ్రీ వాస్తవా ఆదేశించారు. ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మొత్తం 360 అర్జీలు అందాయి. జేసీ అశుతోష్ శ్రీ వాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, ఆర్డీవో శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. డీపీవో సాయి కుమార్, ఐసీడీఎస్ ప్రసూన, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యనారాయణ చౌదరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

● అనకాపల్లి జిల్లా రైతు నాయకుడు ఏం.అప్పలరాజుపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన పీడీ చట్టాన్ని ఎత్తివేయాలని రైతు, కౌలు రైతు, వ్యవసాయ, కార్మిక ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం పీజిఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాశం రామారావు, కే.ప్రభాకరరెడ్డి, ఈమని అప్పారావు, బైరగాని శ్రీనివాసరావు, కాకుమాను నాగేశ్వరరావు ఉన్నారు.

● కలెక్టరేట్‌లో నిర్వహించే జనతా వారధి కార్యక్రమానికి సహకరించాలని జేసీ ఆశుతోష్ శ్రీ వాస్తవాను బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు కోరారు. జనతా వారధి ద్వారా పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు తిరుపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్, కత్తి మేరీ సరోజినీ, మార్తా నరేంద్ర, షేక్ సాంబశివరావు, భజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, ఈదర శ్రీనివాసరెడ్డి, భీమినేని చంద్రశేఖర్, దానబోయిన శివయ్య తదితరులు ఉన్నారు.

కోడి పందాల ముసుగులో జరిగే విష సంస్కృతిని ఆపండి

● జన చైతన్య వేదిక


గుంటూరుకార్పొరేషన్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో హైకోర్టు తీర్పులను లెక్క చేయకుండా రాజకీయ నేతలు కోడిపందాల పేరుతో గుండాట, జూదం, బెట్టింగ్‌లను ప్రోత్సహిస్తూ యువతలో విష సంస్కృతిని నింపటాన్ని ఆపాలని జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జరిగిన చర్చా గోష్ఠి మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ తెలుగు ప్రజల సంస్కృతికి దర్పణంగా ఉండాల్సిన సంక్రాంతి పండుగలో కోడిపందాలు, జూదం, బెట్టింగ్‌లు, గుండాట లాంటి విష బీజాలను నాటుతున్నారని అన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గోదావరి జిల్లాలలో, కృష్ణ, గుంటూరులలో కోడిపందాలు ఎక్కువగా జరుగుతున్నాయని, జంతు హింసా నిరోధక చట్టం, ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టంను పోలీస్ యంత్రాంగం ఏమాత్రం వినియోగించడం లేదన్నారు. అభ్యుదయ రచయిత సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ కోడిపందాలు నేర ప్రవృత్తిని, క్రిమినల్ ధోరణిని, క్రూర మనస్తత్వాన్ని పెంచుతుందన్నారు. ఈ చర్చా గోష్ఠిలో రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షుడు నడింపల్లి గురుదత్, ప్రొగ్రెసివ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సింగిరెడ్డి హనుమంతరెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కేవీ చలపతిరావు, బీసీ మహాజన సభ రాష్ట్ర అధ్యక్షుడు వుగ్గం సాంబశివరావు, రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ వి.సింగరావు, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి హరి, ప్రముఖ సైకాలజిస్ట్ అడపా వేణుగోపాల్, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు అల్లాబక్షు తదితరులు ప్రసంగించారు.

దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీగా వెంకట రమణప్ప

గుంటూరు(విద్య), జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా (గుంటూరు, పల్నాడు) దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా వెంకటరమణప్ప సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బృందావన్‌గార్డెన్స్‌లోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన నూతన అసిస్టెంట్ డైరెక్టర్‌ను నవ్యాంధ్ర వికలాంగుల హక్కులసేవా సమితి జిల్లా అధ్యక్షుడు ధూపాటి. రమణయ్య, షేక్ కాలేషా, రామకృష్ణ, రవితేజ కలిసి అభినందనలు తెలిపారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

సమస్యల పరిష్కారంలో.. న్యాయవాదుల వెన్నంటే ఉంటా

● నామినేషన్ ప్రతాలు బార్ కౌన్సిల్ సెక్రటరీకి అందజేసిన 'సుంకర'


బార్ కౌన్సిల్ సెక్రటరీకి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సుంకర రాజేంద్రప్రసాద్

విజయవాడ లీగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని న్యాయవాదులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా.. వారి వెన్నంటే తాను వుంటానని, సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు చట్టపరంగా పోరాటం చేస్తానని బార్ కౌన్సిల్ అభ్యర్థిగా పోటీచేస్తున్న సుంకర రాజేంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యాలయంలో కౌన్సిల్ సెక్రటరీకి ఆయన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సుంకర మాట్లాడుతూ, రాష్ట్రం విడిపోయిన తర్వాత ఇంతవరకు ఏపీ బార్ కౌన్సిల్‌కు స్వంత స్థలంకానీ, భవనం కానీ లేవన్నారు. బార్ కౌన్సిల్‌కు స్వంత స్థలం, అలాగే ఏపీలో న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బొమ్మసాని రవి, ఆలూరి సుధాకరరావు, సీవీ సుబ్రమణ్యేశ్వరరావు, సప్పా రమేష్, కలతోటి క్రాంతికుమార్, లంకా సాయిప్రశాంతి, చిలువేరు మార్కండేయ, కాళహస్తి పద్మజ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం మార్పులు అన్యాయం: నల్లపనేని

గుంటూరు సిటీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కొత్త విధివిధానాలు తీసుకురావడం గాంధీజీకి అవమానమని రాష్ట్ర జనతాదళ్ యునైటెడ్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లపనేని సాంబశివరావు విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో కేంద్రం వాటాను 90 నుంచి 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపడం ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రానికి అన్యాయమని తెలిపారు. అలాగే వైద్య, విద్యా రంగాల్లో పీపీపీ విధానాన్ని అమలు చేయడాన్ని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా చండీహోమం

గుంటూరు(తూర్పు), జనవరి 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో మాసశివరాత్రి సందర్భంగా సోమవారం విశ్వశాంతిని కాంక్షిస్తూ మహా చండీహోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9మంది వేదపండితుల నిర్వహణలో హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీ

గుంటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎవరైనా కోడి పందాలు, పేకాట వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. సోమవారం ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొనుగుపాడు గ్రామం నుంచి గుండాలపాడు వెళ్లే దారిలోని పొలాల్లో ఏర్పాటు చేస్తున్న కోడి పందేల బరులపై ఫిరంగిపురం సీఐ రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి, బరులను ధ్వంసం చేయడంతో పాటు చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించారని తెలిపారు. నిర్వాహకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించామని, అవసరమైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించామని తెలిపారు.

ఎల్ హెచ్‌ఎంఎస్ సద్వినియోగం చేసుకోండి

సంక్రాంతికి ఊరు వెళ్లే ప్రజలు ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను వినియోగించుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. తాళం వేసి ఉన్న ఇళ్ల భద్రత కోసం పోలీస్ వారు ఉచితంగా అందించే సీసీ కెమెరాల(ఎల్‌హెచ్‌ఎంఎస్)సేవను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చి, యజమానులు తిరిగి వచ్చే వరకు పర్యవేక్షణ ఏర్పాటు చేస్తామన్నారు.

బస్టాండ్‌లో మహిళ వద్ద 80 గ్రాముల బంగారం చోరీ

గుంటూరు కార్పొరేషన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం మహిళ వద్ద 80 గ్రాముల బంగారం చోరీ జరిగింది. పాతగుంటూరు పోలీసుల కథనం ప్రకారం తాడేపల్లి గ్రామానికి చెందిన గోపి రేణుక అనే మహిళ పెదపలకలూరులో బంధువుల ఇంటికి వచ్చి తిరిగి తాడేపల్లి వెళ్లే క్రమంలో వివిధ నగల రూపంలో తన వద్ద ఉన్న 80 గ్రాముల బంగారంను సంచిలో పెట్టుకుని బస్టాండ్‌లో బస్సు ఎక్కింది. కొద్ది సేపటి తర్వాత చూడగా సంచిలో ఉన్న బంగారం మయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పాతగుంటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేడుకగా సంక్రాంతి సంబరాలు

గుంటూరు(తూర్పు), జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శ్రీనివాసరావుపేట, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం వద్ద సంక్రాంతి సంబరాలు వైభవోపేతంగా జరిగాయి. మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు సంప్రదాయ వస్త్రధారణ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధా మాధవి, జనసేన అధికారిక ప్రతినిధి ఆళ్ల హరి, టీడీపీ 21వ డివిజన్ ప్రెసిడెంట్ చింతకాయల సాయి, బీజేపీ 7వ మండల అధ్యక్షుడు బాబుఖాన్, స్పైసెస్ బోర్డు డైరెక్టర్ కొత్తూరు వెంకట సుబ్బారావు, పాలపాటి రవికుమార్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, కొక్కెర శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు.

● జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ స్టేడియంలో సంప్రదాయ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి కార్పొరేటర్ మీరావలి బహుమతులను అందజేశారు. ఈ పోటీలను డీఎస్‌డీవో అఫ్రోజ్‌ఖాన్ పర్యవేక్షించారు.

● గుంటూరు కార్పొరేషన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు సోమవారం ఉదయం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. సాయంత్రం మ్యూజికల్ నైట్, భక్తిగీతాలు ఆలపించారు.

● గుంటూరు(తూర్పు), జనవరి 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక అమరావతి రోడ్డు, అన్నదాన సమాజ ఆడిటోరియంలో భారతీ సంస్కృతిక సంగీత కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 14, 15 తేదీలలో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు మిరియాల ప్రసాదరావు, గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ ఒక ప్రకటనలో తెలిపారు.


గుంటూరు నల్లపాడు రోడ్డులోని రెడ్డి కాలేజీ సమీపంలో జరుగుతున్న సరస్ మేళాను సోమవారం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సందర్శించారు. మేళాలో హ్యాండ్లూమ్ వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్స్, మహారాష్ట్ర కోల్హాపూర్ హ్యాండ్ మేడ్ చెప్పులను ఆయన పరిశీలించారు. - గుంటూరు.


పార్టీ శ్రేణులతో అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు

తెలుగువారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు

గుంటూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహనుభావుడు ఎన్టీఆర్ అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన అధ్యక్షతన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ రోజున రక్తదాన శిబిరం నిర్వహిస్తామని, తెలుగు యువత, విద్యార్థి, మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రాజామాష్టారు, అన్నాబత్తుని జయలక్ష్మి, మన్నవ వంశీకృష్ణ, కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, చుక్కపల్లి రమేష్, వేములకొండ శ్రీనివాస్, పప్పుల దేవదాస్, ముడవత్ శ్రీను నాయక్ పాల్గొన్నారు.

సరస్ మేళాను సద్వినియోగం చేసుకోండి

దేశంలో మహిళా ఆర్థిక సాధికారత కోసం నిర్వహిస్తున్న సరస్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిల్లి మాణిక్యరావు అన్నారు. గుంటూరులో నిర్వహిస్తున్న సరస్ డ్వాక్రా బజారును సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల నుంచి 600 స్వయం సహాయక సంఘాల ద్వారా 300 స్టాళ్లు ఏర్పాటు చేసిన మహిళలకు అభినందనలు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం

● తూర్పు ఎమ్మెల్యే నసీర్


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రతి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పని చేస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇంటి స్థలాలు, పింఛన్లు వంటి సమస్యలపై ప్రజల నుంచి ఎక్కువగా అర్జీలు వచ్చాయి. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధి సమాన స్థాయిలో అమలు చేస్తున్నామని తెలిపారు. నూతన పింఛన్లను సైతం త్వరలోనే ప్రభుత్వం అందించబోతుందని వెల్లడించారు. నియోజకవర్గంలో ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణంతోపాటు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. దీంతోపాటు సీఎంఆర్ఎఫ్ ద్వారా సుమారు రూ.7 కోట్లకుపైగా నిధులు పంపిణీ చేశామని వెల్లడించారు. తూర్పు నియోజకవర్గంలో ఎన్నడూలేని విధంగా తొలిసారి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

మహిళా వ్యాపారవేత్తల ప్రోత్సాహమే లక్ష్యం

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి


సరస్ మేళాలో డ్వాక్రా మహిళల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల ద్వారా అభివృద్ధిలోకి వచ్చే మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడమే లక్ష్యంగా సరస్ డ్వాక్రా మేళా నిర్వహిస్తున్నామని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు. గుంటూరులో నిర్వహిస్తున్న సరస్ మేళాను సోమవారం ఆమె నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించారు. డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, వారి ఉత్పత్తులను కొనుగోలు చేసి మహిళా వ్యాపారవేత్తలను అభినందించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించి, వారి ఉత్పత్తులను కొనుగోలు చేసి ముందుకు నడిపించాలన్నది సంకల్పమని, ప్రతిష్టాత్మకంగా 307 స్టాల్స్‌తో, ఆంధ్రప్రదేశ్‌లో ఇంత భారీ స్థాయిలో ఇప్పటివరకు ఎక్కడా జరగని విధంగా ఈ సరస్ మేళాను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సౌజన్యంతో నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. ఇలాంటి మేళాలు నిరంతరం కొనసాగాలని, మహిళలను మరింత ప్రోత్సహించేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

జగనన్న రీ-సర్వేలో అక్రమాలపై ఫిర్యాదుల వెల్లువ

● ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): జగనన్న రీసర్వే పేరుతో చేపట్టిన సర్వేలో అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన జాన్ సైదులు రీసర్వే, పాస్‌బుక్ వివరాల నమోదులో జరిగిన అన్యాయంపై ఫిర్యాదులు చేశారని అన్నారు. వారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారన్నారు.

29 నుంచి ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

● మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

గుంటూరు(తూర్పు), జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 29 నుంచి నాలుగు రోజుల పాటు గుంటూరులోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్టు ఆహ్వాన సంఘ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. గుంటూరులో సోమవారం జరిగిన సమావేశంలో గోడ ప్రతులను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. ఏఐకేఎస్ అధ్యక్షుడు అశోక్ ధావలే, కార్యదర్శి విజు కృష్ణన్, మాజీ కార్యదర్శి హానన్మొల్లా, కోశాధికారి కృష్ణ ప్రసాదు, రైతు సంఘాల కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావుతో పాటు వివిధ రైతాంగ ఉద్యమాలలో పాల్గొన్న 300 మంది రైతు నాయకులు ఈ సమావేశాలకు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి, సుందరయ్య కళా నిలయం అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు మాట్లాడుతూ సమావేశాలతో పాటు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వ్యవసాయ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ నెల నాలుగో శనివారం 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని సంక్రాంతి పండుగ సందర్భంగా వాయిదా వేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫలితంగా ఈ నెల 24వ తేదీన జరగవలసిన కార్యక్రమం 31న జరగనుంది.

పశు ఆరోగ్య రక్షణకు కృషి:అచ్చెన్న

ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పశుపోషణ స్థిరమైన ఆదాయ వనరుగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 19 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఉచిత పశు ఆరోగ్య శిబిరాల కరపత్రాలు, పోస్టర్లను సోమవారం విజయవాడలోని క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పశుఆరోగ్య రక్షణ, పాల ఉత్పాదకత, పశువ్యాధుల నివారణ, పశుపోషణ ఖర్చు తగ్గింపుపై చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వివరించారు.

సంక్రాంతిలోపు పీఆర్సీని నియమించాలి: యూటీఎఫ్

సంక్రాంతిలోపు పన్నెండో పీఆర్సీని నియమించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ప్రసాద్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023 నుంచి అమలు కావాల్సిన 12వ పీఆర్సీకి సంబంధించి రెండు సంవత్సరాల 5 నెలలు గడిచినా ఇంతవరకు పీఆర్సీని నియమించకపోవడంపై ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని వారు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రామీణ యువత.. ఉపాధి బాట..!

- సీడాప్ ద్వారా 34 కోర్సుల్లో ఉచితంగా శిక్షణ
- డీడీయూజీకేవై 1.0లో 10,596 మందికి ఉపాధి
- 13 వేల మందికి శిక్షణ లక్ష్యంతో 2.0 ప్రారంభం
- ఒక్కో కోర్సు పూర్తికావడానికి దాదాపు 4 నెలలు
- ఆ సమయంలో వసతి, భోజన సదుపాయం
- శిక్షణ పొందేవారికి ఎఫ్ఆర్ఎస్ హాజరు అమలు
- ప్రతి అభ్యర్థిపై ప్రభుత్వం చేసే ఖర్చు రూ.60 వేలు
- హెల్త్‌కేర్, ఎలక్ట్రికల్ రంగాల్లో 31 మందికి జర్మనీలో ఉద్యోగం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ అందించడం ద్వారా వారి ఉపాధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోంది. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన (డీడీయూజీకేవై)ను సమర్థంగా అమలుచేస్తున్న సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఏపీ (సీడాప్) సంస్థ... యువతకు పూర్తి ఉచిత శిక్షణ అందించడంతో పాటు వారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో డీడీయూజీకేవై 2.0ను ఈ నెల 1న ప్రారంభించింది. దీనిలో భాగంగా 13వేల మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ శిక్షణ పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో ఉంటుంది. ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీల ద్వారా సీడాప్ ఈ పథకాన్ని అమలుచేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వంద శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. వాటిని నిర్వహించే ఏజెన్సీలే శిక్షణ పొందే యువతకు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నాయి. ప్రతి కోర్సు కనీసం 90 రోజులు ఉంటుంది. సెలవులతో కలిపి కోర్సు పూర్తి కావడానికి దాదాపు 4నెలలు పడుతోంది. శిక్షణ కేంద్రాలకు సమీపంలోనే వసతి ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా శిక్షణ పొందే అవకాశం లభిస్తోంది. ఒక్కో అభ్యర్థిపై కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం సగటున రూ.60వేలు ఖర్చు చేస్తోంది.

జర్మనీలోనూ ఉద్యోగాలు

హెల్త్‌కేర్, ఎలక్ట్రికల్ రంగాల్లో జర్మనీలోనూ సీడాప్ ఉద్యోగావకాశాలు కల్పించింది. ఇందు కోసం తొలుత 191 మందికి జర్మన్ భాషపై శిక్షణ ఇచ్చింది. వారిలో 67 మంది నర్సులు జర్మన్‌లో బీ2 లెవెల్‌ను పూర్తిచేశారు. 31 మందికి జర్మనీలో ఉద్యోగాలు లభించాయి. వారిలో 12 మంది ఉద్యోగాల్లో చేరగా, మరో 19 మంది ఫిబ్రవరిలో వెళ్తున్నారు. మరో 60 మంది నర్సులు జర్మన్ భాష నేర్చుకుంటున్నారు. 17 మంది ఎలక్ట్రీషియన్లు ఏ2 స్థాయి శిక్షణ పూర్తిచేసుకున్నారు. వారికీ ఆ దేశంలో ఉద్యోగాలు వచ్చాయి. నెలకు రూ.2.6 లక్షల జీతం వారికి అందుతోంది. సీడాప్ ద్వారా శిక్షణ పొందినవారికి గత ప్రభుత్వంలో 75శాతం మేర ఉద్యోగాలు వచ్చాయి. దానిని కూటమి ప్రభుత్వం 77 శాతానికి పెంచింది. రాష్ట్రంలో ఉద్యోగాలు పొందిన వారిలో గుంటూరులో 1,566 మంది, కృష్ణాలో 1,050, ఎన్టీఆర్‌లో 988, ప్రకాశంలో 673, నెల్లూరులో 426, తిరుపతిలో 300, అనంతపురంలో 238, ఏలూరులో 293, పశ్చిమగోదావరిలో 244, కాకినాడలో 235 మంది ఉన్నారు.

ఉపాధి కల్పన తర్వాత ట్రాకింగ్

శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందిస్తారు. ఆ తర్వాత వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ఏజెన్సీలదే. 2025లో 20,106 మందికి శిక్షణ ఇవ్వగా, 10,596 మందికి ఉపాధి లభించింది. డీడీయూజీకేవై 1.0లో ఇంకా కొంత మందికి ఉపాధి కల్పించే ప్రక్రియ కొనసాగుతోంది.

34 రంగాల్లో శిక్షణ

డీడీయూజీకేవై కింద 34 రంగాల్లో గ్రామీణ యువతకు శిక్షణ ఇస్తున్నారు. 18-35ఏళ్ల వయసున్న వారు దీనికి అర్హులు. టెన్త్, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన వారికి పలు రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ అసెంబ్లీ ఆపరేటర్, ఆటోమేటివ్ అసెంబ్లీ అసిస్టెంట్ తదితర కోర్సులకు 8వ తరగతి అర్హతతోనే శిక్షణ కల్పిస్తున్నారు.

- ఇంటర్, పాలిటెక్నిక్ పూర్తయిన వారికి రూఫ్ టాప్ సోలార్ గ్రిడ్ జూనియర్ ఇంజనీర్ కోర్సులో ప్రవేశం లభిస్తుంది.
- ఇంటర్ అర్హతతో... జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, టూరిజంలో గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, లాజిస్టిక్స్‌లో సప్లై చైన్ ఎగ్జిక్యూటివ్, వేర్‌హౌస్ క్లెయిమ్స్ కోఆర్డినేటర్, కొరియర్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్స్... మీడియా- ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో క్యారెక్టర్ డిజైనర్, ఎలక్ట్రానిక్స్‌లో ఈ-వేస్ట్ హ్యాండ్లర్, ఆర్థిక రంగంలో బ్యాంక్ అస్యూరెన్స్ రిలేషన్‌షిప్ అసోసియేట్, బ్యాక్ ఆఫీస్ అసోసియేట్, గ్రీన్ ఎనర్జీలో సోలార్ పీవీ ఇన్‌స్టాలర్, సోలార్ ప్యానెల్ ఇన్‌స్టలేషన్ టెక్నీషియన్ కోర్సుల్లో చేరవచ్చు.
- టెన్త్ అర్హతతో... హెల్త్‌కేర్ రంగంలో హోమ్ హెల్త్ ఎయిడ్, ఎలక్ట్రానిక్స్‌లో మల్టీ స్కిల్ టెక్నీషియన్, అసెంబ్లీ లైన్ ఆపరేటర్, టెలికాంలో లైన్ అసెంబ్లర్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నీషియన్, కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు.
- ఐటీఐ అర్హత కలిగిన వారికి ఆటోమోటివ్ ఐఐవోటీ అప్లికేషన్ టెక్నీషియన్, ఆటోమోటివ్ ఎలక్ట్రీషియన్ టెక్నీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ అందుతోంది.

ఉద్యోగం వచ్చిన తర్వాత 3 నెలల పాటు సీడాప్ వారిని ట్రాకింగ్ చేస్తుంది. ఇకనుంచి దానిని 6 నెలలకు పెంచుతున్నారు. అంటే శిక్షణ అనంతరం పొందే ఉద్యోగంపై 6నెలలు పరిశీలన చేస్తారు. దానికి ఏజెన్సీనే బాధ్యత తీసుకుంటుంది. అలాగే సీడాప్ కంట్రోల్ కమాండ్ సెంటర్ ద్వారా శిక్షణను పర్యవేక్షిస్తోంది. శిక్షణ పొందేవారికి ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం అమలుచేస్తున్నారు.

తిరుమలపై వైసీపీ కుట్ర: భాను ప్రకాశ్

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): హిందువుల పవిత్ర క్షేత్రమైన తిరుమల లక్ష్యంగా వైసీపీ శక్తులు వ్యవస్థీకృత కుట్రలు చేస్తున్నాయని టీటీడీ పాలక మండలి సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు కిలారు దిలీప్, అడ్డూరి శ్రీరామ్‌తో కలసి విలేకర్లతో మాట్లాడారు. దేవ దేవుడి సొమ్ము దొంగిలిస్తే... అదేదో చిన్న దొంగతనంగా అభివర్ణిస్తూ, దొంగలించిన వ్యక్తినే స్వామి భక్తుడిని చేశారంటూ మండిపడ్డారు. చట్టంలోని లోపాలను ఆసరాగా చేసుకుని జగన్ పార్టీ నేతలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 2019 నుంచి 2024 వరకూ ధార్మిక క్షేత్రంలో అనేక దాపరికాలు, అక్రమాలు జరిగాయన్న బోర్డు సభ్యుడు... భూమన కరుణాకర్ రెడ్డి సహా తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని హెచ్చరించారు. టీటీడీ నిబంధనల మేరకే జంగా కృష్ణమూర్తికి స్థలం కేటాయింపును వ్యతిరేకించామని భాను ప్రకాశ్ స్పష్టం చేశారు.

గడిచిన 21 రోజుల్లో శ్రీశైల మల్లన్నకు రూ.3,72,50,251 హుండీ ఆదాయం లభించింది. చంద్రావతి కల్యాణ మండపంలో సోమవారం పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ హుండీ ఆదాయం లెక్కింపు కొనసాగింది.



పోటీల్లో విజేతలకు కప్ అందజేస్తున్న భాష్యం హనుమంతరావు తదితరులు

దృఢ సంకల్పంతో సాగితే విజయం సొంతం

- ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డీసీపీ సరిత

గుంటూరు(విద్య), జనవరి 12 (ఆంధ్రజ్యోతి): లక్ష్య సాధన కోసం దృఢ సంకల్పంతో ముందుకు సాగితే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డీసీపీ కె.జి.వి. సరిత అన్నారు. భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో రెండు రోజులుగా గుంటూరులో జరుగుతున్న క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సరిత మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సహజమని, ఈ రోజు ఓడినవారు రేపు గెలుస్తారన్నారు. పోటీలో పాల్గొనడమే ప్రధాన లక్ష్యం కావాలని సూచించారు. ఓటమి శాశ్వతం కాదని అది భవిష్యత్తు విజయానికి మార్గం అవుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి జాతీయ క్రీడాకారులు అన్నారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంత రావు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ ఉద్యోగాల పేరిట సైబర్ నేరగాళ్ల ఎర

- ఆన్‌లైన్ ప్రకటనలతో మోసపోవద్దు.. సీఐడీ ఎస్పీ రాణా హెచ్చరిక

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): విదేశాల్లో ఉద్యోగాలంటూ సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక ప్రకటనలు నమ్మి యువత మోసపోవద్దని ఏపీ సీఐడీ అప్రమత్తం చేసింది. అధిక వేతనాలు, ఆకర్షణీయమైన ఉద్యోగాలంటూ ఫేస్‌బుక్, ఇన్‌స్టా, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే ప్రకటనలు నమ్మవద్దని సీఐడీ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచించారు. సోషల్ మీడియా ద్వారా ఫేక్ రిక్రూట్మెంట్ ఏజెన్సీలు యువతను మోసం చేసి విదేశాల్లో సైబర్ బానిసల్ని చేసి అమానుషంగా వ్యవహరించిన వైనాన్ని మంగళగిరిలోని ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయన విలేకర్లకు వివరించారు. రోజు రోజుకూ పెచ్చుమీరుతున్న సైబర్ ముఠాలు థాయ్‌లాండ్, కంబోడియా, మయన్మార్, లావోస్ వంటి దేశాల్లో మన దేశ యువతను నిర్బంధించి సైబర్ బానిసత్వం చేయించారని తెలిపారు. ఇటీవల కేంద్ర హోం, విదేశీ వ్యవహారాల శాఖలు ఆయా దేశాల నుంచి సైబర్ బానిసల్ని విడిపించి తీసుకొచ్చాయని, అందులో ఏపీకి చెందిన 120మంది అనుభవాలు, ఇబ్బందుల్ని సీఐడీ ఎస్పీ వివరించారు. విదేశాల్లో క్రిప్టో, కాల్ సెంటర్, డిజిటల్ మార్కెటింగ్ ఉద్యోగం ఉందని, వీసా అక్కర్లేదంటూ నకిలీ ఏజెన్సీలు ఆశపెట్టి తీసుకెళ్లి రోజుకు 15గంట నుంచి 18గంటల పాటు సైబర్ మోసాలు చేయిస్తున్నాయని చెప్పారు. నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోకపోతే శారీరక, మానసిక వేధింపులకు పాల్పడుతూ జీతాలు, పాస్ పోర్టు ఇవ్వకుండా అమానుషంగా వ్యవహరిస్తున్నట్లు వివరించారు. కనుక, సోషల్ మీడియాలో వచ్చే ఉద్యోగ ప్రకటన లింకులు ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని, 1930కు ఫోన్ చెయ్యాలని సీఐడీ ఎస్పీ కోరారు. విదేశాల్లో ఉన్న సైబర్ ముఠాల్లోని కింగ్ పిన్‌లపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసి రప్పించి జైలుకు పంపుతామన్నారు.

గణతంత్ర వేడుకలకు క్రికెటర్ దీపికకు ఆహ్వానం

హిందూపురం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు అంధ మహిళల టీ 20 జట్టు క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఆహ్వానం అందింది. శ్రీసత్యసాయి జిల్లా అమరాపురం మండలం తంబాలహట్టి గ్రామంలోని ఆమె ఇంటికి తపాలా శాఖ అధికారులు సోమవారం వెళ్లి.. ఆహ్వాన పత్రికను అందించారు.

లేపాక్షిలో డిస్కౌంట్ సేల్: మంత్రి సవిత

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని కళాకారుల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సవిత అన్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా ఈ నెలాఖరు వరకూ లేపాక్షిలో 10% నుంచి 30% డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఆమె ప్రకటించారు.

అమరావతి ప్రాంతాన్ని ఫ్రీజోన్‌గా ప్రకటించాలి

- జగన్ వివాదాస్పద వ్యాఖ్యలు సరికాదు: రామకృష్ణ

అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్‌గా ప్రకటించి, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా మూడు రాజధానుల పేరుతో అమరావతి అంశాన్ని నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు ప్రతిపక్ష నేతగా మళ్లీ అమరావతిపై వివాదాస్పదంగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు.

పీపీపీ జీవోలను భోగిమంటల్లో కాల్చండి: ఈశ్వరయ్య

వైద్య కళాశాలల పీపీపీ జీవోలను ఈనెల 14న భోగిమంటల్లో వేసి దహనం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య తమ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'ఖర్చు ప్రభుత్వానికి - లాభం ప్రైవేటు వ్యక్తులది' అనే విధంగా ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబడుతున్నామని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో చోరీ

బంగారు, వెండి నగలతో పాటు సీసీ కెమెరాల బాక్స్‌నూ ఎత్తుకెళ్లిన దొంగలు

- చోరీకి గురైన సొత్తు విలువ సుమారు రూ.40 లక్షలు
- నవంబరు 1న తొక్కిసలాట నేపథ్యంలో అప్పటి నుంచి ఆలయం మూసివేత
- రెండ్రోజుల క్రితం వరకూ పోలీస్ పహారా
- ప్రైవేటు సెక్యూరిటీ ఏర్పాటు చేసుకుంటామన్న నిర్వాహకులు



అలంకరించిన నగలు, ఇతర వస్తువులు ఎత్తుకెళ్లడంతో బోసిపోతున్న స్వామి విగ్రహం

పలాస, జనవరి 12(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. స్వామివారికి అలంకరించిన బంగారు నామాలు, వెండి శంఖ, చక్రాలు, కవచంతో పాటు మూడు హుండీలను పగలగొట్టి నగదు తస్కరించారు. వీటి విలువ రూ.40 లక్షల వరకూ ఉంటుందని అంచనా. ప్రధాన గేటు నుంచి ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు చోరీ చేసి అనంతరం ఆలయం పక్కనే ఉన్న ఐరన్ గ్రిల్‌ను తొలగించి ఉడాయించారు. ఘటనా స్థలాన్ని కాశీబుగ్గ డీఎస్పీ షహబాజ్ అహ్మద్, సీఐ వై.రామకృష్ణ పరిశీలించారు. కాశీబుగ్గకు చెందిన ఆధ్యాత్మికవేత్త హరిముకుంద పండా ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని రెండేళ్ల క్రితం నిర్మించారు. స్వామివారికి 11 కిలోల వెండి ఆభరణాలతో పాటు 9 తులాల బంగారు నామాలు చేయించి ఇటీవలే అలంకరించారు. గతేడాది నవంబరు 1న కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది భక్తులు మృతి చెందగా, 17 మంది వరకూ తీవ్ర గాయాలైన విషయం విదితమే. ఈ ఘటన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీ నియమించి వారి ఆదేశాల మేరకే పనులు చేయించి ఆలయాన్ని తెరవాలని ఆంక్షలు విధించింది. అప్పటి నుంచి ఆలయాన్ని మూసివేశారు. ఈ క్రమంలో సోమవారం వేకువజామున ముకుంద పండా అల్లుడు శివకుమార్ ఆలయం తలుపులు తెరిచేందుకు వెళ్లగా ప్రధాన గేటు తాళం చెవి పెట్టగానే తాళం తెరుచుకుంది. అనుమానంతో ప్రధాన ఆలయంలోకి వెళ్లి చూసి స్వామికి అలంకరించిన వెండి, బంగారు ఆభరణాలన్నీ చోరీకి గురైనట్టు గుర్తించారు. వెంటనే ధర్మకర్త ముకుంద పండా, కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు. హుండీల్లో రూ.4 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. కాగా రెండు రోజుల క్రితమే కాశీబుగ్గ సీఐ వై.రామకృష్ణ మందిరాన్ని సందర్శించి విగ్రహాలకు ఉంచిన ఆభరణాలను భద్రపరచాలని, నిఘా వ్యవస్థ పటిష్ఠం చేయాలని ఆదేశించారు. ఇంతలోనే దొంగలు చొరబడి ఆలయంలో ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు.

పోలీస్ పహారా కొనసాగి ఉంటే..

తొక్కిసలాట తరువాత ప్రభుత్వం ఆలయం వద్ద పోలీసు పహారా ఏర్పాటు చేసింది. ఆలయంలో అభివృద్ధి పనులతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తరువాత ప్రభుత్వానికి త్రిసభ్య కమిటీ నివేదిక ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే దీన్ని తెరవాల్సి ఉంది. ఇక తమకు పోలీసు భద్రత అవసరం లేదని, ప్రైవేటు సెక్యూరిటీ పెట్టుకుంటామని నిర్వాహకులు చెప్పడంతో రెండు రోజుల క్రితమే పోలీసు పహారా ఎత్తివేశారు. ఇంతలోనే చోరీ జరగడం గమనార్హం. ఆలయ భద్రతకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల బాక్స్‌ను, డీవీడీలను దొంగలు ఎత్తుకెళ్లారు. ప్రధాన మార్గం, స్వామి వారి ఆలయం ఎదుట ఉన్న కెమెరాలను తొలగించిన తరువాతే చోరీకి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మాజీ మంత్రి అప్పల సూర్యనారాయణ కన్నుమూత



శ్రీకాకుళం, అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ కన్ను మూశారు. శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో ఆదివారం తన నివాసంలో కిందపడిన ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు. 2024 సెప్టెంబరులో ఆయన కిందపడడంతో మెదడుకు సంబంధించి శస్త్ర చికిత్స జరిగింది. ఆదివారం ఆయన మళ్లీ కిందపడ్డారు. వయోభారం, తాజా గాయాల నేపథ్యంలో ఆయన పరిస్థితి విషమంగా మారి కన్నుమూశారు.

నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం

శ్రీకాకుళం రాజకీయాల్లో గుండ అప్పల సూర్యనారాయణ తనదైన ముద్ర వేశారు. 1981లో శ్రీకాకుళం మున్సిపాల్టీ వైస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరి 1985 నుంచి 2004 వరకు వరుసగా నాలుగుసార్లు శ్రీకాకుళం ఎమ్మెల్యేగా విజయం సాధించి రికార్డు సృష్టించారు. రెండుసార్లు మంత్రిగా పనిచేసి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. 2014లో ఆయన సతీమణి లక్ష్మీదేవి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంగళవారం శ్రీకాకుళంలో అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతి పట్ల టీడీపీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. సూర్యనారాయణ మృతి పట్ల సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మాజీ సీఎం రోశయ్య సతీమణి మృతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే తలసాని, బొలిశెట్టి ప్రభాకరరావు తదితరులు



శివలక్ష్మి

సికింద్రాబాద్, వేమూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి శివలక్ష్మి (86) సోమవారం హైదరాబాద్ అమీర్‌పేటలోని తమ నివాసంలో మృతి చెందారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం దేవరయాంజాల్ పరిధిలోని రోశయ్యకు చెందిన ఫామ్ హౌస్‌లో ఆమె దహన సంస్కారాలను నిర్వహించారు. ఆమెకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. వేమూరుకు చెందిన లక్ష్మయ్య, మాణిక్యమ్మలకు 1950, జూన్ 4న శివలక్ష్మి జన్మించారు. కొణిజేటి రోశయ్యతో ఆమె వివాహం జరిగింది. రాజకీయరంగంలో నిత్యం తలమునకలై ఉండే రోశయ్యకు ఆమె అడుగడుగునా అండగా నిలిచేవారు. శివలక్ష్మి మరణవార్త తెలియగానే పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు, కార్యకర్తలు రోశయ్య నివాసానికి తరలివచ్చారు. పార్థివదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి, నివాళులర్పించారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, వి.హన్మంతరావు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, డాక్టర్ కోట నీలిమ, ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ పీవీ రవిశేఖర్ రెడ్డి, తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ తదితరులు నివాళులర్పించారు. వాసవీ సత్ర సముదాయం అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. కాగా శివలక్ష్మి మృతి వార్త వినగానే రోశయ్య కుటుంబంతో సన్నిహిత సంబంధాలు, బంధుత్వం కలిగిన వేమూరు ప్రాంత వాసులు పలువురు సంతాపం తెలిపారు.

రెరా అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనొద్దు: చైర్మన్ శివారెడ్డి




అమరావతి, తుళ్లూరు జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఏపీ రెరాలో ఇప్పటి వరకు నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఏపీ రెరా చైర్మన్ శివారెడ్డి కోరారు. సోమవారం సీఆర్‌డీఏ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన రెరా కమిటీ ఏర్పాటై నాలుగు నెలలైందని, ఈ సందర్భంగా, కొనుగోలుదారుల ప్రయోజనాలే లక్ష్యంగా ఉమ్మడి 13 జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రెరా అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్లు, ఫ్లాట్‌లు కొని వినియోగదారులు నష్టపోవద్దని సూచించారు. 2019లో ప్రభుత్వం మారడం, కరోనా పరిణామాల వల్ల చాలా మంది నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు రెరాలో వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోలేదని తెలిపారు. అలాంటివారికి మార్చి 31 వరకు అవకాశం కల్పించామని తెలిపారు. అలాగే, ప్రాజెక్టు పురోగతి గురించి దాఖలు చేసి, క్వార్టర్లీ అప్డేట్స్ సకాలంలో దాఖలు చేయని వారికి కూడా 50 శాతం పెనాల్టీపై దాఖలు చేసే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అథారిటీలో తమ ప్రాజెక్టులను నమోదు చేసుకోని వారు కనీసం ప్రకటనలు ఇవ్వడం గానీ, విక్రయించడంగానీ, అగ్రిమెంట్ చేసుకోవడం గానీ చేయకూడదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపైన ప్రాజెక్టు వ్యయంలో 10 శాతం పెనాల్టీ విధిస్తామని చైర్మన్ శివారెడ్డి హెచ్చరించారు. డాక్యుమెంటేషన్ అంతా రెరా వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చన్నారు. ఈ నెల 28, 29 తేదీల్లో కడపలో అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు.



కోనసీమలో సంక్రాంతికి హెలికాప్టర్ రైడ్!

నరసాపురం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఓ ఐదు వేలు మీవి కావనుకుంటే సంక్రాంతికి హెలికాప్టర్ రైడ్ చేయెుచ్చు! హైద్రాబాద్‌కు చెందిన విహాగ్ సంస్థ పండగ 3 రోజులూ ఈ అవకాశం కల్పిస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర కాలేజీలో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. రైడ్‌లో.. అంతర్వేదిఆలయం, సాగర తీరం, లైట్ హౌస్, అన్న చెల్లెళ్ల గట్టు, కోనసీమ జిల్లాలోని కొబ్బరి చెట్ల అందాలను వీక్షించొచ్చు. టికెట్ ధర రూ.5వేలు కాగా, 25 కి.మీ.మేర 25 నిమిషాల పాటు గగనంలో విహరించొచ్చు!.



భోగి పిడకలతో శంఖు చక్రాలు

మామిడికుదురు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): పిడకలతో ఏర్పాటు చేసిన ఈ శంఖు చక్రాలు, స్వామి తిరునామం ఆకట్టుకుంటున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లి బాలబాలాజీ సన్నిధిలో భోగి పండుగను పురస్కరించుకుని వీటిని సిద్ధం చేశారు. భోగి సంప్రదాయం, వైష్ణవ పరంపర కలిసి ప్రతిబింబించేలా వీటిని సిబ్బంది తయారుచేశారు.



పెయ్యలే పుట్టాలి..!

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

'మేలు జాతి పశుగణం వృద్ధి చెందాలి. ఇందుకోసం ఏడాదికో పెయ్య దూడ పుట్టాలి. పాల ఉత్పత్తి పెరగాలి. తద్వారా పశుపోషకుల ఆదాయం రెట్టింపు కావాలి...' ఈ లక్ష్యంతో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ముందుకెళ్తోంది. ఈ క్రమంలో 90 శాతం కచ్చితత్వంతో మేలు రకం పెయ్య దూడలే పుట్టాలన్న సంకల్పంతో కృత్రిమ గర్భధారణ కేంద్రాల ద్వారా పశుసంవర్ధక శాఖ లింగ నిర్ధారణ వీర్య నాళికలను కేవలం రూ.150కే పంపిణీ చేస్తోంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పశుసంపద, పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. రాష్ట్రంలో 9,326 కృత్రిమ గర్భధారణ కేంద్రాల

- పశుపోషకులు ఏడాదికో దూడ పొందటమే లక్ష్యం
- రూ.150కే లింగ నిర్ధారిత వీర్య నాళికల పంపిణీ
- 90% కచ్చితత్వంతో పశుసంవర్ధక శాఖ చర్యలు
- మేలు జాతి పెయ్యలతో పాల ఉత్పత్తి పెరుగుదల



ద్వారా ఇప్పటికే 2.32 లక్షల లింగ నిర్ధారణ వీర్య నాళికలను ఉపయోగించారు. మేలు జాతి ఆవులు, గేదెలకు ఈ లింగ నిర్ధారణ వీర్య నాళికలను అందిస్తున్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 30లక్షల లింగ నిర్ధారణ వీర్య నాళికలను రూ.30కోట్ల ఖర్చుతో 20లక్షల మంది పశువులకు పంపిణీ చేయాలని పశు సంవర్ధకశాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ విధానంలో ఇప్పటికే 21,577 పెయ్య దూడలు పుట్టినట్లు పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. పశుపోషకులు ఏడాదికో దూడ పొంది, ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి పశుసంవర్ధకశాఖ ఒక ప్రణాళిక రూపొందించింది. శాస్త్రీయ పశుపునరుత్పత్తి యాజమాన్యాన్ని పాటించాలి. ఈతకు.. ఈతకు మధ్య కాల వ్యవధిని 12-14 నెలలకు తగ్గించాలి. 36-40 నెలల వయస్సుకు మొదటి ఈత ఈనాలి. ఆరోగ్యవంతంగా ఎదిగిన పడ్డ, పెయ్య 24-30 నెలల్లో మొదటి ఎదకు రావాలి. ఎదకు వచ్చిన 12-24 గంటల్లో కృత్రిమ గర్భధారణకు వీర్య నాళికను ఉపయోగించాలి. గర్భధారణ తర్వాత 21 రోజులకు ఎదకు రాకపోతే 60 రోజులకు చూడి పరీక్ష చేయించాలి. చూడి కడితే పాలు తగ్గుతాయనేది అపోహ మాత్రమే. అయితే చూడి చివరి రెండు నెలల్లో పాలు పితకడం ఆపాలి. చివరి మూడు నెలల్లో అదనపు దాణా అందించాలి. మళ్లీ ఎదకు వస్తే కృత్రిమ గర్భధారణ చేయించాలి. రెండు కన్నా ఎక్కువ సార్లు ఇలావస్తే గర్భకోశ వ్యాధుల పరీక్ష, చికిత్స చేయించాలని పశుపోషకులకు పశువైద్యులు సూచిస్తున్నారు. ఇందుకోసం ఈనెల 19నుంచి 31వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నారు. ఎదకు రాని, చూడి కట్టని పశువులకు పరీక్షలు నిర్వహించి, సూచనలిస్తారు. గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేసి, తగిన వైద్యసేవలు అందించనున్నారు. ఎదలో ఉన్న పశువుల్ని గుర్తించి, కృత్రిమ గర్భధారణ సేవలు అందించి, పశుపోషణ, యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా సామూహికంగా వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తారు.

కోట్లలో 'బరి'గీసి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక బరులు ఏర్పాటు చేస్తున్నారు. అదే స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. బరి ఏర్పాటు, నిర్వహణ ఎంతో శ్రమ, ఖర్చుతో కూడుకున్నది. అధికార పార్టీ పెద్దలను ఒప్పించాలి. పోలీసులను ప్రసన్నం చేసుకోవాలి. ఊరిలో బరి ఎక్కడ నిర్వహించాలి? అతిథులకు రూమ్‌లు, వంట వాళ్లు, షామియానాలు, స్టేజీ ఏర్పాట్లు, సెక్యూరిటీ, బౌన్సర్లు, కత్తులు, మద్యం, కార్ పార్కింగ్‌లు వంటి సదుపాయాలు ఎలా కల్పించాలి? తదితర విషయాల్లో సంక్రాంతి పండగకు ఆర్నెల్లు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. ఒక బరి నిర్వహించాలంటే పది లక్షల నుంచి నుంచి మూడు కోట్ల వరకు ఖర్చవుతుంది. ఇప్పుడు కోడి పందేలంటే కోట్లలో వ్యాపారం. ప్రధానంగా ప్రజాప్రతినిధులు నేరుగా కాకుండా తమ వారితో వీటిని నిర్వహిస్తుంటారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం చుట్టు పక్కల ప్రాంతాలలో ఈసారి కోడి పందేలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.

భీమవరంలో భారీ బరులు

భీమవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో కొన్ని బరులలో ఒక్కొక్క దానికి రూ.3 కోట్లపైనే ఖర్చు చేశారు. బరి కోసం స్థల సేకరణ, చదును, స్టేజీల నిర్వహణ, షామియానా, వాటర్ బాటిల్స్, మద్యం, భోజనాలు, రూమ్‌లు, కోళ్లకు షామియానాలు, కార్ పార్కింగ్, సెక్యూరిటీ సిబ్బంది, బౌన్సర్లు, విద్యుత్ సౌకర్యం, ఏసీలు, జనరేటర్లు, కత్తులు, పూలదండలు, కూలీలు, కత్తులు కట్టేవారు, కోళ్లతో పందేలు జరిపే వారికి జీతభత్యాలు వంటివి అనేక ఖర్చులు ఉంటాయి.

6 నెలల ముందే రూమ్‌లు బుకింగ్

కోడి పందేలకు వచ్చే అతిథుల కోసం ప్రత్యేకంగా రూమ్‌లను బుక్ చేస్తారు. ప్రస్తుతం భీమవరంలో రూమ్ ఒక్కోటి.. మూడు రోజులకు 30 వేల నుంచి లక్ష రూపాయల వరకు పలుకుతోంది. మూడు నుంచి ఆరు నెలల ముందుగానే అడ్వాన్స్ చెల్లించి రూమ్‌లను అతిథుల కోసం రిజర్వు చేస్తారు. రూమ్‌ల కోసం రూ.30 లక్షలపైనే ఖర్చు చేస్తున్నారు.

సెక్యూరిటీ, బౌన్సర్లు

కోడి పందేల సందర్భంగా క్రమశిక్షణగా ఉండేందుకు సెక్యూరిటీ, బౌన్సర్లను ఏర్పాటు చేసుకుంటారు. స్టేజీలు, టెంట్ల నిర్వహణకు సూపర్‌వైజర్లు ఉంటారు. అతిథులకోసం కొన్నిచోట్ల కర్పూరందండలు ఏర్పాటు చేస్తారు. అవి ఒక్కోటి రూ.10 వేలు పలుకుతుంది.

కోతాటకు వేలం

కోడి పందేల బరుల వద్ద జూదానికి పెద్దపీట వేస్తారు. కోతాట నిర్వహణకు వేలం నిర్వహిస్తారు. ఎక్కువగా చెల్లించిన వారికి నిర్వహించుకునే విధంగా అనుమతి ఇస్తారు. వారు కోతాటను నిర్వహిస్తూ కేబుల్ (కొంత నగదు) వసూలు చేసుకుంటారు. ఇది ప్రధాన ఆదాయ వనరు కావడంతో చాలా మంది పోటీ పడతారు. కోతాట ఆడేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది లక్షలాది రూపాయలతో వస్తారు. డెల్టా ప్రాంతంలో ఒక్క బరిలో కోతాట నిర్వహణకు రూ.1.20 కోట్లకు వేలంలో ధర పలికినట్లు సమాచారం.

25 ఎకరాలతో పార్కింగ్

కోడి పందేలకు ఎక్కువగా కార్లలో వస్తుంటారు. పార్కింగ్ సౌకర్యం ఉన్నచోటకే అత్యధికంగా అతిథులు వెళుతుంటారు. కాళ్ల మండలంలో ఒక బరికి 25 ఎకరాలు పార్కింగ్ స్థలం కేటాయించారు.

పోలీసులకు మామూళ్లు

కోడి పందేల బరుల నిర్వహణకు అనధికారికంగా పోలీసుల అనుమతులు తప్పనిసరి. బరి స్థాయిని బట్టి నగదు, బైండోవర్‌కు వ్యక్తులను ఇవ్వవలసి ఉంటుంది. ప్రస్తుతం సాధారణ బరికి 3 రోజులకు గాను రూ.1.50 లక్షలు, పెద్ద బరులకు రూ.10లక్షలు ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. కత్తులతో పందేలు నిర్వహించినా, డింకీ పందేల(కత్తులు లేకుండా)ను నిర్వహించినా కేసులు కడుతున్నట్లు సమాచారం. కానిస్టేబుళ్లు, ఐడీ పార్టీ, విజిలెన్స్ ఇలా అనేక మంది బరులు వద్దకు వెళ్లి మరీ నగదు తెచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మాకూ ఇవ్వండి

సంక్రాంతి పండగకు నిర్వహించే కోడి పందేలలో సంప్రదాయం కోసమని కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. కొందరు డబ్బులు పోగొట్టుకుంటుండగా, మరికొంతమంది జేబులు నింపుకొంటున్నారు. మరికొంతమంది గ్రామాల అభివృద్ధికి ఉపయోగిస్తున్నారు. కోడి పందేల ప్రారంభంలో గ్రామాల అభివృద్ధికి కేబుల్ వసూలు చేస్తున్నామని చెప్పి, నిర్వాహకులు చిల్లిగవ్వ ఇవ్వకుండా జేబులో వేసుకుంటున్నారు. కాగా తాడేపల్లిగూడెం మండలంలోని ఓ గ్రామంలో పందేలకు గాను గ్రామ పెద్దలు అనుమతిస్తూ ఊరికి మంచినీటి ట్యాంకర్‌ను కేబుల్ కింద వసూలు చేశారు.

పందెగాళ్లు.. ప్రధాన భూమిక

కోడి పందేల్లో పందెగాళ్లు ప్రధాన భూమిక పోషిస్తారు. ఫలానా వారు ఏ బరిలో ఉంటే అక్కడ పందేలు బాగా జరుగుతాయని నానుడి. దీంతో బరుల నిర్వాహకులు పందెగాళ్లను ఆకర్షిస్తారు. ఎక్కువ మంది నుంచి ఆహ్వానం, ఒత్తిడి పెరగడంతో పందెగాళ్లు కేబుల్‌లలో తమకూ కొంత వాటా ఇవ్వాలనే డిమాండ్ పెరిగింది. వాటాను బట్టి వారు ఆయా కేంద్రాలకు వెళుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

- ఆకివీడు రూరల్, ఆంధ్రజ్యోతి

రకరకాల వంటకాలతో భోజనాలు

కోడి పందేలలో ప్రధానంగా ఆతిథ్యంపై ఎక్కువగా మక్కువ చూపిస్తారు. అతిథులకు రకరకాలైన వంటకాలు వడ్డిస్తారు. డెల్టా ప్రాంతంలో లభించే అన్ని రకాల మాంసాహారం అందజేస్తారు. చికెన్, మటన్‌తో పాటు సముద్రం చేపలు, రొయ్యలు, పీతలు, పులసలు వంటి వాటితో విందు ఏర్పాటు చేస్తారు. రోజూ ప్రత్యేక వంటకాలుంటాయి. 3రోజుల్లో వీఐపీలు, ఇతరులు, సుమారు 20 వేల మందికి భోజనాలు ఏర్పాటు చేస్తారు. ఇందుకు రూ.50 లక్షలపైనే ఖర్చవుతున్నట్లు సమాచారం.

బరుల్లో భారీ ఏర్పాట్లు

పందేల బరుల ఏర్పాటులో షామియానా ప్రధానమైనది. బరుల వద్ద స్టేజీలు, బారికేడ్లు, వీఐపీ స్టాండ్‌లు వంటివి ఏర్పాటు చేస్తారు. జూదానికి ప్రత్యేక టెంట్లు వేస్తారు. వీఐపీల కుర్చీలు, సాధారణ కుర్చీలు, బల్లలు ఇతరత్రా సమకూరుస్తారు. ఇంకా విద్యుత్ లైట్లు, ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు, జనరేటర్లు అన్నింటికి కలిపి సుమారు 30 లక్షల వరకు ఖర్చు అవుతుంది.



స్టేటస్‌ను బట్టి మద్యం బ్రాండ్లు

కోడి పందేలలో భాగంగా మద్యం కూడా ఉంటుంది. అతిథుల స్టేటస్‌ను బట్టి వారికి ఇష్టమైన బ్రాండ్ అందజేస్తారు. మూడు రోజులు మద్యం ఏరులై పారుతుంది. ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినచోట అందజేస్తారు. మద్యంలో మంచింగ్ కోసం రకరకాల వంటకాలు ఉంటాయి. మద్యం కోసం కొన్ని బరుల వద్ద రూ.20 లక్షల నుంచి 30 లక్షలు వరకు ఖర్చు చేస్తున్నారు.

కత్తులు.. ప్రత్యేకం



కోడి పందేలలో కీలకమైనది కత్తి. పందేల్లో జయాపజయాలను ఇదే నిర్ణయిస్తుంది. ఇందుకు ఉపయోగించే కత్తుల కోసం రూ.5 లక్షల వరకు వెచ్చిస్తారు. ఒక్కొక్క కత్తి రూ.600 అవుతుంది. ఒక్కో బరి వద్ద సుమారు 500 కత్తులు సిద్ధంగా ఉంచుతారు. కత్తులు వేసేవారు నాణ్యమైన వాటిని ఎంపిక చేస్తారు. కత్తులు వేసే వారికి అదనంగా కొంత మొత్తంతోపాటు భోజనాలు, ఇతర ఖర్చులు చెల్లిస్తారు.



హు.. హు... హూ

చలికి దుప్పటిలో దూరిన ఓ పెంపుడు పిల్లి



కోనసీమ జిల్లా తాడిపూడిలో హోరాహోరీగా సాగుతున్న జాతీయస్థాయి డ్రాగన్ పడవ పోటీలు

కిక్కిరిసిన భీమవరం!

- పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో ఇక్కట్లు
- ఉమ్మడి పశ్చిమకు సంక్రాంతి కళ



భీమవరం ప్రధాన రోడ్లపై వాహనాల రద్దీ

భీమవరం క్రైం/పెదపాడు/ఏలూరు క్రైం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పండుగ సందడి స్పష్టంగా కనిపిస్తోంది. దూర ప్రాంతాల నుంచి స్వస్థలాలకు వస్తున్నవారి వాహనాలతో రోడ్లు రద్దీగా మారుతున్నాయి. ప్రధానంగా భీమవరం పట్టణంలో ఎటు చూసినా వాహనాల రద్దీ కనిపిస్తోంది. పొరుగు రాష్ట్రాలో ఉండే స్థానికులతోపాటు, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి ప్రాంతాల నుంచి కేవలం పండగ కోసం వస్తున్న వాహనాలతో పట్టణం కిక్కిరిసింది. ఇవికాకుండా పండుగ నేపథ్యంలో చుట్టు ప్రాంతాల నుంచి షాపింగ్‌లకు వచ్చే వారి వాహనాలు అదనం. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పండగ అంటే ముందుగా గుర్తొచ్చేది భీమవరమే!. కోడి పందాలు, సంక్రాంతి సంబరాలకు ఏటా ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది వస్తుంటారు. ఈ ఏడాదికూడా ముందుగానే హోటళ్లు బుక్ చేసుకున్నవారు వాహనాలతో తరలివస్తుండడంతో పట్టణమంతా సందడి నెలకొంది.



స్కై బోటుపై యువకుడి విన్యాసం

హైలెస్సా.. హైలెస్సా...

ఆత్రేయపురంలో హోరాహోరీగా డ్రాగన్ పడవ పోటీలు

ఆత్రేయపురం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సర్‌ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఆత్రేయపురం ఉత్సవ్, రాష్ట్ర పర్యాటక శాఖ సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న జాతీయస్థాయి డ్రాగన్ పడవ పోటీలు సోమవారం ఉత్సాహభరితంగా సాగాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం-తాడిపూడి వంతెన నుంచి ఉచ్చిలి వరకూ సెంట్రల్ డెల్టా ప్రధాన కాలువలో కిలోమీటరు పరిధిలో ఈ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి మొత్తం 22 టీమ్‌లు పాల్గొన్నాయి. వీటిలో 12 టీమ్‌లు క్వార్టర్ ఫైనల్స్‌కు, ఆ తర్వాత 6 టీమ్‌లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. మంగళవారం జరిగే సెమీఫైనల్స్‌లో బండారు టీమ్, కోనసీమ టీమ్, పల్నాడు టీమ్, కర్నూలు టీమ్, అలెప్పి(కేరళ) టీమ్, ఎర్రకాలువ టీమ్‌లు సెమీఫైనల్స్‌లో తలపడనున్నాయి. ఇందులో ప్రథమ విజేతకు రూ.2లక్షలు, ద్వితీయ విజేతకు రూ.లక్ష, తృతీయ రూ.50వేల నగదుతోపాటు, ట్రోఫీలతో సత్కరించనున్నారు. పోటీలను తిలకించేందుకు వేలాదిమంది తరలివచ్చారు. మంగళవారం ముగింపు సభలో మంత్రులు వంగలపూడి అనిత, కె.అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ విజేతలకు బహుమతులు అందజేస్తారు. తొలుత ఈ పోటీలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జెండా ఊపి ప్రారంభించారు. పడవ పోటీల నిర్వహణ మధ్యలో స్కై బోటుపై ఓ యువకుడి విన్యాసం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది.

టీఎస్‌ఆర్‌టీసీకి పండగ

- ప్రత్యేక బస్సులను తగ్గించిన ఏపీఎస్ ఆర్టీసీ
- గతేడాది తెలంగాణ నుంచి 2వేల బస్సులు నడిపిన ఏపీ
- ఈసారి పండుగకు కేవలం 200 బస్సులకే పరిమితం
- పండుగకు 6,431 ప్రత్యేక బస్సులు నడపతున్న టీజీఎస్‌ఆర్టీసీ..

హైదరాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ వచ్చిందంటే హైదరాబాద్ నగరం సగం ఖాళీ అవుతుంది. ఇక్కడ నివాసముండే ఆంధ్రప్రదేశ్ చెందినవారంతా పండుగకు ఏపీ బాట పట్టడం, తెలంగాణకు చెందినవారూ సొంతూళ్లకు వెళ్లడమే ఇందుకు కారణం. దీనికి అనుగుణంగా రెండు రాష్ట్రాల రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)లు ప్రతిసారీ పెద్ద సంఖ్యలో స్పెషల్ బస్సులను నడుపుతుంటాయి. అయితే ఈసారి సంక్రాంతికి ఏపీఎస్ ఆర్టీసీ స్పెషల్ బస్సుల సంఖ్యను తగ్గించింది. దీంతో తెలంగాణ ఆర్టీసీపై అదనపు బస్సుల భారం పడింది. అదే సమయంలో సంస్థకు అదనపు ఆదాయం కూడా సమకూరుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఇక్కడ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించినట్లే.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆ రాష్ట్రంలో 'స్త్రీ శక్తి' పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. దీంతో ఏపీ వ్యాప్తంగా సంక్రాంతికి బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండనుంది. దీంతో వారికి తగినన్ని బస్సులను అందుబాటులో ఉంచేందుకుగాను.. ఈసారి తెలంగాణ నుంచి ఏపీకి నడిపే ప్రత్యేక బస్సుల్ని ఏపీఎస్‌ఆర్టీసీ తగ్గించింది. గత సంక్రాంతికి తెలంగాణ నుంచి 2వేల స్పెషల్ సర్వీసులను నడిపిన ఆ సంస్థ.. ఈసారి కేవలం 200 స్పెషల్ బస్సులకు మాత్రమే పరిమితమైంది. దీంతో ఏపీకి వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సుల సంఖ్యను పెంచింది. సంక్రాంతి పండుగకు మొత్తం 6,431 ప్రత్యేక బస్సులను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. పండుగ ముందు రోజుల్లోనూ, అలాగే జనవరి 18, 19 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. స్పెషల్ బస్సులకు 1.5శాతం మేర సవరించిన చార్జీలు వర్తిస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033లలో సంప్రదించాలని సూచించారు.

టికెట్ ధరలు పెంచేసిన ప్రైవేటు ట్రావెల్స్..

ప్రయాణికుల నుంచి ప్రైవేటు ట్రావెల్స్.. చార్జీల పేరుతో పెద్ద మొత్తంలో దండుకుంటున్నాయి. హైదరాబాద్ నుంచి విశాఖపట్నంకు తెలంగాణ ఆర్టీసీ లహరి ఏసీ బస్సుల్లో టికెట్ ధర రూ.1500 వరకు ఉండగా, ప్రైవేటు బస్సుల్లో రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. అధికంగా వసూలు చేసే ట్రావెల్స్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

సంక్రాంతికి పెరగనున్న చలి

విశాఖపట్నం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కొమొరిన్ పరిసరాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తమిళనాడు, దానికి ఆనుకుని రాయలసీమ, కోస్తాంధ్రలో అనేకచోట్ల మేఘాలు ఆవరించాయి. సోమవారం రాయలసీమ, కోస్తాల్లో అక్కడక్కడా తేలిక పాటి వర్షాలు కురిశాయి. పగటి వాతావరణం చల్లగా మారింది. రాత్రి సమయాల్లో చలి కొనసాగుతోంది. మంగళవారం చాలాచోట్ల మేఘాలు ఆవరించే అవకాశం ఉన్నందున పగటిపూట చల్లని వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం నుంచి ఆకాశం నిర్మలంగా మారుతుందని,దీంతో రాత్రి చలి ప్రభావం పెరుగుతుందని పేర్కొంది. నాలుగైదు రోజులు చలి కొనసాగుతుందని తెలిపింది. రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా అవుతాయని అంచనా వేసింది.



థ్యాంక్యూ బాస్



కాలానికి తగ్గట్లు మారితేనే మనుగడ సాగించగలం. నేటి డిజిటల్ యుగంలో క్యాష్ క్యారీ చేసేవాళ్లే తక్కువ అయిపోయారు. అంతా, అన్ని చోట్లా స్కానర్లే. సంక్రాంతి బసవన్నల ముస్తాబులో క్యూఆర్ కోడ్‌లు కూడా భాగమయ్యాయి. అయ్యగారికి దండం పెట్టాలి అంటే.. స్కానర్‌తో క్యాష్ కొట్టాల్సిందే అంటున్నాయి ఇలా బెజవాడ బసవన్నలు.



షిర్డీలోని ఆలయంలో సాయిబాబాను దర్శించుకుంటున్న మంత్రి లోకేశ్, బ్రాహ్మణి

షిర్డీ సాయి సన్నిధిలో లోకేశ్ దంపతులు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మంత్రి లోకేశ్ సతీసమేతంగా షిర్డీ సాయినాథుని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం సాయి సన్నిధిలో కాకడ హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు, అధికారులు లోకేశ్ దంపతులకు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. కాకడ హారతి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భక్తుల మనోభావాలపై జగన్ దండయాత్ర

» గతంలో గోబెల్స్.. ఇప్పుడు జగన్ బెల్స్: మంత్రి పార్థసారథి

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): భక్తుల మనోభావాలపై జగన్ దండయాత్ర చేస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "గతంలో గోబెల్స్ ప్రచారం గురించి విన్నాం. ఇప్పుడు 'జగన్ బెల్స్' ప్రచారం చూస్తున్నాం. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ అండ్ టీం విషం చిమ్ముతోంది. వెంకటేశ్వరస్వామిని నల్లరాయి అని కించపరిచిన భూమన ఇప్పుడు నామాలు పెట్టుకుని మొసలి కన్నీరు కారుస్తున్నారు. తిరుమలలో మద్యం సీసాలు పెట్టి అడ్డంగా దొరికిపోయింది భూమన అనుచరగణమే. రాష్ట్ర ఆదాయానికి కీలకమైన ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని దెబ్బతీయాలని వైసీపీ కంకణం కట్టుకుంది. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలని, ప్రభుత్వాన్ని అస్థిరపర్చాలని జగన్ టీం విషం చిమ్ముతోంది" అని మంత్రి పార్థసారథి అన్నారు.

రాజధాని లేని రాష్ట్రం ఉంటుందా..!: వర్ల

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): అమరావతి అనే పేరు పలకడానికే జగన్ మనసు అంగీకరించడం లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'సీఎం ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అనడం జగన్ అవగాహనరాహిత్యానికి నిదర్శనం. తల లేనిదే మనిషి లేడు. రాజధాని లేనిదే రాష్ట్రం లేదనే విషయాన్ని జగన్ గ్రహించాలి. రాజ్యాంగంలో రాజధాని ప్రస్తావన లేదనడం ఆయన అమాయకత్వం. అమరావతికి వ్యతిరేకంగా 2015లోనే సుప్రీం కోర్టుకు వెళ్లి మొట్టికాయలు తిన్నా జగన్‌కి బుద్ధి రాలేదు' అని వర్ల విమర్శించారు.

స్వామి వివేకానందునికి సీఎం నివాళి

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం అమరావతి సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. సీఎంతోపాటు సీఎస్ విజయానంద్, మంత్రులు కూడా వివేకానందునికి నివాళులర్పించారు. మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ ద్వారా ఏపీఎంసీ సేవల సమాచారం

» ఏఐ చాట్‌బాట్‌ను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఏపీ మెడికల్ కౌన్సిల్ ఏఐ విధానంలో పలు సేవలకు శ్రీకారం చుట్టిందని ఆరోగ్య మంత్రి సత్యకుమార్ తెలిపారు. వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్, ఇతర సేవల సమాచారం కోసం విజయవాడలోని ఏపీఎంసీ కార్యాలయానికి వెళ్లకుండా.. ఫోన్ ద్వారానే తెలుసుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ మేరకు వాట్సాప్ నెంబర్ '9030999616'ను సోమవారం సచివాలయంలో ఆయన విడుదల చేశారు. మెడికల్ కౌన్సిల్‌లో 1.3 లక్షల మంది వైద్యులకు సభ్యత్వం ఉందని, కౌన్సిల్ కార్యాకలాపాల విస్తరణలో భాగంగా జిల్లా కేంద్రాల్లో రెన్యువల్ విధానాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. ఏపీఎంసీ చైర్మన్ డి.శ్రీహరిరావు మాట్లాడుతూ తమ సేవలను సభ్యులైన వైద్యులకు మరింత చేరువ చేసేందుకు వీలుగా ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ను ప్రారంభించామన్నారు. ఏపీఎంసీ కొత్త కార్యాలయం నిర్మాణానికి అనుమతివ్వాలని మంత్రిని కోరారు. భవన నిర్మాణానికి అయ్యే ఖర్చును కౌన్సిల్ నుంచి భరిస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి.. ఏపీఎంసీ సభ్యుల విన్నపాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీ ఉపాధ్యక్షురాలు డా.సుజాత, సభ్యులు కే.వీ.సుబ్బనాయుడు, కేశవరావుబాబు, ఎస్.సురేష్‌బాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

బందరు లడ్డూ తయారీలో 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డు'

» సేంద్రీయ ధాన్యాలతో యంత్రాల సాయం లేకుండా..

» 3 రోజుల్లో 2,025 కిలోల లడ్డూలు, పిండి వంటల తయారీ



అవార్డు అందుకుంటున్న మల్లయ్య స్వీట్స్ అధినేత వెంకటేశ్వరరావు

మచిలీపట్నం టౌన్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లా మచిలీపట్నం మల్లయ్య స్వీట్స్ దుకాణం నిర్వాహకులు తయారీలో ఎటువంటి యంత్ర పరికరాలు ఉపయోగించకుండా చేసిన 2వేల కిలోలకు పైగా బందరు లడ్డూలు, ఇతర పిండి వంటలకు 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కింది. ఈ వంటలన్నీ రసాయనాలు వాడకుండా పండించిన మినుములు, పెసలు తదితర ధాన్యాలతో తయారు చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి భౌగోళిక గుర్తింపు లభించిన బందరు లడ్డూను మరో రికార్డు వరించింది. మచిలీపట్నం ఈడేపల్లిలో మల్లయ్య స్వీట్స్ అధినేత గౌరా వెంకటేశ్వరరావు ఈనెల 10, 11, 12 తేదీల్లో 2,025 కిలోల బందరు లడ్డూలు, ఇతర పిండి వంటలు జంతికలు, అరిసెలు, కజ్జికాయలు తయారు చేశారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అధినేత డాక్టర్ చింతపల్లి వెంకటాచారి స్వయంగా మచిలీపట్నం వచ్చి వెంకటేశ్వరరావుకు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వెంకటాచారి మాట్లాడుతూ.. మల్లయ్య వంశీకులు 1958 నుంచి స్వీట్లు తయారు చేయడం అభినందనీయమన్నారు. పరిశుభ్రత గల ప్రదేశంలో నాణ్యమైన పిండి వంటలు చేయడాన్ని అవార్డు కమిటీ న్యాయ నిర్ణేతలు పరిశీలించారని పేర్కొన్నారు.




ఈఎన్‌టీ వైద్యులు డా.కుమార్ చౌదరికి అవార్డు అందజేస్తున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డా.పి.చంద్రశేఖర్

ఉత్తమ పరిశోధకుడిగా డా.కుమార్ చౌదరి

» ఈఎన్‌టీ విభాగంలో అవార్డు అందజేసిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఎన్ఆర్ఐ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ ఈఎన్‌టీ వైద్యులు డా.కుమార్ చౌదరికి ఉత్తమ పరిశోధకుడిగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అవార్డు ప్రదానం చేసింది. డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జయంతి సందర్భంగా హెల్త్ యూనివర్సిటీ కొంత మంది పరిశోధకులకు అవార్డులు అందించింది. ఈఎన్‌టీ విభాగంలో "మధుమేహం, రోగనిరోధక శక్తి లేని రోగుల్లో ప్రాణాంతక చెవి ఇన్ఫెక్షన్‌లో గారెనోక్సాసిస్ పాత్ర" అనే అంశంపై డా.కుమార్ చౌదరి పరిశోధనలతో పాటు రచనలు చేశారు. అందుకు గాను ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఆయనకు ఈఎన్‌టీ విభాగంలో ఉత్తమ పరిశోధకుడు అవార్డును అందించింది.







సచివాలయంలో సోమవారం నిర్వహించిన శాఖా కార్యదర్శులతో సీఎం సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు

స్పీడ్ పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్నదాత సుఖీభవ పథకం అమలుచేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు నగదు జమ చేస్తున్నాం. దీనిపై రైతులు సంతోషంగా ఉన్నారు. ఏడాదికి రూ.33 వేల కోట్ల సామాజిక పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ ఒక్కటే. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకూ దాదాపు 70 కొత్త పథకాలను అమల్లోకి తీసుకొచ్చింది" అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

జూన్‌లో భోగాపురం ప్రారంభిస్తాం

"భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ట్రయల్ రన్ విజయవంతమైంది. ఈ ఏడాది జూన్‌లో అధికారికంగా ప్రారంభిస్తాం. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను అన్నివిధాల తీర్చిదిద్దుతాం. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. త్వరలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేస్తాం."

రెవెన్యూ ప్రక్షాళన

"రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభించాం. గతంలో పాస్ పుస్తకాలపై జగన్ తన ఫొటో వేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరించారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత భూ రికార్డుల్లోని వివాదాలను పరిష్కరించే పని మొదలుపెట్టాం. రీ సర్వే పూర్తిచేసి వంద శాతం వివాద రహితంగా, పారదర్శకంగా క్యూఆర్ కోడ్‌తో రికార్డులు తీసుకొస్తాం. ఏడాది కాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేస్తాం. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లను ఈ-కేవైసీ ద్వారా చేపడతాం. రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, రీ - సర్వే బాధ్యత మొత్తం జాయింట్ కలెక్టర్లదే. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీయే కీలకం. ఈ విషయంలో రెవెన్యూ సంక్షోభంలో పడింది. సమస్యల పరిష్కారంలో విఫలమయ్యే పది మంది అధికారులపై చర్య తీసుకుంటే అందరూ జాగ్రత్త పడతారు. 'మీ పట్టాదారు పాస్ పుస్తకం అందిందా' అని అడిగితే 22.3 శాతం మంది లేదని చెబుతున్నారు. టెక్నాలజీని ఉపయోగిస్తే చాలా వరకూ సమస్యలు పరిష్కారం అవుతాయి." అని సీఎం అన్నారు. పాస్ పుస్తకాల విషయంలో వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని రెవెన్యూ స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్ తెలిపారు.

టీటీడీపై దుష్ప్రచారం

దేశంలోని హిందువులంతా ఒక్కసారైనా దర్శనం చేసుకోవాలనుకునే తిరుమల పవిత్రతకూ గత ప్రభుత్వం భంగం కలిగించిందని సీఎం మండిపడ్డారు. "నాడు నెయ్యి కల్తీ చేశారు. పరకామణిలో దొంగతనం జరిగితే సెటిల్‌మెంట్ చేశారు.

ఇప్పుడు కొత్తగా మద్యం సీసాలను తిరుమలలో పెట్టి టీటీడీ విఫలం అయిందంటూ దుష్ప్రచారం మొదలుపెట్టారు. తీరాచూస్తే అది చేసింది వైసీపీ వారే. ఒకప్పుడు అమరావతిని ఎడారి, శ్మశానం అని అన్నారు. అమరావతి స్ఫూర్తికి విఘాతం కలిగించాలని చూశారు. అక్కడ 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ఇచ్చారు. భూ సమీకరణలో దేశంలోనే ఇది ఉత్తమ పథకం. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది జూన్‌లో ప్రారంభిస్తాం. ఈ ప్రాజెక్టు పూర్తయితే దక్షిణాదిలో సాగునీరు అంశంలో ఏపీతో మరే రాష్ట్రమూ పోటీపడలేదు. మనమే ఇతర రాష్ట్రాలకు నీరిచ్చే పరిస్థితి వస్తుంది." అని తెలిపారు.

ప్రజలందరికీ వైద్య పరీక్షలు:సీఎం

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఏడాదిలో సంజీవని ప్రాజెక్టు పూర్తి చేయాలని ఆరోగ్యశాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సోమవారం అమరావతి సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆరోగ్యశాఖపై సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, మూడు దశల్లో దీనిని పూర్తి చేయాలని నిర్దేశించారు. తొలుత దీర్ఘకాలిక సమస్యలున్న వారికి, తర్వాత విద్యార్థులు, సాధారణ ప్రజలకు పరీక్షలు చేయాలన్నారు. అలాగే, జీ రామ్ జీ పథకంపై కలెక్టర్లు అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. ఏప్రిల్ 1 నుంచి ఈ పథకం అమలులోకి వస్తుందన్నారు. ఇందులో కేంద్రం, రాష్ట్రం 60:40 నిష్పత్తిలో నిధులు కేటాయిస్తాయని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో మాత్రమే పనిదినాలు తగ్గించారని, మిగిలిన సీజన్లలో ఉపాధి ఉంటుందని చెప్పారు. సీ కోస్ట్‌లో గ్రీన్ వాల్ ఏర్పాటు చేయాలని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్లు ఇది గ్రేట్ వాల్‌గా మారాలని సీఎం ఆకాంక్షించారు.

రియల్ గేమ్ మొదలైంది

మారాలని చెబుతున్నా.. ఒత్తిడి చేస్తున్నా.. మారకపోతే ప్రజలే ఆ పని చేస్తారు

» మార్చి 15 నాటికి సీఎస్ఎస్ నిధుల ఖర్చు

» అధికారులకు సీఎం చంద్రబాబు డెడ్‌లైన్

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో వ్యవస్థ బాగానే ఉందని, నిర్వహణలోనే సమస్యలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోమవారం ఉదయం సచివాలయంలో శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలతో; వర్చువల్ విధానంలో కలెక్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. జవాబుదారీతనానికి సంబంధించిన రియల్ గేమ్ ఇప్పుడు ప్రారంభమయిందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. "అధికారులు తమ తీరు మార్చుకోవాలి. మీరేం చేయాలో నేను చెబుతున్నాను. ఒత్తిడి చేస్తున్నాను. ఇంకా మీలో మార్పు రాకపోతే ప్రజలతో ఒత్తిడి చేయించాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మైనారిటీ వెల్ఫేర్, మున్సిపల్, ఆరోగ్యశాఖతో పాటు పలు శాఖలు సీఎస్ఎస్ నిధులను సక్రమంగా ఉపయోగించడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. "ఒకవైపు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంటే, కేంద్రం ఇచ్చే నిధులను ఖర్చు చేయడానికి ఏమిటీ సమస్య? సీఎస్ఎస్ నిధులు ఖర్చు చేయాల్సిన బాధ్యత కార్యదర్శులు, కలెక్టర్లదే. ఈ ఏడాది మార్చి 15 నాటికి ఈ నిధులు మొత్తం ఖర్చు చేయాల్సిందే"నంటూ మరోసారి ఆయన డెడ్‌లైన్ విధించారు. సీఎస్ఎస్ నిధులు వృథా కాకుండా చూడాలని ఆదేశించారు. "మొక్కుబడిగా నేను సమీక్షలు చేయడం లేదు. ప్రభుత్వ లక్ష్యాలను సిద్ధం చేస్తున్నాం. ఏవో కారణాలు చెప్పి తప్పించుకోవాలనుకుంటే కుదరదు. మీ కార్యాలయాల్లో హ్యాపీగా కూర్చొని పని చేస్తామంటే ఇక కుదరదు. కేంద్ర నిధుల కోసం ప్రతి ఒక్కరూ ఢిల్లీకి వెళ్లాల్సిందే. రాష్ట్ర ఆర్థిక శాఖ వద్ద సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి. సీఎస్ఎస్ నిధులు మొత్తం వాడేయాలి. వచ్చే కలెక్టర్ల కాన్ఫరెన్స్ నాటికి నిధులు ఎవరైతే వాడలేదో వారి వద్ద నుంచి వ్యక్తిగత వివరణ తీసుకుంటా. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఇద్దరు, ముగ్గురు ఐఏఎస్‌లకు పోస్టింగ్ ఇవ్వకుండా పక్కన పెట్టాల్సి వస్తుంది" అని సీఎం హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ.29.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయం రూ.4.85 లక్షలకు చేరేలా లక్ష్యాలు నిర్ణయించామని సీఎం తెలిపారు. వ్యవసాయంలో 13.43 శాతం, పారిశ్రామిక రంగంలో 17.23 శాతం, సేవా రంగంలో 16.46 శాతం, నికర పన్నుల్లో 14.2 శాతం వృద్ధి రేటుతో అభివృద్ధి సాధించేందుకు శ్రమిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధిరేటు 17.11 శాతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించామని, దానికి అనుగుణంగా పనిచేయాలన్నారు.

ఆర్టీజీఎస్ సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్‌కు సూచించారు. అమరావతి సచివాలయంలో సోమవారం జరిగిన జిల్లా కలెక్టర్లు, కార్యదర్శుల సమీక్షా సమావేశంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సేవలపై సీఎం సమీక్షించారు. సాఫ్ట్‌వేర్ కంపెనీ తరహాలో ప్రాజెక్టును తయారు చేయమని చెప్పడం లేదని.. డేటాను ఉపయోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ పనితీరు బాగున్నా.. దానిపై ప్రచారం చేయలేక పోతున్నారని అధికారులను ఉద్దేశించి అన్నారు. ఈ నెల 15 నాటికి పోలీసు శాఖ కూడా ఆన్‌లైన్‌లోనే పౌర సేవలను అందించాలని ఆదేశించారు.

17.11% వృద్ధిరేటు లక్ష్యం

» అదనపు ఆదాయం కోసం కొత్త మార్గాలు

» సెక్రటరీల సదస్సులో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): "స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా వేగంగా రాష్ట్రం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిరేటు 2025-26 నాటికి 17.11 శాతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాం" అని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ చెప్పారు. సోమవారం సచివాలయంలో జరిగిన సెక్రటరీల సదస్సులో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి, ఇతర సెక్రటరీలు మాట్లాడారు. అదనపు ఆదాయం కోసం కొత్త మార్గాలు అన్వేషిస్తున్నామని, ఏపీ లాటరీ, ఆన్‌లైన్ గేమింగ్, ఎన్‌జీఎస్‌టీపై 1 శాతం సెస్ లాంటి మార్గాల్లో రూ. వేల కోట్ల అదనపు ఆదాయం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని పీయూష్ కుమార్ వెల్లడించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. "2047-48 నాటికి జీఎస్‌డీపీలో సేవారంగం వాటా 55.19 శాతానికి చేరుకుంటుంది. 2023-24లో తలసరి ఆదాయం రూ. 2,66,995 ఉండగా, 2047-48 నాటికి రూ. 54,60,748 కి పెరుగుతుంది. ఎస్‌జీఎస్‌టీపై 1 శాతం సెస్ ద్వారా రూ. 4,700 కోట్లు, ఆంధ్రప్రదేశ్ లాటరీ ద్వారా రూ. 3,000 కోట్లు, ఆన్‌లైన్ గేమింగ్ పన్ను ద్వారా రూ. 1,400 కోట్లు అదనపు ఆదాయానికి అవకాశం ఉంది. స్థానిక సంస్థల వినోదపన్ను రూపంలో రూ. 2,300 కోట్లు, రెండో, మూడో స్థాయి అమ్మకాలపై వ్యాట్ ద్వారా రూ. 1,300 కోట్లు, వృత్తిపన్ను పెంపు ద్వారా రూ. 400 కోట్లు, విజయవాడ, విశాఖ మున్సిపల్ పరిధిలో వృత్తిపన్ను వసూళ్ల బదిలీ ద్వారా రూ.110 కోట్లు సాధించే అవకాశం ఉంది. ఇలా కొత్త ఆదాయ వనరుల ద్వారా రూ. 13,100 కోట్లు సాధించాలనే లక్ష్యంతో ఉన్నాం. మద్యంపై పన్నులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, గనులు, భూగర్భ సంపద, రవాణా పన్నులు ఇతర శాఖల్లో సగటున 60-75 శాతం వరకు వసూళ్లు నమోదయ్యాయి. ఏపీ జీఎస్టీ కలెక్షన్లు నెలవారీగా 27 శాతం వృద్ధి, వార్షిక సగటు వృద్ధి 31 శాతంగా నమోదైంది. రాష్ట్ర ఆదాయ ఆర్జన శాఖలు లక్ష్యాల్లో 80-85 శాతం సాధించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయ ఆర్జన శాఖలు గణనీయమైన పురోగతి సాధించాయి. హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్, రిలయన్స్, ఎస్సార్, ఓఎన్జీసీ వంటి సంస్థలపై వ్యాట్/జీఎస్టీ ఆడిట్లు చేస్తున్నారు.

అభివృద్ధికి శ్రమిస్తున్నాం

2024-29కి ప్రభుత్వ ఆర్థిక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 29.29 లక్షల కోట్లు, తలసరి ఆదాయం రూ. 4.85 లక్షలు చేరేలా లక్ష్యాలు నిర్దేశించాం. వ్యవసాయ రంగంలో 13.43 శాతం, పారిశ్రామిక రంగంలో 17.23 శాతం, సేవా రంగంలో 16.46 శాతం, నికర పన్నుల్లో 14.2 శాతం వృద్ధి రేటుతో అభివృద్ధి సాధించేందుకు శ్రమిస్తున్నాం. 2024-25లో వ్యవసాయ రంగంలో రూ. 6,02,728 కోట్లు, పారిశ్రామిక రంగంలో రూ. 3,99,358 కోట్లు, సేవా రంగంలో రూ. 7,10,714 కోట్ల ఉత్పత్తి సాధించి మొత్తం జీఎస్‌డీపీ రూ. 18,65,704 కోట్లుగా అంచనా వేశాం. దేశవ్యాప్తంగా 2024-25లో భారత ఆర్థిక పరిమాణం రూ. 301 లక్షల కోట్లు కాగా, ఆంధ్రప్రదేశ్ రూ. 14.22 లక్షల కోట్లుగా ఉంది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.15 లక్షలకు చేరగా, దేశ సగటు రూ.1.87 లక్షలే ఉంది. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీ వృద్ధిరేటు 12.02 శాతం, కర్ణాటక 9.2 శాతం, తమిళనాడు 8.7 శాతం, తెలంగాణ 9.1 శాతం, కేరళ 9.8 శాతం నమోదు కాగా దేశ సగటు వృద్ధిరేటు 6.5 శాతంగా ఉంది. తలసరి ఆదాయం పరంగా మొదటిస్థానంలో కర్ణాటక రూ.3.48 లక్షలు, తెలంగాణ రూ.3.43 లక్షలు, తమిళనాడు రూ.3.22 లక్షలు, ఆంధ్రప్రదేశ్ రూ.3.15 లక్షలు, కేరళ రూ.2.90 లక్షలతో ఉన్నాయి. మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ 2024-25లో 188 బిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, రూ.3.15 లక్షల తలసరి ఆదాయం, రూ.12.02 శాతం వార్షిక వృద్ధిరేటుతో దేశ ఆర్థిక పురోగతిలో ప్రముఖ స్థానాన్ని సంపాదించి, అభివృద్ధి పథకంలో ముందుకు సాగుతోంది.

వ్యవసాయరంగంలో బలమైన వృద్ధి

రాష్ట్రంలో ఎక్కువ జిల్లాలు ఏ ఏ+ విభాగాల్లో ఉండడం రాష్ట్రం వ్యవసాయ ఉత్పత్తిలో బలమైన వృద్ధి సూచిస్తోంది. పరిశ్రమల రంగంలో అనేక జిల్లాలు 70-85 శాతం పనితీరు సాధించగా, ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు మంచి ర్యాంకులు సాధించాయి. సేవారంగంలో జిల్లాల పనితీరు, ఐటీ, పర్యాటకం, రవాణా, రియల్ ఎస్టేట్, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ రంగాల్లో ఆధారపడి ఉండగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, నెల్లూరు జిల్లాలు అత్యుత్తమ ఫలితాలు చూపాయి.

కేంద్ర పథకాల అమల్లో పురోగతి

» రొనాల్డ్‌రాస్, ఆర్థిక శాఖ సెక్రటరీ

"2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో గణనీయమైన పురోగతి నమోదైంది. స్పర్శ్, ఎస్ఎన్ఏ వ్యవస్థల పరిధిలో ఉన్న కేంద్ర పథకాల కోసం రూ. 12,621 కోట్ల వ్యయం జరిగింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు అత్యధికంగా రూ. 6,333 కోట్లు కేటాయించగా, ఇందులో రూ. 2,825 కోట్లకు సూత్రప్రాయ ఆమోదం ఉంది. దీనిలో రూ. 2029 కోట్ల మేర వ్యయం జరిగింది. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖలు రూ.489 కోట్లు, వైద్యఆరోగ్యశాఖ రూ.1174 కోట్లు, మహిళా శిశుసంక్షేమ శాఖ రూ.15 కోట్లు, పట్టణాభివృద్ధి శాఖ రూ.120 కోట్లు ఖర్చు చేశాయి. సాక్షం అంగన్‌వాడీ పోషణ 2.0 పథకానికి కేంద్రం రూ.1007 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ. 31 కోట్లు ఖర్చు మాత్రమే జరిగింది. 2025-26లో మొత్తమ్మీద కేంద్ర పథకాల అమల్లో రూ. 12,621 కోట్ల వ్యయంతో, 45-55 శాతం సగటు వినియోగంతో ఉంది. సామాజిక సంక్షేమం, మైనారిటీ, అటవీ శాఖలు తమ పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది"

పొరుగు రాష్ట్రాల్లో చోరీ.. తెలుగు రాష్ట్రాల్లో అమ్మకం

» నెల్లూరులో కార్ల దొంగల ముఠా అరెస్ట్

నెల్లూరు(క్రైం), జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాల్లో కార్లు దొంగలించి తెలుగు రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ఓ దొంగల ముఠాను దర్గామిట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను ఎస్పీ అజిత వేజెండ్ల వెల్లడించారు. ఈజీగా డబ్బు సంపాదించాలన్న అత్యాశతో నెల్లూరులోని మూలపేట పోలీసు క్వార్టర్స్‌లో ఉంటున్న ఓ మహిళా కానిస్టేబుల్ భర్త, భక్తవత్సలనగర్‌కు చెందిన తూపిలి శివ, ఆత్మకూరులోని జేఆర్ పేటకు చెందిన పరవస్తు లక్ష్మణ్‌కుమార్ ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహిళా కానిస్టేబుల్ భర్త.. ఢిల్లీ, మహారాష్ట్ర, హరియాణా రాష్ట్రాల్లో కార్లను దొంగలించి శివ, లక్ష్మణ్‌కుమార్‌కు అప్పగించేవాడు. వీరు ఇక్కడ నంబరు ప్లేట్లు మార్చి ఏపీ, తెలంగాణల నంబరు ప్లేట్లు అమర్చేవారు. నకిలీ రికార్డులు సృష్టించి, నెల్లూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయాలు జరిపేవారు.



స్వాధీనం చేసుకున్న కార్లను పరిశీలిస్తున్న ఎస్పీ అజిత వేజెండ్ల

ఏపీలో భారీ సోలార్ కాంప్లెక్స్

» రూ. 3,538 కోట్లతో వెబ్‌సోల్ సంస్థ ఏర్పాటు

» కమలపాడు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు డీపీఆర్‌కూ ఆమోదం

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ సోలార్ ప్రాజెక్టు వస్తోంది. ప్రముఖ సంస్థ వెబ్‌సోల్ రెన్యువబుల్ ప్రైవేటు లిమిటెడ్ రాష్ట్రంలో రూ.3,538 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఎంపీ సెజ్‌లో 8 గిగావాట్ల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ కాంప్లెక్స్‌లో 4 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన సోలార్ సెల్స్ తయారీ ప్లాంటు, 4 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన సోలార్ మాడ్యూల్స్ తయారీ ప్లాంటును ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2 వేల మందికి ఉపాధి లభించనుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో 120 ఎకరాల్లో అభివృద్ధి చేస్తారు. 2027 జూలై నాటికి ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కాంప్లెక్స్‌కు అవసరమైన విద్యుత్తును స్వయంగా ఉత్పత్తి చేసుకునేలా సుమారు 300 ఎకరాల్లో 100 మెగావాట్ల క్యాప్టివ్ సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో ప్రీమియర్ ఎనర్జీస్, టాటా పవర్, వోల్ట్‌సన్ వంటి ప్రముఖ సంస్థలు సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లను నెలకొల్పుతున్నాయి.

కమలపాడు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు ఓకే..

అనంతపురం జిల్లా కమలపాడు వద్ద ఏపీజెన్కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న పంప్డ్ స్టోరేజి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు డీపీఆర్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 950 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 7,376.74 కోట్లు.

ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు సంక్రాంతి కానుక

» డీఏ, డీఆర్ బకాయిలు రూ.1100 కోట్లు విడుదల

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలో వివిధ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు సంక్రాంతి సందర్భంగా ప్రభుత్వం రూ.2,653 కోట్ల రూపాయలను చెల్లించింది. దీనిలో ఉద్యోగులకు పెండింగులో ఉన్న కరువు భత్యా(డీఏ)ల్లో ఒక డీఏ, డీఆర్ ఎరియర్స్ రూ.1,100 కోట్లను విడుదల చేసింది. అదేవిధంగా పోలీసులకు ఇవ్వాల్సిన సరెండర్ లీవుల్లో రూ.110 కోట్లు మంజూరు చేసింది. ఇక.. ఈఏపీ, నాబార్డు, సాస్కీ, సీఆర్ఐఎఫ్ పనులు చేసిన 19 వేలమంది కాంట్రాక్టర్లకు రూ.1,243 కోట్లు చెల్లించింది. డీఏ, డీఆర్ ఎరియర్స్ చెల్లింపులతో 2.25 లక్షల సీపీఎస్ ఉద్యోగులకు, 2.7 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి కలిగింది. సరెండర్ లీవుల సొమ్ము చెల్లింపుతో సుమారు 55 వేల మంది పోలీసులకు లబ్ధి చేకూరింది. మొత్తంగా సంక్రాంతి సందర్భంగా 5.7 లక్షల మందికి బిల్లులు, బకాయిలను ప్రభుత్వం చెల్లించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం ఒక ప్రకటనలో వివరించారు.

గ్రూప్-2 ఫలితాలు ప్రకటించండి

» ఏపీపీఎస్సీకి అభ్యర్థుల వినతి

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): గ్రూప్-2 ఫలితాలను వెంటనే విడుదల చేయాలని గ్రూప్-2 నోటిఫికేషన్‌లో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. సోమవారం విజయవాడలోని కమిషన్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ చైర్మన్ శశిధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రూప్-2కు అడ్డంకులు తొలగిపోయినందున వెంటనే ఫలితాలు ఇవ్వాలని కోరారు. కాగా, క్రీడా కోటా కింద కొన్ని పోస్టుల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పక్కనపెట్టి ఫలితాలు ఇస్తే భవిష్యత్తులో అనేక సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతాయని అభ్యర్థులకు చైర్మన్ చెప్పినట్టు తెలిసింది. గ్రూప్-2 ఫలితాలను గ్రూప్-1 ఫలితాలకు ముడిపెట్టలేదని, అయితే నిర్దేశిత సమయంలో ఫలితాలు ఇవ్వలేమని తేల్చి చెప్పినట్టు సమాచారం.

ఏపీసీపీడీసీఎల్‌కు స్కోచ్ అవార్డు

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఏపీసీపీడీసీఎల్‌కు ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో స్కోచ్ చైర్మన్ సమీర్ కొచ్చర్ సీపీడీసీఎల్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తికి ఈ అవార్డును ప్రదానం చేశారు. 33/11 కేవీ కంటైనరైజ్డ్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి స్కోచ్ కమిటీ ముందు ప్రదర్శన చేసినందుకు గాను ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి ఉద్యోగులను అభినందించారు.

స్వగ్రామం చేరుకున్న సీఎం

- 15 వరకూ నారావారిపల్లెలోనే చంద్రబాబు, నందమూరి కుటుంబాలు

తిరుపతి, అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సోమవారం సాయంత్రం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని స్వగ్రామం నారావారిపల్లె చేరుకున్నారు. ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి చంద్రగిరి మండలం ఎ.రంగంపేట జడ్పీ హైస్కూలు గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ్నుంచి సమీపాన ఉన్న నారావారిపల్లెలోని ఇంటికి చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద సీఎంకి, మంత్రికి కలెక్టర్ వెంకటేశ్వర్, అనంతపురం డిఐజీ షిమోషీ వాజ్‌పేయి, ఎస్పీ సుబ్బరాయుడు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, పార్టీ ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, కూటమి పార్టీల నేతలు ఘన స్వాగతం పలికారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఏటా క్రమం తప్పకుండా స్వగ్రామానికి వస్తున్న చంద్రబాబు ఈ దఫా కూడా అదే ఆనవాయితీని పాటించారు. సోమవారం మధ్యాహ్నమే సీఎం సతీమణి భువనేశ్వరి, లోకేశ్ సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, కుమారుడు మోక్షజ్ఞ, ఎంపీ భరత్, ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, కుమార్తె లోకేశ్వరి తదితరులు నారావారిపల్లె వచ్చారు. సీఎం కుటుంబం, సన్నిహిత బంధువులు ఈనెల 15 వరకూ ఇక్కడే గడపనున్నారు. మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ భువనేశ్వరి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ నారావారిపల్లె, పరిసర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు సీఎం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. కాగా చంద్రబాబు రాకను పురస్కరించుకుని గ్రామంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఊరంతా స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఆయన కోసం వచ్చే పార్టీ శ్రేణులకు, ప్రజలకు భోజనాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.


నారావారిపల్లెలో వినతులు స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు

'సీసా'కు రూ.10 పెంపు

- బార్లపై అదనపు ఏఆర్ఈటీ రద్దు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మద్యం ధరలు స్వల్పంగా పెరిగాయి. పరిమాణంతో సంబంధం లేకుండా ప్రతి మద్యం సీసా ధర రూ.10 పెరిగింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంకే మీనా సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఐఎంఎఫ్ఎల్, ఫారిన్ లిక్కర్‌కు ధరల పెంపు వర్తిస్తుందని తెలిపారు. క్వార్టర్ రూ.99 బ్రాండ్లు, బీరు, వైన్, రెడీ టూ డ్రింక్స్‌పై ధరలు పెంచలేదన్నారు. బార్లపై అదనంగా ఉన్న అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్(ఏఆర్ఈటీ)ను రద్దుచేసినట్లు తెలిపారు. వైన్స్ షాపుల లైసెన్సీలకు ఇచ్చే లాభాన్ని 1శాతం పెంచినట్లు పేర్కొన్నారు. బార్లపై అదనపు ఏఆర్ఈటీ రద్దు చేయడంతో ప్రభుత్వం నుంచి వైన్ షాపులు, బార్లకు వెళ్లే మద్యం ధరలు ఒకేలా ఉంటాయి. గత వైసీపీ ప్రభుత్వం బార్ల లైసెన్సీలపై కక్షగట్టి 10శాతం అదనపు ఏఆర్ఈటీ విధించింది. దీంతో షాపుల కంటే బార్లు 10శాతం అదనంగా ధరలు చెల్లిస్తున్నాయి. ఈ ధరల వ్యత్యాసాన్ని సవరించాలని బార్ల యజమానులు ప్రభుత్వాన్ని కోరారు. కాగా, అదనపు ఏఆర్ఈటీ రద్దు వల్ల రూ.340 కోట్ల మేరకు ప్రభుత్వానికి ఆదాయం తగ్గనుంది. ఈ లోటు భర్తీ కోసం మద్యం సీసాపై రూ.10 ధర పెంచారు.

కార్పొరేషన్ వెలుపలా మైక్రో బ్రూవరీలు

అప్పటికప్పుడు బీరు తయారుచేసి విక్రయించే మైక్రో బ్రూవరీ పాలసీ నిబంధనలు సవరిస్తూ ఎక్సైజ్ శాఖ మరో ఉత్తర్వు జారీచేసింది. సవరణల ప్రకారం ఇకపై మున్సిపల్ కార్పొరేషన్ల వెలుపల 5 కిలోమీటర్ల పరిధి వరకు త్రీస్టార్, అంతకంటే పెద్ద హోటళ్లలో మైక్రోబ్రూవరీలు ఏర్పాటు చేసుకోవచ్చు.

నకిలీ మద్యం కేసు నిందితులకు రిమాండ్ పొడిగింపు

విజయవాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం తయారీ కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ సోదరులతో పాటు మిగిలిన నిందితులకు ఈ నెల 23 వరకు కోర్టు రిమాండ్ పొడిగించింది. విజయవాడ జిల్లా జైల్లో ఉన్న జోగి రమేశ్, ఆయన సోదరుడు రాము, షిబు, జీనేష్‌లను సోమవారం విజయవాడ ఆరో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు తీసుకొచ్చారు. నెల్లూరు కేంద్ర కారాగారం, మదనపల్లె జిల్లా జైల్లో ఉన్న అద్దేపల్లి జనార్దనరావు, అద్దేపల్లి జగన్మోహనరావుతోపాటు మరో 9మందిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు. వారికి రిమాండ్‌ను పొడిగిస్తూ న్యాయాధికారి జి.లెనిన్‌బాబు ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు ఈ .కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సుదర్శన్‌కు న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. గర్భిణిగా ఉన్న తన భార్య సేవల కోసం మధ్యంతర బెయిల్ కోరుతూ ఇటీవల బాలాజీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు సోమవారం బెయిల్ ఇచ్చింది. ఫిబ్రవరి 5న జైలులో లొంగిపోవాలని స్పష్టం చేసింది.

'స్కిల్'లో కేసు నిల్!

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించకున్నా, దాని నుంచి నిధులు రాకపోయినా టీడీపీ ప్రభుత్వం ఆ సంస్థకు రూ.371 కోట్లు విడుదల చేసిందని, ఆ డబ్బులను చంద్రబాబు డొల్ల కంపెనీలకు మళ్లించారని సీఐడీ ఆరోపించింది. ఆయన సహా 37 మందిపై కేసు నమోదు చేసింది. అప్పటి కార్పొరేషన్ ఎండీ గంటా సుబ్బారావు, సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా లిమిటెడ్ ఎండీ సౌమ్యాద్రి శేఖర్ బోస్, డిజైన్‌టెక్ సిస్టమ్స్ ఎండీ వికాస్ వినాయక్ ఖన్వల్కర్, పీవీఎస్పీ ఐటీ స్కిల్స్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ప్రతినిధి ముకుల్ చంద్ర అగర్వాల్, అవకాశిక సంస్థ ప్రతినిధి శిరీష్ చంద్రకాంత్ షా, విపిన్ శర్మ, నీలం శర్మ, సీమెన్స్ సంస్థ మాజీ ఉద్యోగి జీవీఎస్ భాస్కర్ తదితరులపై ముందుగా కేసు పెట్టారు. తర్వాత చంద్రబాబును 37వ నిందితుడిగా చేర్చారు. ఈ కేసులో చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేకపోయినా.. అవినీతి జరిగిందనడానికి ఎలాంటి ఆధారమూ లేకున్నా.. ప్రజాగళం యాత్రలో ఆయన నంద్యాలలో ఉన్నప్పుడు 2023 సెప్టెంబరు 9న సీఐడీ అధికారులు అరెస్టు చేసి రాత్రికి రాత్రి వాహనంలో విజయవాడ తీసుకొచ్చారు. ఏసీబీ కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన 53 రోజులపాటు.. 2023 అక్టోబరు 31 వరకు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉండాల్సి వచ్చింది. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని సీఐడీ అధికారులు ఇటీవల ఏసీబీ కోర్టుకు నివేదిక సమర్పించారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు చంద్రబాబుతోపాటు మొత్తం 37 మంది నిందితులకు ఆరోపణల నుంచి విముక్తి కల్పించింది. అయితే ఈ కేసులో తీర్పును వెలువరించే ముందు తన వాదనలను వినాలని అజయ్‌రెడ్డి అనే వ్యక్తి కొద్దిరోజుల క్రితం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో తానూ ఫిర్యాదుదారునేనని పేర్కొన్నారు. దీనిపై కోర్టు సోమవారం విచారణ జరిపింది. ప్రాసిక్యూషన్ తరఫున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధరరావు, సీఐడీ తరఫున న్యాయవాదులు ఉన్నం అఖిల్ చౌదరి, కొమర చక్రపాణి.. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వినోద్ దేశ్‌పాండే వాదనలు వినిపించారు. అన్ని పక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు అజయ్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసింది.

రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన స్కిల్ కేసు

- సుదీర్ఘ రాజకీయ జీవితంలో.. చంద్రబాబు అరెస్టయిన తొలి కేసు
- ఆధారాల్లేకున్నా 53 రోజుల జైలు జీవితం
- వైసీపీ ఘోర ఓటమికి అదే ప్రధాన కారణం

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన కేసు స్కిల్ డెవలప్‌మెంట్ కేసు. అప్పటికి మూడు సార్లు సీఎంగా చేసిన చంద్రబాబు అరెస్టుకు కారణమైన ఈ కేసు 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘనవిజయానికి.. వైసీపీ ఘోరపరాజయానికి ప్రధాన కారణంగా నిలిచింది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన అరెస్టయిన మొదటి కేసు ఇదే. ఇందులో ఆయనకు ఎలాంటి సంబంధం లేకపోయినా.. ఒక్క రూపాయైనా అవినీతి జరిగినట్లు ఆధారాలు లేకపోయినా.. ఆయనపై కక్షతో నాటి జగన్ ప్రభుత్వం అప్పటికి ఎన్నికలు ఏడాది కూడా లేని సమయంలో.. అక్రమంగా స్కిల్ కేసును బనాయించి జైల్లో పెట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. టీడీపీ కార్యకర్తలు, ఆయన అభిమానులు దేశవిదేశాల్లో ఆందోళనలు చేపట్టారు. 53 రోజులు ఆయన జైల్లో ఉన్న కాలంలో రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు సంభవించాయి. గతంలో ఎప్పుడూ బయటకు రాని ఆయన సతీమణి భువనేశ్వరి 'నిజం గెలవాలి' పేరుతో జనంలోకి వచ్చారు. అప్పటి వరకు కలిసి నడవాలా వద్దా అన్న సందిగ్ధంలో ఉన్న జనసేనాని పవన్ కల్యాణ్.. జైల్లో చంద్రబాబును పరామర్శించి వచ్చాక అక్కడికక్కడే టీడీపీతో కలిసే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసిరావడంతో మూడు పార్టీలూ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేయడం.. 94 శాతం స్ట్రయిక్ రేటుతో.. 175 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 164 చోట్ల గెలుపొందడం.. 'వైనాట్ 175' అని విర్రవీగిన వైసీపీ 11 స్థానాలకే చతికిలపడిపోవడం.. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం జరిగిపోయాయి. చంద్రబాబు అరెస్టు వల్లే 2024 ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయామని స్వయంగా వైసీపీ నేతలే అంగీకరిస్తారు.

కళ్లముందే స్కిల్ కేంద్రాలు..

రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు కళ్ల ముందు కనిపిస్తున్నా.. వేల మంది విద్యార్థులు ఈ కేంద్రాల్లో శిక్షణ పొందినట్లు రుజువులు ఉన్నా వైసీపీ మాత్రం అడ్డగోలుగా ఈ కేసులో ముందుకెళ్లింది. షెల్ కంపెనీలకు నిధులు మళ్లించారన్న ఆరోపణలు చేసినా.. ఒక్క షెల్ కంపెనీని కూడా చూపించలేకపోయారు. చంద్రబాబు ఒక్క రూపాయి లబ్ధి పొందినట్లు ఆధారాలు సంపాదించలేకపోయారు. ఈ కారణంగానే ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ రద్దు చేయాలని అప్పటి వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీనిని 2025 జనవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆయనపై అభియోగాలు వాస్తవం కానందున ఎట్టకేలకు ఆయనతోపాటు 37 మందిపై విచారణను కోర్టు మూసివేయడంతో.. ఓ సంచలన కేసుకు ముగింపు పలికినట్లయింది.


శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం సాతార్లపల్లి వద్ద నిర్వహించిన సభలో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సీఎండీ జగదీశ్ కదంకు గిన్నిస్ రికార్డులను అందజేస్తున్న గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత ప్రవీణ్ పటేల్, వేదికపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర తదితరులు

త్వరలో 'ఏపీ లింక్' ప్రాజెక్ట్!

> "1999లో ప్రాంభమైన బిటుమినస్ విధానం నేడు దేశంలో అతిపెద్ద విజయాలను నమోదు చేస్తోంది. 2013లో దేశంలో జాతీయ రహదారులు 91,827 కి.మీ. ఉండగా, నేడు 1,46,200 కి.మీ.కు చేరాయి. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నేతృత్వంలో జాతీయ రహదారుల నిర్మాణంలో రాష్ట్రం ప్రపంచ రికార్డులు సాధించడం గర్వకారణం.
> - సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

కారిడార్ నిర్మాణ సంస్థ రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సీఎండీ జగదీశ్ కదంకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత ప్రవీణ్ పటేల్ చేతుల మీదుగా గిన్నిస్ రికార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ.. "ముంబైలోని పుణేకు చెందిన రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ బిటుమినస్ కాంక్రీటుతో 6 లైన్ల జాతీయ రహదారిని వేగంగా నిర్మించి, గిన్నిస్ రికార్డును సాధించింది. 10,655 మెట్రిక్ టన్నుల కాంక్రీట్‌ను నిరంతరాయంగా వేస్తూ మరో ప్రపంచ రికార్డు సొంతం చేసుకుంది. ఈ నెల 6-11 తేదీల మధ్య ఏకబిగిన 52 కిమీ మేర ఆరు లైన్ల రోడ్డు నిర్మించారు. 6వ తేదీన 24 గంటల్లోనే 28.8 కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారుల సంస్థ నిర్మించింది. 10 వేల కిలోమీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలు చేపడుతున్నారు. అమరావతి నుంచి బెంగుళూరుకు నేరుగా రోడ్డు వేయాలని నిర్ణయించాం. కొత్తగా నిర్మిస్తున్న ఈ కారిడార్‌కు 'అమరావతి-బెంగుళూరు కారిడార్'గా పేరు పెట్టాలని కోరుతున్నా." అని అన్నారు. కాగా, గతంలో రహదారి నిర్మాణంలో ఒక ఇండియా బుక్ ఆఫ్ రికార్డు, ఒక గిన్నిస్ రికార్డును సైతం రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఇదే సంస్థ 4 గిన్నిస్ రికార్డులను సాధించి, తమ రికార్డులను తామే అధిగమించింది.

నాణ్యతలో రాజీ లేదు: గడ్కరీ

భగవాన్ శ్రీసత్యసాయి ఆశీర్వాదంతో బెంగుళూరు-కడప-విజయవాడ కారిడార్ నిర్మాణంలో ప్రపంచ రికార్డులను సాధించగలిగామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. "వరి గడ్డి ద్వారా బిటుమినస్ తయారీకి సంబంధించి కొత్త ఆవిష్కరణ జరిగింది. దానిని ఉపయోగించడంలో ఏపీ కూడా భాగస్వామి కావాలి. రాష్ట్రంలో వరిని ఎక్కువగా పండిస్తున్నందున అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నైపుణ్యం, ఆవిష్కరణలు, మేథోపరమైన ఆలోచనలు నాణ్యతను పెంచి, వ్యయాన్ని తగ్గించాలి. అదే సమయంలో పర్యావరణాన్ని కాపాడుతూ, కాలుష్య రహిత విధానాలు అవలంబించాలి. ఏపీలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనులు వేగంగా చేపట్టేందుకు ఆస్కారం కలిగింది. జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతోంది. రవాణా వ్యయం 9శాతం కంటే తక్కువకు పరిమితమయ్యేలా పని చేయాల్సి ఉంది. లాజిస్టిక్స్ వ్యయం తగ్గడం ద్వారా మెరుగైన ఫలితాలు, వృద్ధిని సాధించేందుకు వీలవుతుంది. బెంగుళూరు-కడప-విజయవాడ మార్గంలో ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. సీఎం చంద్రబాబు చేసిన ప్రతిపాదనలను ఆమోదించేందుకు మేం సర్వదా సిద్ధం. చంద్రబాబు తన జీవితాన్ని ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితం చేస్తున్నారు." అని గడ్కరీ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత ప్రవీణ్ పటేల్, ఫెసిలిటేటర్ మిలింద్ వర్లేకర్(లండన్), రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి పాల్గొన్నారు.

'బిటుమినస్' కొత్త ఆవిష్కరణ

4 గిన్నిస్ రికార్డులను సాధించే అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఎన్‌హెచ్ఏఐకి ధన్యవాదాలు తెలుపుతున్నామని రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సీఎండీ జగదీశ్ కదం అన్నారు. వరిగడ్డి ద్వారా బిటుమినస్ తయారీ ఒక కొత్త ఆవిష్కరణ అని తెలిపారు. దానిని ఉపయోగించడంలో ఏపీ కూడా భాగస్వామి కావాలని కోరారు.

ఇవీ రికార్డులు

- 24 గంటల్లో 28.89 కి.మీ. మేర నిరంతరాయంగా 6 లేన్ బిట్యుమినస్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణం.
- 24 గంటల్లో అత్యధికంగా 10,657 టన్నుల బిట్యుమినస్ కాంక్రీట్ వినియోగించడం.
- 57.500 మెట్రిక్ టన్నుల బిట్యుమినస్ కాంక్రీట్‌ను నిరంతరాయంగా వేయడం.
- 156(సింగిల్ లేన్) కి.మీ. మేర నిరంతరాయంగా రహదారి నిర్మాణం.



సూర్యలంక బీచ్‌ను పరిశీలించిన సీఎం, లోకేశ్

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సూర్యలంక బీచ్‌ను సోమవారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలతో సూర్యలంక బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద రూ.97 కోట్లను కేంద్రం విడుదల చేసింది. షాపింగ్ స్ట్రీట్, పార్కింగ్ సదుపాయాలు, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, టూరిస్ట్ ఇన్ఫరేష్మన్ బిల్డింగ్ పనుల నిర్మాణం చేపట్టారు. వీటితోపాటు సూర్యలంక ఎక్స్‌పీరియన్స్ జోన్ కూడా ఏర్పాటు చేయనున్నారు.



48 గంటల్లో 3 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్

- శనివారం రాత్రి ప్రారంభమై సోమవారం రాత్రి ముగిసిన పని
- ఆగకుండా షిఫ్టుల వారీగా పనిచేసిన వందలాది కార్మికులు
- హైకోర్టు శాశ్వత భవన నిర్మాణంలో కీలక మైలురాయి

గుంటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధానిలో హైకోర్టు శాశ్వత భవన నిర్మాణంలో భాగంగా 48 గంటల్లోనే 3 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ నింపే పనిని సీఆర్‌డీఏ పూర్తి చేసింది. 3026 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనిని 48 గంటల్లో పూర్తిచేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఈ నెల 10వ తేదీ రాత్రి పని ప్రారంభించి సోమవారం రాత్రికి పూర్తి చేసింది. దీనికోసం వందలాది మంది కార్మికులు షిఫ్టుల వారీగా పని చేసి.. ఎక్కడా పని ఆపకుండా శ్రమించారు. సీఆర్‌డీఏ కమిషనర్ కే కన్నబాబు పర్యవేక్షించి పలు సూచనలు, సలహాలు అందించారు. నిర్ణీత వ్యవధిలో కాంక్రీట్ పని పూర్తి కావడంపై సీఆర్‌డీఏ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. నేలపాడుకు సమీపంలో శాశ్వత హైకోర్టు భవన నిర్మాణ పనులను సీఆర్‌డీఏ గతేడాది పునఃప్రారంభించింది. 2027 మార్చి నాటికి పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు ఆగిపోవడంతో పునాదులలోకి భారీగా నీరు చేరింది. ఆ నీటిని అంతా తోడించి ఫౌండేషన్‌కు సంబంధించి ఐఐటీ నిపుణుల నుంచి సర్టిఫికెట్ తీసుకున్నాక పనులను పునఃప్రారంభించారు. హైకోర్టు భవనాన్ని 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో బేస్‌మెంట్ + గ్రౌండ్ + 7 అంతస్తులుగా నిర్మించనున్నారు. మొత్తం 52 కోర్టు హాల్స్ కూడా నిర్మాణం చేస్తారు.

నేలమ్మకు రంగులకళ

కన్నుల పండుగగా తెలంగాణలో 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్' సంతూర్ ముత్యాల ముగ్గుల ఫైనల్స్

- ప్రథమ స్థానంలో ఖమ్మం మహిళ

హైదరాబాద్ సిటీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు (పవర్డ్ బై సన్‌ఫీస్ట్ మ్యాజిక్ మామ్స్ బిస్కెట్, టేస్ట్ పార్టనర్ స్వస్తిక్ మసాలా, ప్రేయర్ పార్టనర్ పరిమళ్ మందిర్ వారి భారత్‌వాసి అగరబత్తీ) ఫైనల్స్ సోమవారం అమీర్‌పేట మునిసిపల్ మైదానంలో ఘనంగా జరిగాయి. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి గెలిచిన 33 మంది మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన నటకిరీటి రాజేంద్రప్రసాద్, 'శతమానం భవతి' సినిమా దర్శకుడు సతీశ్ వేగేశ్న, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ జి.సృజన ప్రాంగణంలో కలియదిరిగి ముగ్గుల చుక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రంగవల్లుల్లోని సందేశాత్మక వ్యాఖ్యానాలకు ముగ్ధులయ్యారు. పోటీల్లో ఖమ్మం జిల్లా మహిళ ఎల్. విజయకుమారి ప్రథమ స్థానంలో నిలిచారు. ఆమెకు రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదగా రూ.30వేల చెక్కు అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జె.అశ్విని(ఆదిలాబాద్), వి.దివ్య(నల్లగొండ), బి.విజయలక్ష్మి(మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), శిల్పారెడ్డి (మహబూబ్‌నగర్)లకు తలా రూ.పదివేల చెక్కును బహూకరించారు. మిగతా 28మంది పోటీదారులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పోటీదారులు పరిచిన 33ముగ్గులను చూస్తుంటే తనకు తెలంగాణలోని ప్రతి జిల్లాను చుట్టొచ్చినంత సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. 'శతమానం భవతి' సినిమా దర్శకుడు సతీష్ వేగేశ్న మాట్లాడుతూ.. ముత్యాల ముగ్గులను చూస్తుంటే తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. ఈ ముత్యాల ముగ్గుల పోటీలతో సంక్రాంతి ముందే వచ్చినంత సంబురంగా ఉందని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ జి.సృజన పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ వక్కలంక రమణ మాట్లాడుతూ 16ఏళ్లుగా ముగ్గుల పోటీలను దక్షిణాది స్థాయిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది తెలంగాణలోని ప్రతిజిల్లా నుంచి ఫైనల్స్‌కు విజేతలను ఆహ్వానించినట్లు వివరించారు. ముగ్గుల పోటీకి బేగంపేట ప్రభుత్వ మహిళా కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పి. రజని, ఫ్యాషన్ టెక్నాలజీ నిపుణురాలు పారిజాత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పరిమళ్ భారత్ అగరబత్తీ తెలంగాణ, ఏపీ ఏరియా సేల్స్ మేనేజర్ ఇ. సతీశ్ బాబు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన తదితరులు హాజరయ్యారు.


ప్రథమ బహుమతి విజేత విజయకుమారికి చెక్కు అందజేస్తున్న నటుడు రాజేంద్రప్రసాద్, సతీష్ వేగేశ్న, సృజన

ముత్యాల ముగ్గు



21 చుక్కలు
11 వచ్చే వరకు
మధ్యచుక్క

శివప్రియ అరటికట్ల
సాలిపేట, విశాఖపట్నం



మీరు ముగ్గులు బాగా వేస్తారా? అయితే చక్కటి చుక్కల ముగ్గులను కాగితంపై గీసి, రంగులు వేసి మాకు పంపండి! ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు లాంటి వివరాలను కూడా రాయండి. మీ పేరు, మీ పూర్తి అడ్రస్, పాస్‌పోర్టు సైజు ఫొటో పంపడం తప్పనిసరి. అందమైన ముగ్గులను 'నవ్య'లో ప్రచురిస్తాం.

మా చిరునామా...
నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం,
రోడ్ నం. 70, హుడా హైట్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33
ఈ-మెయిల్ : features@andhrajyothy.com

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt.Ltd., Aamoda Press, Door no.1078, Vengalayapalem village, Guntur Rural Mandal, Guntur, Editor: N.Rahul Kumar Phone No: (0863)2512379,2512376, RNI no.APTEL/2003/9781. Managing Director : Vemuri Radha Krishna. Founder: K.L.N.Prasad.